LGTV

RNI NO. APBIL/2013/50718

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

# లోకల్ గైడ్

ద్విభాషా దినపత్రిక

ఎడిటర్: చిలకమర్రి రంగారెడ్డి




ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 14, | సంచిక ,268 | పేజీలు -12 | గురువారం -30 - జూలై - 2026 | వెల రూ.2/-

# టమోటా కిలో రూ.10లోపే..



టమోటా రైతులకు ఈసారి ఆదిలోనే హంసపాదు అన్న పరిస్థితి ఎదురవుతోంది.

ఎన్నో ఆశలతో సాగు చేసిన పంట చేతికొచ్చిన సమయంలో ధరల పతనం రైతులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది.

గత ఏడాది రూ.30 పైగా పలికిన ధర

అనంతపురం: టమోటా రైతులకు ఈసారి ఆదిలోనే హంసపాదు అన్న పరిస్థితి ఎదురవుతోంది. ఎన్నో ఆశలతో సాగు చేసిన పంట చేతికొచ్చిన సమయంలో ధరల పతనం రైతులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. మిగతా..2లో

# హైడ్రాపై బీజేపీ, బీఆర్ఎస్ కుట్రలు చేస్తున్నాయి



హైడ్రాపై బీజేపీ, బీఆర్ఎస్ కుట్రలు చేస్తున్నాయని..

కానీ ప్రజల్లో హైడ్రాపై విశ్వాసం పెరుగుతోందని అన్నారు మంత్రి శ్రీధర్ బాబు.

రాజకీయ ప్రయోజనాల కోసమే వ్యతిరేక ప్రచారం జరుగుతోందని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు..

హైదరాబాద్, జులై 28 హైడ్రాపై బీజేపీ, బీఆర్ఎస్ కుట్రలు చేస్తున్నాయని, హైడ్రాపై ప్రజల్లో విశ్వాసం పెరుగుతోందని, రాజకీయ ప్రయోజనాల కోసమే వ్యతిరేక ప్రచారం జరుగుతోందని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. మిగతా..2లో

## ఎల్‌నినో సవాళ్లను ఎదుర్కోవడంలో 'రైతునేస్తం' కీలక పాత్ర: మంత్రి తుమ్మల నాగేశ్వరరావు


2

- రైతు చెంతకు నూతన సాంకేతికతే 'రైతునేస్తం' లక్ష్యమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.
- రైతు - శాస్త్రవేత్త - అధికారుల అనుసంధానానికి దేశంలోనే తొలి డిజిటల్ వేదిక రైతునేస్తమని అన్నారు.

హైదరాబాద్, జులై 28: రైతు చెంతకు నూతన సాంకేతికతే 'రైతునేస్తం' లక్ష్యమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఈరోజు(మంగళవారం) రైతునేస్తం 100వ ఎపిసోడ్‌ను ప్రభుత్వం ఘనంగా నిర్వహించింది.

# హైడ్రా కమిషనర్‌ను తప్పించాలన్న హైకోర్టు..

## ఘాటుగా స్పందించిన రేవంత్ రెడ్డి

- హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను తొలగించాలన్న హైకోర్టు ఆదేశాలను సమీక్షిస్తామన్న సీఎం
- హైడ్రా అనేది ప్రభుత్వం తెచ్చిన అతిపెద్ద సంస్కరణ అని వెల్లడి
- ఆక్రమణదారులు నకిలీ పత్రాలతో కోర్టులను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపణ


వివరాలు 2లో..

హైదరాబాద్: హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌ను తక్షణం విధుల నుంచి తప్పించాలంటూ హైకోర్టు వెలువరించిన ఆదేశాలపై తెలంగాణ ప్రభుత్వం స్పందించింది. ఈ ఉత్తర్వులను సమీక్షిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. హైడ్రా కార్యకలాపాలు యథావిధిగా కొనసాగుతాయని,

## తెలంగాణ టీవీ అవార్డులపై ప్రభుత్వం కసరత్తు



- అవార్డులకు పీవీ పేరు పరిశీలన
- సీఎం రేవంత్‌తో చర్చించి తుది నిర్ణయం
- లోగో, కేటగిరీలపై సమీక్ష
- పారదర్శక ఎంపికకు మంత్రి ఆదేశాలు
- బుల్లితెర వర్గాల్లో హర్షం

హైదరాబాద్: తెలంగాణలో టెలివిజన్ రంగానికి ప్రత్యేక గుర్తింపు కల్పించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. బుల్లితెర కళాకారులు, సాంకేతిక నిపుణులను ప్రోత్సహించేలా టెలివిజన్ అవార్డులను ప్రవేశపెట్టే ప్రక్రియ వేగవంతమైంది. ఈ అవార్డులకు మాజీ ప్రధాని పీవీ నరసింహారావు పేరు పెట్టే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడించారు. మిగతా..2లో

## పదే పదే లీకేజీలు జరుగుతున్నా కేంద్రం చోద్యం చూస్తోంది లోక్‌సభలో గౌరవ్ గొగోయ్


2

- పేపర్ లీక్‌పై లోక్‌సభలో ప్రస్తావించిన కాంగ్రెస్? ఎంపీ గౌరవ్ గొగోయ్
- పదే పదే లీకేజీలు జరుగుతున్నా ప్రభుత్వం చోద్యం చూస్తూ ఉండిపోయిందంటూ వ్యాఖ్య
- లీకేజీ నిందితులకు బెయిల్ ఇచ్చిందని ఆరోపణ

## విద్యార్థులు ఏమైనా ఉగ్రవాదులా వారిపై ఏకే 47 గురిపెట్టాల్సిన పనేముంది?"

### మోదీ సర్కార్‌పై ప్రియాంక గాంధీ ఫైర్?

- చనిపోయిన విద్యార్థుల కుటుంబాలకు న్యాయం జరగాలి
- కేంద్ర ప్రభుత్వ వైఖరిపై యువత ఆగ్రహంతో ఉన్నారు
- లోక్‌సభలో ప్రియాంక గాంధీ కీలక వ్యాఖ్యలు



ఢిల్లీ : నీట్ పరీక్ష పేపర్ లీకేజీపై నిరసన వ్యక్తం చేసిన విద్యార్థులపై పోలీసులు లాఠీఛార్జ్ చేయడంపై కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ ప్రియాంక గాంధీ మండిపడ్డారు. విద్యార్థులను పోలీసులు లాఠీలతో కొట్టారని, బాష్పవాయువు ప్రయోగించారని, ముఖ్యంగా బాలికల వస్త్రాలు లాగి, అసభ్యంగా, అమానుషంగా ప్రవర్తించారని ఆరోపించారు. జరిగిన అక్రమాలపై పోరాడుతున్న యువతపై పెల్లెట్ గన్స్, ఏకే-47 ప్రయోగించాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు. మిగతా..2లో

# యూపీఏ హయాంలో ఎన్నో పేపర్ లీకేజీలు జరిగాయి?

- లోక్‌సభలో నీట్ పేపర్ లీక్ అంశంపై చర్చ
- అన్ని పక్షాలు అంగీకరించాయన్న స్పీకర్?


2లో

ఢిల్లీ : నీట్ పేపర్ లీక్ అంశంపై చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంగళవారం లోక్?సభ స్పీకర్? ఓం బిర్లా పేర్కొన్నారు. ఈ అంశానికి సంబంధించిన అన్ని అంశాలపై చర్చకు విపక్షాలు కూడా అంగీకరించాయని అన్నారు. లోక్?సభలో చాలా ముఖ్యమైన బిల్లులపై చర్చ జరగాల్సి ఉందని, కనుక సభ సజావుగా సాగేందుకు సభ్యులు అందరూ సహకరించాలని కోరారు. చర్చకు అవసరమైతే అదనంగా సమయం కేటాయిస్తామని స్పష్టం చేశారు.

### ఎన్ని గంటలైనా చర్చిద్దాం!

మరోవైపు నీట్ పేపర్ లీక్? అంశంపై ఎన్ని గంటలైనా చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు అన్నారు. 6, 8 గంటలు కాదు 10 గంటలైనా చర్చకు సిద్ధమేనని, కానీ సభ సజావుగా సాగడం విపక్షాలకు ఇష్టం ఉండదని పేర్కొన్నారు.

## కుప్పంలో కొనసాగుతున్న నారా భువనేశ్వరి పర్యటన.. క్యాన్సర్ స్క్రీనింగ్ యూనిట్ ప్రారంభం



2

- కుప్పంలో రెండో రోజు పర్యటించిన నారా భువనేశ్వరి
- క్యాన్సర్ స్క్రీనింగ్ యూనిట్ తో పాటు రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన వైనం
- కుప్పానికి 30 పరిశ్రమలు తెచ్చి వేలాది ఉద్యోగాలు కల్పిస్తామన్న భువనేశ్వరి
- రాష్ట్ర అభివృద్ధికి సీఎం చంద్రబాబు అహర్నిశలు కృషి చేస్తున్నారని వెల్లడి
- డీప్‌ఫేక్‌పై వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తోందని వ్యాఖ్య

## దేశంలోనే తొలిసారిగా అమరావతిలో ప్రెసిషన్ ఆంకాలజీ క్యాన్సర్ సెంటర్...

# ఏపీ ప్రభుత్వంతో ఆస్ట్రాజెనెకా ఒప్పందం

- ఏపీ ప్రభుత్వంతో ఆస్ట్రాజెనెకా, ఇతర దిగ్గజ సంస్థల ఒప్పందం
- అమరావతిలో ఇంటిగ్రేటెడ్ జెనోమిక్ సొల్యూషన్స్ సెంటర్ ఏర్పాటు
- ఊపిరితిత్తులు, రొమ్ము కేన్సర్ రోగులకు అధునాతన జన్యు పరీక్షలు
- దేశంలోనే తొలిసారిగా ప్రెసిషన్ ఆంకాలజీ విధానం ప్రారంభం
- అందరికీ ఆధునిక వైద్యం అందించడమే లక్ష్యమన్న సీఎం చంద్రబాబు



అమరావతి : ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య రంగంలో మరో కీలక ముందడుగు పడింది. అంతర్జాతీయ ఫార్మా, బయోటెక్ దిగ్గజ సంస్థలైన ఆస్ట్రాజెనెకా, స్ట్రాండ్ లైఫ్ సైన్సెస్, క్యూర్ ఏఐ సంస్థలతో రాష్ట్ర ప్రభుత్వం కీలక అవగాహన ఒప్పందాలు కుదుర్చుకుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో ఈ ఒప్పందాలు జరిగాయి. ఈ ఒప్పందంలో భాగంగా, అమరావతిలో దేశంలోనే మొట్టమొదటి ఇంటిగ్రేటెడ్ ప్రెసిషన్ ఆంకాలజీ విధానాన్ని ప్రారంభించనున్నారు. ఈ ఒప్పందం ప్రకారం ఆస్ట్రాజెనెకా ఇండియా, అమరావతిలో 'ఇంటిగ్రేటెడ్ జెనోమిక్ సొల్యూషన్స్ సెంటర్'ను ఏర్పాటు చేయనుంది. ఈ కేంద్రం ద్వారా ముఖ్యంగా ఊపిరితిత్తులు, రొమ్ము కేన్సర్ రోగులకు అవసరమైన అధునాతన జన్యు పరీక్షలు, బయోమార్కర్ టెస్టింగ్ సేవలను అందిస్తారు. దీనివల్ల కేన్సర్ చికిత్సలో కచ్చితమైన, వేగవంతమైన ఫలితాలు సాధించేందుకు వీలు కలుగుతుంది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రజలందరికీ అందుబాటు ధరల్లో అత్యాధునిక వైద్య సదుపాయాలు తీసుకురావడమే ఈ ఒప్పందం లక్ష్యమని పేర్కొన్నారు. మిగతా..2లో

## 29 వేల రేషన్ దుకాణాలు మరింత బలోపేతం



- ఏపీ పౌరసరఫరాల శాఖలో చేపడుతున్న సంస్కరణలను కేంద్ర ప్రభుత్వం ప్రశంసించిందని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు.
- కాకినాడలో ప్రజా పంపిణీ వ్యవస్థలో స్టీమ్ రైస్ పైలట్ ప్రాజెక్టును ప్రారంభించినట్లు మంత్రి తెలిపారు.

ఢిల్లీ, జులై 28: ఆంధ్రప్రదేశ్ పౌరసరఫరాల శాఖలో చేపడుతున్న సంస్కరణలను కేంద్ర ప్రభుత్వం ప్రశంసించిందని మిగతా..2లో

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: ఊలకమర్రి రాంరెడ్డి


# దేశంలోనే తొలిసారిగా అమరావతిలో ప్రెసిషన్ ఆంకాలజీ క్యాన్సర్ సెంటర్... ఏపీ ప్రభుత్వంతో ఆస్ట్రాజెనెకా ఒప్పందం

కేవలం వైద్య సేవలే కాకుండా, ఫార్మా, బయోటెక్నాలజీ రంగాల్లో క్వాంటం స్థాయి పరిశోధనలు జరగాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు. ఈ ఒప్పందంతో ఏపీ ఆరోగ్య, పరిశోధన రంగాలకు కొత్త ఊపు వస్తుందని నిపుణులు భావిస్తున్నారు.

## హైడ్రా కమిషనర్‌ను తప్పించాలన్న హైకోర్టు..

# ఘాటుగా స్పందించిన రేవంత్ రెడ్డి

ఆ సంస్థను మరింత బలోపేతం చేస్తామని ఆయన పేర్కొన్నారు. మంగళవారం ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, హైడ్రా అనేది తమ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అతిపెద్ద సంస్కరణ అని అభివర్ణించారు. ఆక్రమణదారులు నకిలీ పత్రాలతో న్యాయస్థానాలను తప్పుదోవ పట్టిస్తూ, సోషల్ మీడియా వేదికగా ఏజెన్సీకి వ్యతిరేకంగా దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. "బతుకమ్మ కుంటను ఆక్రమించింది పేదలా లేక పెద్దలా? ఒక బీఆర్ఎస్ నేత అక్కడ 10 ఎకరాలు కబ్జా చేశారు. ఎన్ కన్వెన్షన్ పేదలదా? గండిపేట చెరువు వద్ద కూల్చివేసినవి సామాన్యుల నిర్మాణాలా?" అని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. భూ కబ్జాలకు పాల్పడే వారు ఎంతటి వారైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. కబ్జాదారులను రక్షించేందుకు భారీగా నిధులు వెచ్చిస్తూ సామాజిక మాధ్యమాల్లో అసత్య ప్రచారాలు చేయిస్తున్నారని రేవంత్ రెడ్డి మండిపడ్డారు. గతంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన సోమేశ్ కుమార్‌పై 400 కోర్టు ధిక్కరణ కేసులు ఉన్న విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. హైడ్రా విషయంలో ప్రభుత్వానికి పూర్తి స్పష్టత ఉందని, ఒక అధికారిని ఎక్కడ నియమించాలన్నది ప్రభుత్వ విచక్షణాధికారమని ఆయన పేర్కొన్నారు. తప్పుడు కేసులను న్యాయస్థానాల్లోనే ఎదుర్కొంటామని స్పష్టం చేశారు.

# తెలంగాణ టీవీ అవార్డులపై ప్రభుత్వం కసరత్తు

టెలివిజన్ అవార్డు కమిటీ ప్రతినిధులతో మంత్రి సచివాలయంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అవార్డుల లోగో, కేటగిరీలు, పేరుపై విస్తృతంగా చర్చించారు. తెలంగాణ సంస్కృతి, ఆత్మను ప్రతిబింబించేలా లోగో, పేరు ఉండాలని మంత్రి సూచించారు. తెలుగు జాతి ఖ్యాతిని ప్రపంచానికి చాటిన మాజీ ప్రధాని పీవీ నరసింహారావు పేరును అవార్డులకు పెట్టే ప్రతిపాదనను పరిశీలిస్తున్నామని మంత్రి తెలిపారు. ఈ అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించిన తర్వాత తుది నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. అవార్డుల ఎంపిక ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా ఉండాలని మంత్రి స్పష్టం చేశారు. అందుకు అవసరమైన సమగ్ర మార్గదర్శకాలను త్వరగా సిద్ధం చేయాలని టెలివిజన్ అవార్డు కమిటీ సభ్యులకు ఆదేశించారు. ప్రభుత్వ నిర్ణయంపై బుల్లితెర రంగానికి చెందిన నటీనటులు, సాంకేతిక నిపుణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఎల్‌నినో సవాళ్లను ఎదుర్కోవడంలో

# 'రైతునేస్తం' కీలక పాత్ర

సచివాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి పాల్గొని ప్రసంగించారు. రైతు - శాస్త్రవేత్త - అధికారుల అనుసంధానానికి దేశంలోనే తొలి డిజిటల్ వేదిక రైతునేస్తమని అన్నారు. 2024 మార్చి 6న ప్రారంభమైన రైతునేస్తం.. నేడు 100 ఎపిసోడ్లు పూర్తి చేసుకుందని తెలిపారు. ఇప్పటివరకు 27.30 లక్షల మందికి పైగా రైతులకు ప్రయోజనం చేకూరినట్లు వెల్లడించారు. ప్రతి మంగళవారం రైతుల ప్రశ్నలకు ప్రత్యక్షంగా శాస్త్రవేత్తలు సమాధానాలు ఇస్తున్నారని మంత్రి తెలిపారు. ఎల్-నినో సవాళ్లను ఎదుర్కోవడంలో రైతునేస్తం కీలక పాత్ర పోషిస్తుందన్నారు. అధిక నీరు అవసరమయ్యే వరి సాగుపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆయిల్ పామ్, ఉద్యాన, తక్కువ నీటితో సాగయ్యే పంటలపై దృష్టి సారించాలన్నారు. జులైలో 27 శాతం వర్షపాతం లోటు నమోదైందని వెల్లడించారు. ఆగస్టు 10 ప్రాంతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందన్నారు. భూగర్భ జలాల సమాచారాన్ని రైతులకు ఎప్పటికప్పుడు అందించాలని అధికారులను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. రైతునేస్తం కార్యక్రమంలో భాగంగా వివిధ జిల్లాలకు చెందిన ఆదర్శ రైతులను మంత్రి సన్మానించారు.

## విద్యార్థులు ఏమైనా ఉగ్రవాదులా వారిపై

# ఏకే-47 గురిపెట్టాల్సిన పనేముంది?

విద్యార్థులు ఏమైనా ఉగ్రవాదులా అని మోదీ సర్కార్‌ను లోక్‌సభలో నిలదీశారు. "విద్యార్థులపై పెల్లెట్ గన్స్ ఏకే 47 ప్రయోగించాల్సిన అవసరం ఏంటి?విద్యార్థులు ఏమైనా ఉగ్రవాదులా ప్రభుత్వమే దీనికి జవాబు ఇవ్వాలి. విద్యార్థులపై గన్స్? ఎక్కుపెట్టాలని ఎవరు ఆదేశించారు ప్రధాని మోదీనా, హోంమంత్రి అమిత్ షానా ఎవరు ఈ విధంగా ఆదేశించారని దేశమంతా ప్రశ్నిస్తోంది. ఈ విషయాన్ని కాంగ్రెస్ కాదు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రశ్నిస్తున్నారు. విద్యార్థుల ప్రశ్నలకు జవాబులు ఇవ్వడం ప్రభుత్వ బాధ్యత. దేశ యువత అంటే మీకు ఎందుకంత భయం. ప్రజల గొంతును అణిచివేసే హక్కు మీకు ఎవరు ఇచ్చారు

# హైడ్రాపై బీజేపీ, బీఆర్ఎస్ కుట్రలు చేస్తున్నాయి

ప్రజల ప్రయోజనాల కోసం పనిచేస్తున్న సంస్థ హైడ్రా అని, అందుకే సాధారణ ప్రజలు దీనిని స్వాగతిస్తున్నారని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. హైడ్రాకు మద్దతుగా ప్రజలు స్వచ్ఛందంగా ర్యాలీలు నిర్వహించడం ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. ప్రభుత్వ చర్యలకు ప్రజల నుంచి వస్తున్న మద్దతును చూసి కొందరు రాజకీయ పార్టీలు అసహనం వ్యక్తం చేస్తున్నాయని విమర్శించారు. హైడ్రాను అడ్డుకునేందుకు రాజకీయ ప్రయోజనాల కోసమే కొందరు కోర్టుల్లో పిటిషన్లు దాఖలు చేస్తున్నారని ఆరోపించారు. బీజేపీ, బీఆర్ఎస్ కలిసి హైడ్రాపై కుట్రలు చేస్తున్నాయన్నారు. కోర్టు వ్యవస్థపై ప్రభుత్వానికి పూర్తి గౌరవం ఉందని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. హైడ్రాకు సంబంధించిన పూర్తి తీర్పు ఇంకా వెలువడలేదని, తుది తీర్పు వచ్చిన తర్వాత ప్రభుత్వం చట్టపరంగా ముందుకు సాగుతుందని తెలిపారు. ప్రభుత్వం తరఫున చెప్పాల్సిన అన్ని అంశాలనూ కోర్టు ముందే వివరిస్తామని, న్యాయ ప్రక్రియను పూర్తిగా గౌరవిస్తామని చెప్పారు. అయితే కోర్టు తీర్పు పూర్తిగా రాకముందే కొన్ని రాజకీయ పార్టీలు, ముఖ్యంగా బీఆర్ఎస్ సోషల్ మీడియా వేదికల ద్వారా తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. వాస్తవాలు బయటకు వచ్చే వరకూ ప్రజలు పుకార్లను నమ్మవద్దని, అధికారిక సమాచారం ఆధారంగానే స్పందించాలని మంత్రి శ్రీధర్ బాబు సూచించారు.

### విద్యార్థుల నిరసన కేంద్రానికి చెంపపెట్టు..

నీట్ పరీక్ష అనేది కోట్లాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న అంశమని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. విద్యార్థుల నిరసనలను కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం వారి ఆకాంక్షలకు చెంపపెట్టులాంటిదని విమర్శించారు. ప్రధాని నివాసం ముందు రాహుల్ గాంధీ చేపట్టిన నిరసనతో ఈ ఉద్యమం మరింత ఉధృతమైందని చెప్పారు. కాంగ్రెస్ చేపట్టిన ఉద్యమాల వల్లే దేశవ్యాప్తంగా నిరసనలు విస్తరించాయని పేర్కొన్నారు. ఎన్ఎస్‌యూఐ, యూత్ కాంగ్రెస్ నాయకుల్లో 90 శాతం మంది జెన్-జీ యువతేనని శ్రీధర్‌బాబు తెలిపారు. యువత ఆలోచనలకు అనుగుణంగా పనిచేసే నాయకత్వం సీఎం రేవంత్ రెడ్డిదని కొనియాడారు. జెన్-జీతో పోటీ పడే ఆలోచనా విధానం ఆయనకు ఉందన్నారు. రాష్ట్రంలో ఎవరు మంత్రులు కావాలన్నది కాంగ్రెస్ అధిష్ఠానం (ఏఐసీసీ) నిర్ణయిస్తుందని స్పష్టం చేశారు.

# సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లకు పార్లమెంటరీ ప్యానెల్ సమన్లు- ఆగస్టు 3న హాజరవ్వాలని ఆదేశం

## కమ్యూనికేషన్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీపై పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీకి అధ్యక్షుడు బీజేపీ ఎంపీ నిషికాంత్ దుబే వెల్లడి

ఢిల్లీ : సోషల్ మీడియా, డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ల నియంత్రణపై చర్చించేందుకు, ఇన్‌స్టాగ్రామ్‌తో సహా ప్రధాన సామాజిక మాధ్యమాల ప్రతినిధులకు పార్లమెంటరీ ప్యానెల్ సమన్లు జారీ చేసింది. వీరితో పాటు, ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (మీవట్), హోం శాఖల అధికారులను ఆగస్టు 3న హాజరు కావాలని ఆదేశించింది. ఈ మేరకు కమ్యూనికేషన్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీపై పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీకి అధ్యక్షత వహిస్తున్న బీజేపీ ఎంపీ నిషికాంత్ దుబే వెల్లడించారు. మహిళలు, పిల్లలు, రైతులు, గ్రామీణులు, కార్మికులు, సాధారణ ప్రజల గోప్యతను ఎలా పరిరక్షిస్తారు? ప్రజా శాంతిభద్రతలను ఎలా నిర్ధారిస్తారు? అనే దానిపై వివరించడానికి మెటా (ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్), గూగుల్, ఎక్స్, స్నాప్‌చాట్ ప్రతినిధులకు ప్యానెల్ సమన్లు ఇచ్చిందని తెలిపారు. "2026 ఆగస్టు 3వ తేదీన సాయంత్రం 4 గంటలకు ఐటీ, కమ్యూనికేషన్ పార్లమెంటరీ కమిటీ మెటా (ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, వాట్సాప్), , స్నాప్‌చాట్, గూగుల్ సంస్థలను పిలిపించింది. మహిళలు, పిల్లలు, రైతులు, గ్రామీణ ప్రజలు, కార్మికులు, సాధారణ ప్రజల గోప్యతను ఎలా కాపాడతారు? ఈ కంపెనీలు ప్రభుత్వ ప్రజా శాంతిభద్రతలను ఎలా నిర్ధారిస్తాయి? ఈ అంశాలపై సంస్థల ప్రతినిధులను ప్రశ్నిస్తాం." నిశికాంత్ దూబే ఎక్స్‌లో పేర్కొన్నారు. "'సామాజిక- డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లు, వాటి నియంత్రణ' అనే అంశంపై ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ (మీవట్), హోం శాఖ, సామాజిక, డిజిటల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు స్నాప్‌చాట్, గూగుల్, ఎక్స్ (గతంలో ట్విట్టర్), మెటా (ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్) ప్రతినిధుల వివరణ ఇస్తారు." అని నోటీసుల్లో పేర్కొన్నారు.

మెటాకు కేంద్రం నోటీసులు

మంగళవారం మెటాకు సంబంధించిన ఒక ఘటన నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకుంది. పరీక్షా పత్రాల లీక్‌లపై చర్యలు తీసుకోవాలని ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగిస్తూ చేసిన వీడియోను ఫేస్‌బుక్ నుంచి కొద్దిసేపు తొలగించి ఆ తర్వాత పునరుద్ధరించారు. అనంతరం కేంద్ర ప్రభుత్వానికి మెటాసంస్థ క్షమాపణలు చెప్పింది. మోదీ వీడియోను ఉద్దేశపూర్వకంగా లేక కంటెంట్ పాలసీ కారణంగానో తొలగించలేదని,

# కుప్పంలో కొనసాగుతున్న నారా భువనేశ్వరి పర్యటన.. క్యాన్సర్ స్క్రీనింగ్ యూనిట్ ప్రారంభం

మొదటి పేజి తరువాయి

అమరావతి: ముఖ్యమంత్రి చంద్రబాబు అర్ధాంగి నారా భువనేశ్వరి కుప్పం నియోజకవర్గంలో తన పర్యటనను రెండో రోజు కొనసాగించారు. ఈ సందర్భంగా ఆమె పలు అభివృద్ధి, సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నారు. కుప్పం ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి, స్విమ్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ కేంద్రాన్ని, టీఎన్ఎస్ఎఫ్ నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా భువనేశ్వరి మాట్లాడుతూ.. క్యాన్సర్ మహమ్మారిపై మహిళల్లో అవగాహన పెంచాల్సిన అవసరం ఉందని నొక్కిచెప్పారు. క్యాన్సర్ స్క్రీనింగ్ యూనిట్ ఏర్పాటు చేసిన స్విమ్స్ ప్రతినిధులను అభినందించారు. ముందస్తు జాగ్రత్తలు, చైతన్యం ద్వారా క్యాన్సర్ ముప్పు నుంచి మహిళలను కాపాడవచ్చని తెలిపారు.




ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా కూడా ఇలాంటి ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నామని, ముఖ్యంగా తలసీమియా వ్యాధిగ్రస్త పిల్లలకు ఉచితంగా సురక్షితమైన రక్తాన్ని అందిస్తూ అండగా నిలుస్తున్నామని వివరించారు. కుప్పం అభివృద్ధిపై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక శ్రద్ధ పెట్టారని భువనేశ్వరి అన్నారు. గతంలో ఇక్కడి నుంచి ఉపాధి కోసం యువత కర్ణాటకకు వలస వెళ్లేవారని, కానీ ఇప్పుడు ఆ పరిస్థితి మారుతుందని భరోసా ఇచ్చారు. సీఎం చంద్రబాబు ఒకేసారి కుప్పానికి 30 పరిశ్రమలు తీసుకువచ్చారని, వీటి ద్వారా వేలాది మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆమె స్పష్టం చేశారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు సీఎం అహర్నిశలు కృషి చేస్తున్నారని కొనియాడారు. అనంతరం రాజకీయ అంశాలపై మాట్లాడుతూ.. డీఎస్సీ నిర్వహణపై వైసీపీ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ప్రజలు గమనిస్తున్నారని ఆమె వ్యాఖ్యానించారు. కుప్పం ప్రజలు తనను ఎంతో ఆదరిస్తున్నారని, వారికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

# 29 వేల రేషన్ దుకాణాలు మరింత బలోపేతం

మొదటి పేజి తరువాయి

మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. కాకినాడలో ప్రజా పంపిణీ వ్యవస్థ(పీడీఎస్)లో స్టీమ్ రైస్ పైలట్ ప్రాజెక్టును ప్రారంభించినట్లు మంత్రి తెలిపారు. అదనంగా 20 వేల మెట్రిక్ టన్నుల పార్బాయిల్డ్ ధాన్యం సేకరణకు కేంద్రం అనుమతి ఇచ్చిందన్నారు. రేషన్ దుకాణాల ద్వారా 'మీ మార్ట్' కాన్సెప్ట్‌ను అమలు చేయనున్నట్లు తెలిపారు. రైతు బజార్లలో తక్కువ ధరలకు నాణ్యమైన బియ్యాన్ని విక్రయించే కార్యక్రమాలను చేపడుతున్నట్లు వివరించారు. ఏపీ వ్యాప్తంగా స్వర్ణ వెరైటీ బియ్యాన్ని కిలో రూ.40కు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు. రేషన్ కార్డుదారులకు 500 గ్రాముల కందిపప్పు అందించే ప్రతిపాదనను కూడా పరిశీలిస్తున్నట్లు వెల్లడించారు. పౌరసరఫరాల శాఖకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న రూ.281 కోట్ల నిధుల విడుదలకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్నారు. ధాన్యం ట్రాకింగ్‌కు ఆర్ఎఫ్ఐడీ టెక్నాలజీని అమలు చేస్తున్నామని అన్నారు. డిజిటల్ వాలెట్ విధానం ద్వారా సబ్సిడీల పంపిణీకి పైలట్ ప్రాజెక్ట్ చేపడుతున్నామని చెప్పారు. ఫెయిర్ ప్రైస్ షాప్ డీలర్ల కమిషన్ పెంపునకు కేంద్రం సూత్రప్రాయంగా అంగీకారం తెలిపిందని మంత్రి తెలిపారు. రాష్ట్రంలోని 29 వేల రేషన్ దుకాణాలను మరింత బలోపేతం చేస్తామన్నారు. రాష్ట్రంలో బియ్యం ధరల స్థిరీకరణపై ప్రభుత్వం దృష్టి సారించిందని తెలిపారు. మిల్లర్లతో చర్చలు జరిపామని, ప్రస్తుతం కిలో రైస్ ధర రూ.52 వద్ద ఉండేలా నిర్ణయం తీసుకున్నామని వెల్లడించారు. రాబోయే రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా స్వర్ణ వెరైటీ రైస్‌ను అందుబాటులోకి తీసుకురానున్నట్లు మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.



# యూపీఏ హయాంలో ఎన్నో పేపర్ లీకేజీలు జరిగాయ్?

మొదటి పేజి తరువాయి



"నేను కాంగ్రెస్?, సమాజ్?వాదీ పార్టీ, డీఎంకే, ఎన్?సీపీ సహా వివిధ పార్టీల నేతలతో మాట్లాడాను. షెడ్యూల్ చేసిన 6 గంటల చర్చను మరో 2 గంటలు పొడిగించి 8 గంటలు చేయడానికి అందరూ అంగీకరించారు. మరింత సమయం కావాలంటే చర్చను ఇంకా పొడిగించడానికి ప్రభుత్వానికి ఎలాంటి అభ్యంతరం లేదు. విపక్షాలు కోరుకుంటే 10 గంటలపాటు చర్చించడానికి మేము సిద్ధంగా ఉన్నాం."

**కిరణ్ రిజిజు, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి**

### అక్రమార్కులకు కఠిన శిక్షలు

ఇకపై పేపర్ లీకేజీలకు పాల్పడిన వారికి కఠినంగా శిక్షించేందుకు "పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (ప్రివెన్షన్ ఆఫ్ అన్‌ఫెయిర్ మీన్స్) సవరణ బిల్లు-2026" బిల్లు తీసుకొచ్చామని కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్? పేర్కొన్నారు. దోషులకు జైలు శిక్షను 10 ఏళ్లకు పెంచామని, లీకేజీ గ్యాంగ్‌లకు జరిమానాను రూ.1 కోటి నుంచి రూ.10 కోట్లకు పెంచామని చెప్పారు. ఈ కేసుల విచారణకు ప్రత్యేక ఫాస్ట్? ట్రాక్? కోర్టులు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఈ ప్రతిపాదిత బిల్లు చట్టమైతే సత్వర న్యాయం జరుగుతుందని అన్నారు. పరీక్ష పేపర్ లీకేజీలు అరికట్టేందుకు నందన్ నిలేకని ఆధ్వర్యంలో టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేశామని చెప్పారు. ఇంతకు ముందు యూపీఏ ప్రభుత్వ హయాంలో ఎన్నో ఎంట్రన్స్? పరీక్షలు, ఉద్యోగ పరీక్షల పేపర్లు లీక్ అయ్యాయని జితేంద్ర సింగ్ గుర్తుచేశారు. 2009, 2011లో ఎన్నో పేపర్ లీక్స్, 2010లో యూపీలో బీఈడీ పేపర్ లీక్?, 2012లో ఎయిమ్స్ ఎంట్రన్స్ పేపర్ లీక్, తమిళనాడులో పీఎస్సీ పేపర్ లీక్? జరిగాయి. క్రమంగా ఇవి వ్యవస్థీకృత నేరాలుగా మారాయి. వీటిని అరికట్టేందుకు 1992, 2010లో కొన్ని ప్రయత్నాలు జరిగాయని, కానీ అవి ఎందుకు ఫలించలేదో ఆనాటి పాలకులే చెప్పాలని జితేంద్ర సింగ్ అన్నారు. ప్రస్తుతం ఎన్?డీఏ ప్రభుత్వం తీసుకొచ్చిన యాంటీ పేపర్ లీక్? బిల్లు అనేది విద్యార్థులు, యువత పట్ల మోదీ సర్కార్?కు ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ పేర్కొన్నారు. ఇది భారత పార్లమెంట్ చరిత్రలోనే నిలిచిపోతుందని అన్నారు. ఉమ్మడి పరీక్ష విధానాన్ని (కామన్ టెస్టింగ్ సిస్టమ్) ఏర్పాటు చేయడానికి గతంలో జరిగిన ప్రయత్నాలను కూడా కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ ప్రస్తావించారు. 2017లో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ)ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. "చరిత్రను పరిశీలిస్తే 1992లో మొదటిసారి ఉమ్మడి పరీక్ష కోసం సిఫార్సు చేయడం జరిగింది. 2010లో యూపీఏ పాలనలో ఒక కమిటీ ఏర్పాటు అయ్యింది. కానీ ఆ పని మధ్యలోనే నిలిచిపోయింది. అలా నిలిచిపోయిన పనిని పూర్తి చేసినందుకు మీరు ప్రధాని మోదీని, ఈ ప్రభుత్వాన్ని అభినందించాలి" అని జితేంద్ర సింగ్ పేర్కొన్నారు.

# పదే పదే లీకేజీలు జరుగుతున్నా కేంద్రం చోద్యం చూస్తోంది

మొదటి పేజి తరువాయి

ఢిల్లీ : లీకేజీ కేసుల విచారణలో ప్రభుత్వం ఉదాసీన వైఖరి ప్రదర్శించిందని, అనేక లీకేజీ కేసుల్లోని నిందితులకు ప్రభుత్వం బెయిలిచ్చిందని కాంగ్రెస్ ఎంపీ గౌరవ్ గొగోయ్ వ్యాఖ్యానించారు. నీట్ లీకేజీతో 21 మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నా ప్రధాని కనీసం స్పందించలేదని, ఇప్పుడు టాస్క్‌ఫోర్స్ వేశామంటూ ప్రధాని చెప్పడం పట్ల ఆయన తీవ్ర విమర్శలు గుప్పించారు. రెండేళ్ల క్రితం కూడా నిపుణుల కమిటీ వేశారని, దానిపై ఏం చేశారని ఆయన ప్రశ్నించారు. అప్పుడే కఠిన చర్యలు తీసుకుని ఉంటే మళ్లీ లీకేజీ జరిగేది కాదు కదా అని మండిపడ్డారు. రెండేళ్ల క్రితం పబ్లిక్ ఎగ్జామినేషన్స్-యాక్ట్ 2024 పేరుతో బిల్లును తీసుకువచ్చిందని, ఆ సమయంలో బిల్లు ప్రవేశపెడుతూ, ఇదొక చరిత్రాత్మక అడుగని, ఇకపై ప్రశ్న పత్రాల లీకేజీలు జరగవని ప్రభుత్వం పేర్కొందని గొగోయ్? గుర్తుచేశారు. అంతేకాదు, ఈ ఆ బిల్లులో కఠినమైన నిబంధనలను పొందుపర్చామని ప్రభుత్వం గొప్పలు చెప్పుకుందని దుయ్యబట్టారు. పదే పదే లీకేజీలు జరుగుతున్నా ప్రభుత్వం చోద్యం చూస్తూ ఉండిపోయిందని వ్యాఖ్యానించారు. విద్యను కూడా ఓట్లు సంపాదించే మార్గంగా ఎన్‌డీఏ సర్కారు భావిస్తోందని గొగోయ్ ఆరోపించారు. లోక్‌సభలో యాంటీ- పేపర్ లీక్‌బిల్లుపై చర్చలో గౌరవ్ గొగోయ్ ఈ మేరకు వ్యాఖ్యానించారు. పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (ప్రివెన్షన్ ఆఫ్ అన్‌ఫెయిర్ మీన్స్) సవరణ బిల్లు, 2026పై గొగోయ్ మాట్లాడారు. "దేశంలో జరిగిన పేపర్ లీకేజీల కారణంగా 21 మంది విద్యార్థులు తమ ప్రాణాలను కోల్పోయారు. ఏ మంత్రి హయాంలో అయితే 21



మంది అమాయక పిల్లలు ప్రాణాలు కోల్పోయారో, ఆయన తన పదవికి రాజీనామా చేసి నిన్న పార్లమెంట్‌కు తిరిగి వచ్చినప్పుడు అధికార పక్ష సభ్యులు ఆయనకు పూలమాలలు వేసి స్వాగతం పలికారు. అదేదో పాకిస్థాన్‌పై యుద్ధం గెలిచి తిరిగి వచ్చిన వీరుడిలా ఆయనకు స్వాగతం పలికారు. క్యాబినెట్ సమావేశంలో పేపర్-సెట్టింగ్, సాల్వింగ్, టెస్టింగ్ సెంటర్ మాఫియా వంటి వాటిని ఎలా నిర్మూలించాలి అనే దానిపై సమగ్రంగా చర్చించడానికి బదులుగా, ప్రధానమంత్రి మోదీ కేవలం ఇన్‌స్టాగ్రామ్‌పై ఎక్కువ దృష్టి పెట్టమని తన కేబినెట్ మంత్రులను ప్రోత్సహిస్తున్నారు."- గౌరవ్ గొగోయ్, కాంగ్రెస్ ఎంపీ

### 'ఆర్ఎస్ఎస్ భావజాలం ఉన్నవారినే వర్సిటీ పదవులు'

ఇక, పదే పదే జరుగుతున్న పేపర్ లీకేజీ ఘటనలపై గౌరవ్ గొగోయ్? తీవ్రంగా మండిపడ్డారు. తరచూ లీకేజీలు జరుగుతున్నా ఎన్‌టీఏ ఛైర్మన్‌ను ఎందుకు తొలగించలేదని ఆయన ప్రశ్నించారు. "ఎన్?టీఏ ఛైర్మన్ గతంలో మధ్యప్రదేశ్ పీఎస్సీ ఛైర్మన్‌గా ఉన్నారు. అంతకుముందు, ఎంపీపీఎస్సీ ఛైర్మన్‌గా ఉన్నప్పుడూ ఆయనపై అనేక ఆరోపణలు వచ్చాయి. ఒక విషయం ఆలోచిస్తే, ఆర్ఎస్ఎస్ భావజాలం ఉన్నవారినే వర్సిటీ పదవుల్లో నియమిస్తున్నారు. ఆర్ఎస్ఎస్ భావజాలం ఉన్నవారినే ఔట్‌సోర్సింగ్ పోస్టుల్లోకి తీసుకుంటున్నారు" అని గొగోయ్ కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించారు.

'విద్యార్థులు లాఠీఛార్జ్‌కు కూడా భయపడలేదు'

మరోవైపు, దేశ రాజధాని దిల్లీలో జరిగిన ఘర్షణల్లో యువకుడు భగత్‌సింగ్ పోరాట పటిమ చూపాడని, తమ భవిష్యత్తు కోసం విద్యార్థులు లాఠీఛార్జ్‌కు కూడా వెరువలేదని గొగోయ్? పేర్కొన్నారు. రాత్రి, పగలు అనే తేడా లేకుండా యువ శక్తి కదం తొక్కిందని తెలిపారు. పోరాట స్ఫూర్తి చాటిన విద్యార్థి లోకానికి ఆయన ధన్యవాదాలు చెప్పారు. అయితే, జంతర్‌మంతర్ వద్ద విద్యార్థుల పోరాటానికి ఎందరో మద్దతిచ్చారని, మరికొందరు విద్యార్థులకు ఆహారం, ఆశ్రయం ఇచ్చారని పేర్కొన్నారు. కానీ, విద్యార్థులపై ప్రభుత్వం మాత్రం అమానవీయంగా ప్రవర్తించిందని గొగోయ్ విమర్శించారు. విద్యార్థుల తలలపై, మర్మాంగాలపై పోలీసులు కొట్టారని, వారిని అలా చేయమని ఎవరు ఆదేశించారని గొగోయ్ ప్రశ్నించారు. మొత్తానికి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ డిమాండ్ల మేరకే ఈ బిల్లులో శిక్షలు పెంచారని ఆయన పేర్కొన్నారు.

# టమోటా కిలో రూ.10లోపే..

మొదటి పేజి తరువాయి

సీజన్ ప్రారంభంలోనే పరిస్థితులు తలకిందులు కావడంతో అన్నదాతలు దిక్కుతోచని స్థితిలోకి పడిపోయారు. పెట్టిన పెట్టుబడులు కూడా వచ్చేలా కనిపించలేదని కన్నీరుపెడుతున్నారు. కష్టపడి పండించిన పంటను మార్కెట్‌కు తీసుకెళ్లినా ప్రయోజనం లేకుండాపోతోందని వాపోతున్నారు. చేసేదిలేక పంటను తోటలోనే వదిలేయడం, లేదంటే రోడ్లపక్క పారబోసే దృశ్యాలు నిత్యం కనిపిస్తున్నాయి.

### ఆదిలోనే పతనమైన ధరలు

ఉమ్మడి జిల్లాలో కొన్నేళ్లుగా టమోటా సాగు బాగా పెరిగింది. సాధారణంగా సీజన్ ప్రారంభంలో ధరలు ఆశాజనకంగా ఉంటాయి. దీంతో రైతులు ముందస్తుగా పంట సాగు చేస్తున్నారు. మే, జూన్‌లో ఎండలతో ప్రతికూల పరిస్థితులు ఉన్నా మొక్కలు నాటి సంరక్షించుకుంటున్నారు. దీని వల్ల సీజన్ ప్రారంభంలోనే పంట మార్కెట్‌కు తరలిస్తే మంచి గిట్టుబాటు ఉంటుందని రైతులు భావిస్తున్నారు. కానీ ఈసారి పరిస్థితి తల్లకిందులయింది. దిగుబడి బాగా ఉన్నా.. ధరల పతనంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. కంబదూరు, కుందుర్పి, శెట్టూరు, బ్రహ్మసముద్రం, కళ్యాణదుర్గం మండలాల్లో ఎక్కువగా సాగు చేశారు.

### నాడు కలకల.. నేడు వెలవెల

గత ఏడాది సీజన్ ప్రారంభంలో కక్కలపల్లి టమోటా మార్కెట్‌లో కిలో గరిష్ఠ ధరలు రూ.30 నుంచి రూ.40 మధ్య పలికాయి. 15 కిలో బాక్సుకు రూ.450 నుంచి రూ.600 వరకు లభించింది. ఈ క్రమంలోనే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా రైతులు ఈసారి ముందస్తుగానే పంట సాగు చేశారు. ప్రస్తుతం ఆశించిన స్థాయిలో ధరలు లేకపోవడంతో రైతుల ఆశలు ఆవిరవుతున్నాయి. ప్రస్తుతం కిలో గరిష్ఠ ధర రూ.10 నుంచి రూ.12మధ్య ఊగిసలాడుతోంది.

### తగ్గిన ఎగుమతులు

ధరలు పతనానికి ఎగుమతులు మందగించడమే ప్రధాన కారణమని వ్యాపార వర్గాలు అంటున్నా యి. ఉమ్మడి జిల్లాలో సుమారు 23వేల హెక్టార్లలో టమోటా సాగులో ఉన్నట్లు సంబంధిత అధికారుల లెక్కలు చెబుతున్నాయి. ఇందులో 20శాతం కోత ద శలో ఉందంటున్నారు. పంట దిగుబడులు ఆశాజనకంగా ఉండటంతో కాయలు మార్కెట్ పెద్ద ఎత్తు న వస్తున్నాయి. అనంతపురం కక్కలపల్లి ప్రైవేట్ మార్కెట్‌కు రోజుకు మూడువేల టన్నులకు పైగానే కాయలు వస్తున్నాయి. కళ్యాణదుర్గం మార్కెట్‌కు కూడా బాగానే వస్తున్నాయి. ఎగుమతులు లేకపోవడం ధరలు లేకపోవడానికి కారణమన్న వాదనలు వినిపిస్తున్నాయి. కోలారు, మదనపల్లి, కలికిరి మార్కెట్‌లోనూ ఇదే పరిస్థితి.



### పారబోస్తున్న రైతులు

టమోటాకు ధరలు లేకపోవడంతో ఉమ్మడి జిల్లాలో పలుచోట్ల రైతులు పంటను పారబోస్తున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి. ఎకరాకు రూ.లక్ష వరకు ఖర్చుచేస్తున్నారు. కట్టెల మీద సాగుకు మరో రూ.50వేలు అదనంగా అవుతున్నట్లు రైతులు చెబుతున్నారు. ప్రస్తుతం ఉన్న ధరలతో కనీసం పెట్టుబడుల్లో సగం కూడా రావడం గగనమేనని రైతులు ఆందోళన చెందుతున్నారు. ధరలు లేకపోవడంతో కొంతమంది పంటను తోటల్లోనే వదిలేస్తున్నారు. మరి కొందరు పశువుల మేతకు, రోడ్లపై పారబోస్తున్న ఘటనలు ఇటీవల కళ్యాణదుర్గం, కదిరి ప్రాంతాల్లో కనిపిస్తున్నాయి.

### మంచిరేటు వస్తుందనుకున్నా..

రెండు ఎకరాల్లో పంట సాగు చేశా. ప్రస్తుతం ఐదో కటింగ్ పడింది. 265 బాక్సులు అయ్యాయి. 15 కిలోల బాక్సు రూ.170తో అమ్ముడుపోయాయి. సీజన్ మొదట్లో మంచి రేటు ఉంటుందని ముందస్తుగానే సాగు చేశా. ముందుసారి ఈ సమయంలో ధరలు బాగా పలికాయి. ప్రస్తుతం ఆ పరిస్థితి కనిపించడం లేదు. కనీసం బాక్సు రూ.250పైనే పలికితేనే పెట్టుబడులు దక్కుతాయి. ఈ రేట్లతో పెట్టుబడులు ఎల్లడం కష్టమే.

చిన్న వీరనారాయణ, రైతు, వేపకుంట, కనగానపల్లి మండలం

### రూ. 300పైగా పలికితేనే గిట్టుబాటు

మూడు ఎకరాల్లో పంట సాగు చేశా. ఎకరానికి రూ.లక్షపైగా పెట్టుబడులు పెట్టాను. ముందుసారి ఈ సయమంలో మంచి రేట్లు పలికాయి. గతంలో మాదిరిగానే రేట్లు ఉంటాయని ముందుగా పెట్టాను. అనుకున్నట్లు జరగలేదు. ఇప్పుడు రెండో కటింగ్ పడింది. 190 బాక్సులు అయ్యాయి. 160 బాక్సులు రూ.140తో..మిగిలినవి, రూ.80తో అమ్ముడుపోయాయి. ముందుముందు ధర వస్తుందేమోనని ఎదురుచూస్తున్నా. కనీసం బాక్సు రూ.300 పలికితేనే లాభం ఉంటుంది. ఖర్చుల రూపంలో రూ.100 పోయినా..మిగులులో పెట్టుబడులు పోనూ కాస్త లాభం చేకూరే వీలుంటుంది.

వీరాంజనేయులు, రైతు, పీటీఆర్ పల్లి, కళ్యాణదుర్గం మండలం

### పెట్టుబడి కూడా చేతికిరాదు

మూడు ఎకరాల్లో టమోటా పంట సాగుచేశాను. సుమారు రూ. 3 లక్షల వరకు పెట్టుబడుల ఖర్చు వచ్చింది. 16 కిలోల టమోటా బాక్స్ మొన్నటివరకు రూ. 200 ధర ఉండేది. ఇప్పుడు చాలా తగ్గిపోయింది. ధరలు ఇలాగే ఉంటే పెట్టిన పెట్టుబడుల ఖర్చు కూడా చేతికి అందుతుందో లేదోనని ఆందోళన చెందుతున్నాం. టమోటా రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలి.

## ఎక్కడ స్థిరపడిన ఎంత స్థాయికి ఎరిగిన మాతృభూమిని మర్చిపోవద్దు.

మన రాష్ట్ర అభివృద్ధికి ప్రవాస తెలుగు వారందరూ ముందుకు రావాలి .

ప్రవాస భారతీయులు. అమెరికాలోని కరోలినా రాష్ట్రం రాలీనగరంలో గ్లోబల్ తెలంగాణ అసోసియేషన్ ఆధ్వర్యంలో సమావేశం.తెలంగాణ శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి.

తెలంగాణ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి.





నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. (లోకల్ గైడ్ తెలంగాణ. ).అమెరికాలోని నార్త్ కరోలినా రాష్ట్రం, ర్యాలీ నగరంలో గ్లోబల్ తెలంగాణ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ శాసన మండలి గౌరవ ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , మరియు తెలంగాణ డైరీ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ లు అక్కడ స్థిరపడిన తెలుగు ప్రజలతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు శ్రీను యాదవ్ నాగనబోయిన, కరుణాకర్ వంగూరు, శేఖర్ నల్లబోతుల, రవీందర్ గడ్డంపల్లి తదితరులు పుష్పగుచ్ఛాలు అందించి, శాలువాలతో గుత్తా సుఖేందర్ రెడ్డి గారిని , గుత్తా అమిత్ రెడ్డి గార్లను సత్కరించారు.తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, ప్రవాస భారతీయుల పాత్ర, భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్ర అభ్యున్నతికి ప్రవాసుల సహకారం వంటి పలు అంశాలపై ఆత్మీయంగా చర్చించారు.ఈ సందర్భంగా తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ " ఎక్కడ స్థిరపడిన, ఎంత స్థాయికి ఎదిగిన మన మాతృభూమిని మరచిపోవద్దని తెలిపారు.

మన రాష్ట్ర అభివృద్ధికి ప్రవాస తెలుగువారందరు ముందుకు రావాలని , తెలంగాణ అభివృద్ధి లో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సారథ్యంలో రాష్ట్రం ప్రగతిపథంలో నడుస్తోందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రవాస భారతీయులు , అసోసియేషన్ సభ్యులు మరియు పలువురు ప్రముఖులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మొక్కలు నాటి.. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం: సర్పంచ్ రాజు నాయక్



మిడ్జిల్ జులై 29(లోకల్ గైడ్ ):మిడ్జిల్ మండలం పెద్దగుండ్ల తండా గ్రామ పంచాయతీ పరిధిలోని మర్లబాయి తండాలో బుధవారం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో మొక్కల పంపిణీతో పాటు మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రాజు నాయక్, ఉప సర్పంచ్ శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో గ్రామంలోని ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు కలిసి మొక్కలు నాటారు.ఈ సందర్భంగా సర్పంచ్ రాజు నాయక్ మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. పెరుగుతున్న కాలుష్యాన్ని నివారించి, భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి, దానిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం చేపడుతున్న హరితహారం లక్ష్యాలను విజయవంతం చేయడంలో ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు.ఉప సర్పంచ్ శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ.. మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటిని జీవించేలా సంరక్షించడం ఎంతో ముఖ్యమని తెలిపారు. గ్రామాన్ని పచ్చదనంతో నింపేందుకు గ్రామ పంచాయతీ తరపున నిరంతరం చర్యలు చేపడుతున్నామని, ప్రతి ఇంటి ఆవరణలో, ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటి పచ్చని వాతావరణాన్ని నెలకొల్పాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణలో యువత, మహిళలు, విద్యార్థులు చురుకుగా పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి శైలజ, అంగన్వాడి టీచర్ మాధవి, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## కలం పట్టినప్పుడే కష్టాలపై గెలుపు, పేదవాడి తలరాత పుస్తకం తోనే మార్పు -- జిల్లా రెవెన్యు అదనపు కలెక్టర్ అనిల్ కుమార్

ఆరోగ్యమిత్ర- పరీక్షల్లో విజయం సాధించాలంటే... జిల్లా వ్యాప్త కార్యక్రమాలు.




లోకల్ గైడ్ మహబూబాబాద్, జూలై.29పిల్లల కళ్లలో ఆనందం, కుటుంబ భవిష్యత్తు, రాష్ట్ర ప్రగతి అన్నీ విద్యతోనే సాధ్యమవుతాయని ప్రతి సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు విద్య కోసం ఖర్చు చేస్తున్నాయని, ప్రతి పేద పిల్లవాడు చదువుకోవాలి.. ఆశలు పెంచుకోవాలి.. పాఠశాలలో కూర్చుని నేర్చుకున్న ఒక్క ప్రతి అక్షరం జీవితాన్ని వెలిగించే దీపమని జిల్లా రెవెన్యు అదనపు కలెక్టర్ కె .అనిల్ కుమార్ అన్నారు.బుధవారం జిల్లాలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు, విద్యాశాఖ సహకారంతో ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చేపట్టనున్న పరీక్షల్లో విజయం సాధించాలంటే అనే కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లు, కరపత్రాలను ఆవిష్కరించి జిల్లా వ్యాప్త కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యాభ్యాసం కోసం పెట్టే ఒక్కో రూపాయి, రాబోయే తరాల కన్నీళ్లు తుడిచే అమూల్యమైన పెట్టుబడిగా మలుస్తుందని స్పష్టం చేశారు. విద్య అనేది పేదవాడి ఆయుధం, అక్షరాస్యతే సమాజానికి అజ్ఞానం నుంచి విముక్తి అని తెలిపారు. చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు ప్రముఖ సైకాలజిస్ట్ డా : పరికిపండ్ల అశోక్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థుల పరీక్షల ఫలితాల ఉన్నతికై ఈ కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా నిర్వహించనున్నామని, గత పది సంవత్సరాలుగా ఉమ్మడి వరంగల్ జిల్లాల్లో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని,విద్యాసంస్థలు విరివిగా వినియోగించుకోవాలని, విద్యాశాఖ సహకారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ప్రతినిది సహజ పాల్గొన్నారు.

## 434/440 మార్కులు వస్తే నువ్వేమన్నా గొప్పోడివా

నీకంటే ఎక్కువ మార్కులు వచ్చిన వారు కూడా ఉన్నారు అంటూ కించపరిచిన మహిళా లెక్చరర్






జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (లోకల్ గ్రేట్) జులై 29గద్వాల ప్రభుత్వ కళాశాలలో ఇంటర్ సెకండ్ ఇయర్ చదువుతున్న కొత్తపల్లి గ్రామానికి చెందిన నేతిబొట్టు తరుణ్(17) అనే విద్యార్థి ఇంటర్ ఫస్ట్ ఇయర్ ఫలితాల్లో 434 మార్కులతో జిల్లాలో రెండో స్థానం దక్కించుకున్న తరుణ్ కాలేజీలో 435 మార్కులు వచ్చిన విద్యార్థితో పోల్చుతూ తరుణ్‌ను కించపరిచిన ఓ మహిళా లెక్చరర్ అలా అవమానపరచడం కరెక్ట్ కాదని లెక్చరర్‌ను విజ్ఞప్తి చేసిన తరుణ్‌నువ్వేమైనా మంత్రి కొడుకువా, అంతకంటే గొప్పోడివా అంటూ తరుణ్ చెంపపై కొట్టి అవమానించిన లెక్చరర్లెక్చరర్ ప్రవర్తనకు క్లాస్ అంతా నవ్వడంతో తీవ్ర ఆవేదనకు గురైన విద్యార్థి మంగళవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో సూసైడ్ నోట్ రాసి, మనస్తాపంతో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన తరుణ్ ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సహించే విధంగా ఉండాలి కానీ అవమానించకూడదు, ఒక్క సున్నిత మనస్కుడికి అవమానం జరిగితే ఎంత బాధపడతాడో ఆమెకు తెలియాలి అంటూ తరుణ్ సూసైడ్ నోట్.....

## సంక్షేమం.. అభివృద్ధి రెండు కళ్లుగా ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోంది... రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

అర్హులైన ప్రతి పేద కుటుంబానికి దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు అందిస్తాం

ఖమ్మం రూరల్ మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి



ఖమ్మం, జూలై -29: లోకల్ గైడ్:ప్రజల ఆశీర్వాదంతో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి జోడేడ్లలా, రెండు కళ్లుగా ముందుకు సాగుతోందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.బుధవారం పాలేరు నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించిన మంత్రి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి ఖమ్మం రూరల్ మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. డాక్యా తండా గ్రామంలో రూ.1.41 కోట్ల వ్యయంతో మంగళగూడెం-- డాక్యా తండా బీటీ రోడ్డు నిర్మాణ పనులకు, అనంతరం పల్లెగూడెం గ్రామంలో రూ.5.80 కోట్లతో గొల్లగూడెం నుండి ఎన్.ఎస్.పీ. మీదుగా పల్లెగూడెం వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, ప్రజల సంక్షేమమే ప్రభుత్వ పాలనకు కేంద్ర బిందువని, పేదలు, రైతులు, మహిళలు, విద్యార్థుల అభ్యున్నతే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. ప్రజలు ఇచ్చిన ఆశీర్వాదాల వల్లే సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు గ్రామీణ స్థాయి వరకు చేరుతున్నాయని వివరించారు.రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి తెలిపారు. రైతు భరోసా ద్వారా ప్రతి ఎకరానికి రూ.6 వేల చొప్పున 9 రోజుల్లో 9200 కోట్లు రైతుల ఖాతాల్లో నేరుగా నిధులు జమ చేశామని, వరి రైతులకు మద్దతు ధరతో పాటు సన్న వరిధాన్యానికి అదనంగా రూ.500 బోనస్ అందించామని అన్నారు. 25 లక్షల మంది రైతులకు 21 వేల కోట్లను రూ. 2 లక్షల వరకు ఉన్న రైతుల రుణమాఫీ అమలు చేసి రైతులపై ఉన్న ఆర్థిక భారం తగ్గించామని వివరించారు. వ్యవసాయానికి అవసరమైన పరికరాలు, మద్దతు కార్యక్రమాలను కూడా ప్రభుత్వం విస్తృతంగా అమలు చేస్తోందన్నారు.మహిళల సాధికారత కోసం ప్రభుత్వం అనేక కీలక నిర్ణయాలు తీసుకుందని మంత్రి అన్నారు. అర్హులైన కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, కొత్త రేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నామని తెలిపారు.పేదల సొంతింటి కలను నిజం చేయడమే ఇందిరమ్మ ఇళ్ల పథకం లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. మొదటి విడతలో సుమారు నాలుగున్నర లక్షల ఇళ్లు, రెండో విడతలో రెండున్నర లక్షల ఇళ్లు మంజూరు చేశామని, ఇప్పటివరకు మొత్తం ఏడు లక్షల ఇళ్లను మంజూరు చేసినట్లు తెలిపారు. రెండో విడతలో ఇంకా మిగిలిన గ్రామాలకు ఇళ్లు మంజూరు చేయనున్నామని, మూడో, నాలుగో విడతల్లో కూడా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు అందిస్తామని తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి పనులు ఎక్కడా ఆగిపోకుండా ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తోందని మంత్రి అన్నారు. గ్రామీణ రహదారులు, విద్యాసంస్థలు, త్రాగునీరు, మౌళిక వసతుల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ప్రతి ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి మాటను తూచా తప్పకుండా అమలు చేస్తామని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమాల్లో ఏదులాపురం మునిసిపాలిటీ చైర్ పర్సన్ పోకబత్తిని అనిత, ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, పీఆర్ ఇఇ మహేష్ బాబు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 1న జాబ్ మేళా.... జిల్లా ఉపాధి కల్పన అధికారిణి మాధవి

హరేకృష్ణ చారిటీ వారిచే జాబ్ మేళా నిర్వహణ

ఖమ్మం, జూలై - 29: లోకల్ గైడ్:ఉమ్మడి ఖమ్మం జిల్లా నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు హరేకృష్ణ చారిటీ వారిచే ఆగస్టు 1న శనివారం రోజున ఉదయం 10 గంటలకు ఖమ్మం టేకులపల్లి ప్రభుత్వ ఐటీఐ ప్రాంగణంలోని అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్ (ఏటిసి) నందు జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారిణి ఎన్. మాధవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ జాబ్ మేళాలో డిస్ట్రిబ్యూషన్, ప్రొడక్షన్, మెయింటెనెన్స్, మిల్క్ ప్లాంట్, క్వాలిటీ, ఐటీ, పర్చేజ్, అకౌంట్స్, ఆపరేషన్స్ విభాగాల్లో ఇన్‌చార్జ్, ఎగ్జిక్యూటివ్, సూపర్‌వైజర్, టెక్నీషియన్, మేనేజర్ తదితర పోస్టులకు అభ్యర్థులను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు.ఐటీఐ, డిప్లొమా, బీటెక్, బీకాం, ఫుడ్ టెక్నాలజీ, కంప్యూటర్స్, హోటల్/హాస్పిటాలిటీ నేపథ్యంతో కూడిన ఏదైనా డిగ్రీ అర్హతలు కలిగి, సంబంధిత అనుభవం ఉన్న అభ్యర్థులు పోస్టును బట్టి దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. పోస్టులను బట్టి 18 నుండి 40 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన అభ్యర్థులు అర్హులని, ఎంపికైన వారికి 20 వేల నుండి 80 వేల వరకు నెలవారీ వేతనం అందజేయనున్నట్లు పేర్కొన్నారు.అర్హత, ఆసక్తి గల ఖమ్మం జిల్లా నిరుద్యోగ యువతీ, యువకులు తమ విద్యార్హతల ధృవ పత్రాల జిరాక్స్ కాపీలు తీసుకొని ఆగస్టు 1న శనివారం నాడు నిర్వహించే జాబ్ మేళాకు హాజరు కావాలని కోరారు.మరిన్ని వివరాలకు హరే కృష్ణ చారిటీస్ హెచ్ఆర్ సెల్ నెంబర్ 9372478535ను సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఓనర్ లేకుండానే టూ వీలర్ రిజిస్ట్రేషన్ సదరు వ్యక్తి పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ చే సినట్లు సమాచారం..?

మామూలు ఇస్తే ఏ పనైనా ఒకే గద్వాల్ రవాణా శాఖ ఆఫీసులో అక్రమాలు



జోగులాంబ జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) జులై 29 గద్వాల్ రవాణా శాఖ కార్యాలయం అవినీతికి కేరాఫ్ గా మారిందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి అసలు ఓనర్లకు తెలియకుండానే వాహనాల రిజిస్ట్రేషన్లు మారిపోతున్నాయి. ప్రధానంగా టు వీలర్ ఫైనాన్స్ సంస్థల ఆధ్వర్యంలో ఇలాంటి అక్రమాలు జరుగుతున్నట్టు తెలుస్తుంది కొన్ని రోజుల కిందట ఓ బైక్ ను తప్పుడు పేపర్లతో యజమాని అతని సంతకాలు ఫోర్జరీ చేసి ఆ యొక్క బైక్ రిజిస్ట్రేషన్ చేశారంట. సదరు వాహన యజమాని పోలీస్ స్టేషన్లో కంప్లీట్ చేసినట్టు సమాచారం

## ప్రపంచ పుల్ల దినోత్సవ సందర్భంగా, పుల్ల సంరక్షణ ఉన్న ప్రాణుల పరిరక్షణ పై ప్రజల్లో అవగాహన.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్. ప్రపంచ పులుల దినోత్సవం సందర్భంగా, శ్రీ ఎస్. రాజశేఖర్, జిల్లా అటవీ అధికారి, నల్గొండ , నల్గొండ రేంజ్ పరిధిలోని గొల్లగూడ రిజర్వ్ ఫారెస్ట్ బ్లాక్ వద్ద పులుల సంరక్షణ మరియు వన్యప్రాణుల పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు నిర్వహించిన ప్రజా అవగాహన బైక్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ బైక్ ర్యాలీలో అటవీ శాఖ మినిస్టీరియల్ స్టాఫ్ మరియు ఎగ్జిక్యూటివ్ స్టాఫ్ ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా పులుల సంరక్షణ, అటవీ పర్యావరణ వ్యవస్థల పరిరక్షణ, జీవవైవిధ్య సంరక్షణ యొక్క ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేయడంతో పాటు, భావితరాల కోసం ప్రకృతి సంపదను కాపాడాల్సిన సామూహిక బాధ్యతపై అవగాహన కల్పించడం ప్రధాన ఉద్దేశ్యంగా నిర్వహించబడింది.

## పెనుబల్లి మండలం ల లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్



పెనుబల్లి జులై 28: లోకల్ గైడ్: పెనుబల్లి మండలం లోని గ్రామాలకు చెందిన 42 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ ( రిలీఫ్ ఫండ్) చెక్కులను సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి ఈ సందర్భంగా సీఎంరిలీఫ్ ఫండ్ కింద 42 మంది లబ్ధిదారులకు రూ.12,81,500/- రూపాయలు విలువైన చెక్కులను ఎమ్మెల్యే గారు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ, ప్రజల కష్టసుఖాల్లో అండగా నిలవడం కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ ద్వారా చేయూత అందుతోందని, పేద కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు కళ్యాణ లక్ష్మి పథకం ఎంతో ఆసరాగా నిలుస్తోందని పేర్కొన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు చేరేలా నిరంతరం కృషి చేస్తున్నామని, ప్రజల సంక్షేమమే తమ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో , రెవిన్యూ అధికారులు, గారు,పెనుబల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వర రావు, వైస్ చైర్మన్ కోటేశ్వరరావు, సత్తుపల్లి నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పడుమర్తి విశ్వనాథ్,పెనుబల్లి మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,సర్పంచులు, ఉప సర్పంచులు, కార్యాకర్తలు మరియు మరియు ప్రభుత్వ అధికారులు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా తదితరులు పాల్గొన్నారు..

## రెవెన్యూ రికార్డులను అక్కగారు నిర్వహించాలి.

జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్ .



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి లోకల్.రెవెన్యూ రికార్డులను పక్కగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి.చంద్ర శేఖర్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. బుధవారం అయన నల్గొండ జిల్లా, దేవరకొండ రెవెన్యూ డివిజన్ పరిధిలోని చందంపేట తహసిల్దార్ కార్యాలయాన్ని దేవరకొండ ఆర్డిఓ బి. పద్మ ప్రియతో కలిసి సందర్శించి తహసిల్దార్ సత్యనారాయణ, సిబ్బందితో రెవెన్యూ అంశాలపై సమీక్షించారు . ఇటీవల చేపట్టిన భూముల రీ సర్వే, అటవీ భూములు, రెవెన్యూ భూములు, సాధారణ సర్వే లో సమస్యలు, తదితర అంశాలపై గ్రామాల వారిగా ఆర్డిఓ, తహసిల్దారుతో సమీక్షించారు. ప్రభుత్వ భూముల సర్వే సమయంలో పరిశీలన పక్కగా జరగాలని, ముఖ్యంగా అటవీభవములు, రెవిన్యూ భూములు ,ప్రభుత్వ భూముల సర్వే సమయంలో క్షేత్రస్థాయికి వెళ్లి రైతుల సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. మండలంలోని బొల్లారం పట్టి, అచ్చంపేట పట్టీలకు ప్రాధాన్యత ఇచ్చి ఆ రెండు గ్రామాలకు సంబంధించిన భూ రికార్డులను స్పష్టత వచ్చే విధంగా రూపొందించాలని చెప్పారు. వారం, పది రోజుల్లో మండలంలోని అన్ని గ్రామాలలో భూ రికార్డుల లో స్పష్టత తీసుకురావాలని తహసిల్దారును ఆదేశించారు. ఇందుకు గాను ప్రతిరోజు కనీసం 3 నుండి 4 గంటలు ఈ అంశంపై పనిచేయాలని ఆదేశించారు. భూముల రీ-సర్వే సందర్భంగా తలెత్తుతున్న సమస్యలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మండలంలో భూములకు సంబంధించిన రికార్డుల పరిశీలన, రీ -సర్వే అంశాలను ఆర్డిఓ నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. పొగిళ్ళకు సంబంధించి రికార్డులను ఇదివరకే పరిశీలించినందున వచ్చినఅభ్యంతరాలను పరిశీలించి పొగిళ్ల రికార్డులను కూడా సిద్ధం చేయాలని ఆయన ఆదేశాలు జారీ చేశారు.

## హైడ్రా కమిషనర్‌ను బర్తరఫ్ చేయాలి: బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, లోకల్ గైడ్, జూలై 29:- హైడ్రా కమిషనర్ ఏ.వి. రంగనాథ్‌ను వెంటనే పదవి నుంచి బర్తరఫ్ చేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు. హైడ్రా వ్యవహారంపై తెలంగాణ హైకోర్టు చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనా వైఫల్యాన్ని బహిర్గతం చేశాయని ఆయన విమర్శించారు. చట్టపరమైన విధానాలను పాటించకుండా ప్రజల ఇళ్ల కూల్చివేతల్లో హైడ్రా వ్యవహరించిందని ఆరోపించారు.హైడ్రా పేరిట పేదలు, మధ్యతరగతి ప్రజల ఇళ్లపై బుల్డోజర్లు నడిపించి వేలాది కుటుంబాలను ఇబ్బందులకు గురిచేశారని అన్నారు. మొదటి నుంచే హైడ్రా చర్యలు రాజకీయ కక్షసాధింపులో భాగంగా జరుగుతున్నాయని బీఆర్ఎస్ ఆరోపిస్తోందని, హైకోర్టు వ్యాఖ్యలు ఆ అంశాలపై తీవ్ర ప్రశ్నలు లేవనెత్తాయని పేర్కొన్నారు.హైడ్రా కమిషనర్‌పై కోర్టు ధిక్కరణకు సంబంధించిన అనేక కేసులు నమోదయ్యాయని పేర్కొంటూ, నైతిక బాధ్యతతో ఆయన పదవికి రాజీనామా చేయాలని లేదా ప్రభుత్వం వెంటనే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. హైడ్రా పేరిట జరిగిన కూల్చివేతలు, అధికార దుర్వినియోగంపై హైకోర్టు పర్యవేక్షణలో లేదా స్వతంత్ర న్యాయ విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే హైకోర్టు ఆదేశాలను ప్రభుత్వం తక్షణమే అమలు చేసి ప్రజల రాజ్యాంగబద్ధ హక్కులను పరిరక్షించాలని బీఆర్ఎస్ తరపున ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు.

## కొరటికల్ గ్రామంలో గ్రామ సభ

జలసిరి కార్యక్రమం ద్వారా పంట కుంటలు ఊటకుంటలు ఇంకుడు గుంతలు తీసుకోవాలి



మునుగోడు లోకల్ గైడ్ ప్రతినిధి మునుగోడు మండలం కొరటకల్లు గ్రామంలో ఈరోజు గ్రామసభ నిర్వహించడం జరిగింది గ్రామ సర్పంచ్ అద్దంకి రామలింగయ్య మాట్లాడుతూ జలసిరి కార్యక్రమం ద్వారా పంట పొలాలలో పంట కుంటలు ఊరిలో ఊట కుంటలు ఇంటి వద్ద ఇంకుడు గుంతలు తీసుకోవాలని ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను గ్రామ ప్రజలు వినియోగించుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మందుల అంజయ్య ఏపీఓ శ్రీనివాస్ టెక్నికల్ అసిస్టెంట్ ఎం శ్రీనయ్య వైద్యాధికారి ఆయేషా పంచాయతీ కార్యదర్శి ఎస్ శ్రీనివాస్ వార్డు మెంబర్లు ఆశా వర్కర్లు అంగన్వాడి టీచర్లు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పద్మశ్రీ అవార్డు గ్రహీత దాసరి కొండప్పకు ఘన సన్మానం



నారాయణపేట జూలై 29:భారతీయ జనతా పార్టీ జిల్లా ఎండోమెంట్ సెల్ ఆధ్వర్యంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత, ప్రముఖ జానపద కళాకారుడు దాసరి కొండప్పను వ్యాస పౌర్ణమి సందర్భంగా బుదవారమాయన స్వగృహంలో ఘనంగా సన్మానించి గురు వందన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షులు కొండా సత్యాయాదవ్ మాట్లా డుతూ దాసరి కొండప్ప తమ కళా సేవల ద్వారా భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను దేశ వ్యాప్తంగా చాటిచెప్పి పద్మశ్రీ పురస్కారాన్ని అందుకోవడం నారాయ ణపేట జిల్లాకే గర్వకార ణమని అన్నారు. ఇలాంటి మహనీయులను సన్మానిం చడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.బీజేపీ జిల్లా ఎండోమెంట్ సెల్ కన్వినర్ కె. మోనేష్ చారి మాట్లాడుతూగురువులను, కళాకారులను గౌరవించడం భారతీయ సంస్కృతిలో భాగమని, దాసరి కొండప్ప సేవలు భావితరాలకు ఆదర్శప్రాయమని కొనియా డారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కో-కన్వినర్ వింజమూరు జగదీశ్ ,విద్యాధర్ దీక్షితులు, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు కృష్ణ బీజేపీ జిల్లా కార్యదర్శి గోపాల్ రావు, బీజేపీ మండల అధ్యక్షులుసంజీవ్ ,సత్తి సత్యనారాయణ,అశోక్ ,రవీందర్ నాథ్ తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎల్ఈఓ దృష్ట్యా

## తాగునీటికి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి.

రైతులు ఆరుతాడి పంటలు వేసుకునేలా అవగాహన కల్పించాలి.

జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్. ఎల్ నినో దృష్ట్యా తాగునీటికి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ,అలాగే రైతులు ఆరు తడి పంటలు వేసుకునేలా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు.బుధవారం ఆయన నల్గొండ జిల్లా, దేవరకొండ డివిజన్, చందంపేట ఎంపీడీవో కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో వివిధ అంశాలపై సమీక్షించారు. ప్రస్తుతం వర్షాభావ పరిస్థితులు నెలకొన్న దృష్ట్యా భూగర్భ జలాలు పెరిగే అవకాశం లేదని,ఆర్డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ అధికారులు తాగునీటిని జాగ్రత్తగా పర్యవేక్షించాలని,సక్రమ నీటి సరఫరా తోపాటు, ప్రస్తుతం ఉన్న నీటిని పొదుపుగా వాడుకునేలా చూడాలని ఆదేశించారు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రైతులకు ఆరుతడి పంటల పై అవగాహన కల్పించాలని, కందులు, కూరగాయలు ,కీర దోస వంటి పంటలు సాగు చేసుకునేందుకు రైతులను ప్రోత్సహించాలన్నారు. ఎట్టి పరిస్థితిలో భూములు పడావుగా ఉంచవద్దని, ఆరుతడి పంటలు వేసుకునేందుకు ఎంత విత్తనం కావాలన్నా ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. రైతులు యూరియా తక్కువగా వాడేలా చూడాలని మండల వ్యవసాయ అధికారిని ఆదేశించారు. వి బి జి రామ్ జీ కింద గ్రామాల వారిగా అవసరమైన అన్ని పనులను చేపట్టాలని, జలసిరి కింద నీటి సంరక్షణ నిర్మాణాలు, కమ్యూనిటీ సోక్ పిట్స్ చేపట్టాలన్నారు. వి-బి జి రాం -జీ కింద అన్ని గ్రామపంచాయతీలలో పనులు ఉండేలా చూడాలని చెప్పారు. ఊట కుంటలు, చెరువులలో పూడికతీత, గ్రామీణ ప్రాథమిక పాఠశాలల నిర్మాణం, అంగన్వాడీ నిర్మాణం, సోక్ పిట్లు, సోలార్ లైట్ల వంటి పనులకు అంచనాలు రూపొందించి మంజూరు ఇవ్వాలని ఆదేదించారు.ప్రతి గ్రామపంచాయతీలో అంచనాలు రూపొందించి ప్రతిపాదనలు పంపాలన్నారు . అమ్మ ఆదర్శ పాఠశాల పనులలో భాగంగా మండలంలో వివిధ గ్రామాలలో వివిధ కారణాలతో నిలిచిపోయిన పనులను పునరుద్ధరించాలని, అంగన్వాడీ పనులు, గ్రామ సమాఖ్య భవనాల నిర్మాణాలను చేపట్టి పూర్తి చేయాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా మండలంలో రెండవ విడత మంజూరైన ఇళ్ల నిర్మాణానికి గుడిసెల పరిశీలన కార్యక్రమాన్ని సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. మొదటి విడతలో నిర్మించుకున్న ఇళ్లకు సంబంధించి చెల్లింపులు ఆపవద్దని, అలాగే పెండింగ్లో ఉన్న పనులను కొనసాగించాలని అన్నారు. ప్రస్తుతం ముసురుతో కూడిన వర్షం పడుతున్నందున వనమహోత్సవం కింద మొక్కలు నాటాలని, ఈ అంశంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని ఎంపిడిఓ వెంకటేశ్వర్లు ను ఆదేశించారు. గువ్వలగుట్టలో బిఎస్ఎన్ఎల్ టవర్ ఏర్పాటుపై శ్రద్ధ తీసుకోవాలని ఆర్డిఓ పద్మ ప్రియను కలెక్టర్ ఆదేశించారు. దేవరకొండ ఆర్ డి ఓ బి పద్మప్రియ, తహసిల్దార్ సత్యనారాయణ, ఎంపీడీవో వెంకటేశ్వర్లు,వివిధ శాఖల మండల స్థాయి అధికారులు, తదితరులు ఈ సమావేశం లో పాల్గొన్నారు .

## వనపర్తిని పూరి గుడిసెలు లేని నియోజకవర్గంగా తీర్చిదిద్దాలి

ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ..

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనులను వేగవంతంగా? పూర్తి చేయాలి.

రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మేన్ శివసేనారెడ్డి .




వనపర్తి లోకల్ గైడ్ ప్రతినిధి జులై 29 : నియోజకవర్గంలోని పేద ప్రజలందరికీ ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా పక్కా ఇల్లు పూర్తయ్యేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేనారెడ్డి అన్నారు. వనపర్తి నియోజక వర్గంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం పురోగతిపై జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేనారెడ్డి లు మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గాన్ని పూర్తిగా గుడిసెలు లేని నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. పేద ప్రజలందరికీ ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పక్కా ఇల్లు అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని వారు సూచించారు. మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరై కూడా నిర్మాణ పనులు ప్రారంభించేందుకు ఆసక్తి చూపని లబ్ధిదారులను వెంటనే గుర్తించాలని అధికారులను ఆదేశించారు. అలాంటి వారి వివరాలను సేకరించి, నిజంగా ఇల్లు అవసరమైన అర్హులైన పేదలకు ఆ ఇళ్లను మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని వారు సూచించారు. అలాగే, ఇప్పటికే గుర్తించిన 287 గుడిసెలతో పాటు నియోజకవర్గంలోని అన్ని గుడిసెలను పూర్తిస్థాయిలో గుర్తించి జాబితాను సిద్ధం చేయాలని, ఈ ప్రక్రియతో పాటు పెండింగ్ అంశాలన్నింటినీ వారం రోజుల్లోపు పూర్తి చేయాలని స్పష్టమైన గడువు విధించారు. అదేవిధంగా, ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారులు పరిమితులకు లోబడే ఇంటి నిర్మాణం చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని వారు ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ నిర్దేశించిన లక్ష్యాలను గడువులోగా పూర్తి చేసేలా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ పెంచాలని, లబ్ధిదారులకు అవసరమైన సహకారం అందించి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో హౌసింగ్ పీడీ విటోబా, అసిస్టెంట్ ఇంజనీర్లు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గురు పూర్ణిమ వేడుకలు.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్.గురు పౌర్ణమి సందర్భంగా బుధవారం నల్గొండ పట్టణంలోని వీటి కాలనీలో నీ శ్రీదేవి భూదేవి సహిత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయములో ఆలయ కమిటీ సభ్యులు కాలనీవాసులు తో పాటు ప్రజలందరూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయి బాబాను దర్శించుకుని, వేద మంత్రోచ్ఛారణల మధ్య ఆశీర్వచనాలు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ నాగులపల్లి శ్యాంసుందర్ మాట్లాడుతూ గురు పౌర్ణమి భారతీయ సంస్కృతిలో గురువులకు అత్యున్నత స్థానం కల్పించే పవిత్రమైన పర్వదినం అని అన్నారు. షిరిడి సాయిబాబా బోధించిన మానవత్వం సేవాభావం సత్యం సహనం వంటి విలువలు ప్రతి ఒక్కరు జీవితంలో ఆచరించాలని ఆయన కోరారు. సమాజంలో ప్రేమ సోదర భావం సేవాస్ఫూర్తి మరింత పెంచాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. న్యూ వీటి కాలనీలోని శ్రీదేవి భూదేవి సహిత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో తెల్లవారుజామునే కాకడ హారతి అనంతరం దత్త స్వామి సాయిబాబా నూతన వస్త్ర అలంకరణ, పుష్పాలంకరణ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం శ్రీ గురు చరిత్ర ఆకాండ పారాయణం, శ్రీ వ్యాసమహర్షి పూజ నిర్వహించారు. మధ్యాహ్నం హారతి అనంతరం ప్రసాద వితరణ సాయంకాలం హారతి స్వామి ,వారి పల్లకి సేవ మహోత్సవాలు తేజ్ హారతి అనంతరం ప్రసాద్ వితరణ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గౌను గోపాలకృష్ణమూర్తి పెండెల నాగేశ్వరరావు చల్లాలింగారెడ్డి రావుల శ్రీనివాసరెడ్డి శ్రీపాద కృష్ణమాచారి మా రెడ్డి శ్రీనివాసరెడ్డి లకుమారపు శ్రీనివాస్ శ్రీపాద జ్యోతి రేవుల రేణుక తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో గ్రామ ప్రజలకు ముందస్తు హెచ్చరిక, తాగునీరు మరియు విద్యుత్ భద్రతా జాగ్రత్తలు తీసుకోవాలి.. -సర్పంచ్ కాకులమర్రి శ్రీలత లక్ష్మణ్ బాబు.



ఏటూరునాగారం, లోకల్ గైడ్ :- ఏటూరు నాగారం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కాకులమర్రి శ్రీలత లక్ష్మణ్ బాబు గ్రామ ప్రజలకు ఒక మీడియా సమావేశం లో సర్పంచ్ శ్రీలత మాట్లాడుతూ ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రజలు వివిధ రకాల రోగాల బారిన పడకుండా ఉండడం కోసం అందరూ తీవ్ర అప్రమత్తంగా ఉండాలని కోరుతు వర్షాల వల్ల తాగునీరు కలుషితమై రోగాలు వచ్చే అవకాశాలు ఉన్నందువలన, మిషన్ భగీరథ నీటితో సహా ప్రతి ఒక్కరూ నీటిని బాగా కాచి చల్లార్చిన వేడి నీటిని మాత్రమే తాగవలసిందిగా విజ్ఞప్తి చేయడం జరిగింది.అలాగే, భారీ వర్షాల నేపథ్యంలో తడిసిన విద్యుత్ స్తంభాలు, వైర్లు మరియు ఇతర పరికరాల పట్ల ప్రజలు తగు వర్షపు జాగ్రత్తలు తీసుకోవాలని కోరుతున్నాము. ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించి గ్రామపంచాయతీ యంత్రాంగానికి సహకరించాల్సిందిగా కోరుతున్నామని .సర్పంచ్ కాకులమర్రి శ్రీలత లక్ష్మణ్ బాబు సర్పంచ్, ఏటూరు నాగారం మేజర్ గ్రామపంచాయతీ ప్రజకు విజ్ఞప్తి చేయడం జరిగింది.

## అనందం వ్యక్తం చేసిన అన్నదాత భీమా స్టేజి--2 నుంచి సాగునీటి విడుదల.

92 వేల ఎకరాలకు అందనున్న సాగు నీరు..

కాంగ్రెస్ ప్రభుత్వమే రైతులకు నిజమైన భరోసా. వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ..



వనపర్తి లోకల్ గైడ్ ప్రతినిధి జులై 29 : ఎల్ నినోవా కారణంగా వర్షభావ పరిస్థితులు నెలకొంటున్న తరణంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు భీమా స్టేజీ -- 2 నుంచి వ్యవసాయ రంగానికి సాగునీరు విడుదల చేయడంతో అన్నదాతలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. బుదవారం ఎమ్మెల్యేలు తూడి మేఘారెడ్డి , మధుసూదన్ రెడ్డి , జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ శివసేన రెడ్డి లు భీమా స్టేజి--2 నుంచి దిగువ ప్రాంతాలకు సాగునీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భీమా స్టేజి--2 ద్వారా సుమారు 92 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందనున్నదన్నారు .ఎల్నినో ప్రభావంతో రాష్ట్రంలో ఆశించిన స్థాయిలో వర్షపాతం నమోదు కాకపోయినా, రైతులు ఇబ్బందులు పడకుండా ముందస్తు చర్యల్లో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం సాగునీటిని విడుదల చేసిందన్నారు.రైతుల పొలాలు పచ్చగా ఉండాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ సంకల్పమని, అవసరమైన మేరకు నీటి సరఫరా నిరంతరం కొనసాగుతుందని వారు స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని అత్యున్నత ప్రాధాన్యతగా తీసుకుని పనిచేస్తోందన్నారు. రైతులకు సాగునీరు, పెట్టుబడి సహాయం, రుణమాఫీ, వ్యవసాయానికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన వంటి అంశాల్లో ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోంద న్నారు. నేడు భీమా స్టేజి--2 ద్వారా రైతులకు అందుతున్న సాగునీరు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిన సాగునీటి ప్రాజెక్టుల ఫలితమే అని గుర్తు చేశారు.దూరదృష్టితో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిన ప్రాజెక్టుల వల్లే నేటికీ లక్షలాది ఎకరాలకు సాగునీరు అందుతోందని, రైతుల జీవితాల్లో వెలుగులు నింపిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఒక్క కొత్త సాగునీటి ప్రాజెక్టును కూడా నిర్మించని నాయకులు నేడు సాగునీటి గురించి మాట్లాడడం విడ్డూరంగా, హాస్యాస్పదంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిన ప్రాజెక్టుల ద్వారానే నీళ్లు విడుదలవుతుంటే, వాటి ఘనతను తమ ఖాతాలో వేసుకునే ప్రయత్నం చేయడం ప్రజలను మోసం చేయడమేనన్నారు. రైతుల కోసం శాశ్వత ఆలోచన, అభివృద్ధి దృష్టి, కార్యాచరణ కాంగ్రెస్ ప్రభుత్వానికే ఉందని, బీఆర్ఎస్ పాలనలో ప్రచారం ఎక్కువ, పని తక్కువగా సాగిందని వారు విమర్శించారు. దకానీ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం మాటలు కాదు, చేతల్లో చూపిస్తూ రైతుల కోసం నిరంతరం పనిచేస్తోందన్నారు. రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని, సాగునీటి విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఇవ్వబోమని, ప్రతి ఎకరాకు నీరు అందేలా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని వారు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఏదుల మండలానికిద నూతన తహసీల్దార్ కార్యాలయ భవనం మంజూరు..

--- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ...




వనపర్తి లోకల్ గైడ్ ప్రతినిధి జులై 29 :వనపర్తి నియోజకవర్గ లోని ఏదుల మండల తహసీల్దార్ కార్యాలయం కు భవనం నిర్మించుటకు నిధులు మంజూరు చేయడం జరిగిందని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి బుదవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏదుల మండలం ఏర్పడిన నాటి నుంచి శిథిలావస్థలో ఉన్న అద్దె భవనంలో తహసీల్దార్ కార్యాలయం కొనసాగింద ఆయన తెలిపారు. తహసిల్దార్ కార్యాలయల కొత్త భవనాల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం పరిపాలనా అనుమతి మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని ఆయన వెల్లడించా రు. ఈ మేరకు ఏదుల మండల తహసీల్దార్ కార్యాలయ నూతన భవన నిర్మాణానికి రూ. 2. 25 కోట్లు మంజూరు చేస్తూ ప్రభుత్వం జీ ఓ ఆర్ టీ నెంబర్ 428 ప్రకారం ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఏదుల మండల ప్రజలకు మెరుగైన రెవెన్యూ సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం హర్షణీయమన్నారు.ఈ నూతన భవనం నిర్మాణంతో ప్రజలకు ఒకే చోట మెరుగైన ప్రభుత్వ సేవలు అందుబాటులోకి రానున్నాయన్నారు. ఈ అభివృద్ధి పనులకు సహకరించిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి , రెవెన్యూ శాఖ మంత్రి కి ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## -మూడు రోజుల బారి వర్షం, ప్రజలు అధికారులు అప్రమత్తంగా ఉండాలి..

-జిల్లా కలెక్టర్ భోర్ఘడే హేమంత్ సహదేవరావు..



వాజేడు, (లోకల్ గైడ్ తెలంగాణ ) :- మరో మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ బోర్ఘడే హేమంత్ సహదేవరావు సూచించారు. బుధవారం వాజేడు మండలం చీకుపల్లి--పెద్దగొల్లగూడెం గ్రామాల మధ్య ఇసుకవాగుపై నిర్మాణంలో ఉన్న వంతెన వద్ద ఏర్పాటు చేసిన డైవర్షన్ రోడ్డును ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రత్యామ్నాయ రహదారిని అత్యవసరంగా పునరుద్ధరించి రాకపోకలు పునఃప్రారంభించేలా తక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం రాత్రి కురిసిన భారీ వర్షాలకు ఇసుకవాగులో వరద ప్రవాహం పెరగడంతో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన డైవర్షన్ రోడ్డు దెబ్బతింది. దీంతో తెలంగాణ--ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలను అనుసంధానించే జాతీయ రహదారి--163పై వాహనాల రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేశారు. వరద ఉధృతి తగ్గిన వెంటనే ప్రత్యామ్నాయ మార్గాన్ని పునరుద్ధరించి ట్రాఫిక్‌ను పునఃప్రారంభించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని



శాఖలు సమన్వయంతో పనిచేయాలని, ప్రమాదాలు జరగకుండా పోలీసు, రెవెన్యూ, పంచాయతీరాజ్ శాఖలు నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. ప్రస్తుతం వరద ఉధృతి ఎక్కువగా ఉండటంతో పైపులు దెబ్బతినకుండా డైవర్షన్ రోడ్డుకు ఇరువైపులా కాల్వలు తవ్వి నీటిని మళ్లిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ పరిశీలనలో జిల్లా ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్ కేకన్, ఐటిడిఏ పీఓ లెనిన్ వత్సల్ టోప్పో, ఏటూరునాగారం ఏఎస్పీ మనన్ భట్, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో కొండా కృపాకర్ తదితరులు పాల్గొన్నారు.

## బిర్రం వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో..

వినాయకపురంలో ఘనంగా మెగా స్వచ్ఛంద రక్తదాన శిబిరం

60 మంది యువతీ యువకులు స్వచ్ఛందంగా రక్తదానం




లోకల్ గైడ్ : అశ్వారావుపేటఆపదలో ఉన్న ఒక ప్రాణాన్ని నిలబెట్టడం కంటే మించిన సేవ మరొకటి లేదని వినాయకపురం యువత నిరూపించింది. గురుపౌర్ణమి పవిత్ర పర్వదినాన్ని పురస్కరించుకుని గ్రామంలో సేవా స్ఫూర్తి విరబూసింది. మానవ సేవే మాధవ సేవ అనే దివ్య సందేశంతో స్థానిక ఉమా చంద్ర ఫంక్షన్ హాల్ వేదికగా నిర్వహించిన మెగా స్వచ్ఛంద రక్తదాన శిబిరం ఘనవిజయ సాధించి, గ్రామానికే ఆదర్శంగా నిలిచింది. ? స్థానిక సీనియర్ రాజకీయ నాయకులు బిర్రం వెంకటేశ్వరావు నేతృత్వంలో నిర్వహించిన ఈ రక్తదాన యజ్ఞంలో వినాయకపురం గ్రామానికి చెందిన 60 మంది యువకులు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలిచారు. పవిత్రమైన గురుపౌర్ణమి రోజున తమ రక్తాన్ని ఇతరుల ప్రాణరక్షణ కోసం ధారపోసి నిజమైన ఆధ్యాత్మికతకు అర్థం చెప్పారని స్థానికులు కొనియాడారు.వైద్య బృందం పర్యవేక్షణలో సురక్షితంగాఅశ్వారావుపేట, భద్రాచలం ఏరియా హాస్పిటల్స్ నుంచి విచ్చేసిన నిపుణులైన వైద్యులు, సిబ్బంది ఆధ్వర్యంలో ఈ శిబిరం సాగింది. డాక్టర్ మౌనిక (ఎంఎస్-ఓబీజీ, ఆర్ఎంఓ), డాక్టర్ గోపాలకృష్ణ (ఎంబీబీఎస్) నేతృత్వంలో ల్యాబ్ టెక్నీషియన్లు, పారామెడికల్ సిబ్బంది రక్తదాతలకు అవసరమైన హిమోగ్లోబిన్, బిపి పరీక్షలు నిర్వహించి, సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్న వారి నుంచి మాత్రమే రక్తాన్ని సేకరించారు. సమర్థవంతంగా సేవలు అందించిన వైద్య బృందాన్ని గ్రామస్తులు కొనియాడారు.రక్తదానం జీవనదానం అత్యవసర పరిస్థితుల్లో చికిత్స పొందుతున్న బాధితులకు, గర్భిణీలకు, శస్త్రచికిత్స రోగులకు యువత ఇచ్చిన ఈ రక్తం పునర్జన్మను ఇస్తుందని, ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా రక్తదానం చేయాలని సూచించారు.భక్తిశ్రద్ధలతో అన్నసమారాధనరక్తదాన శిబిరం అనంతరం గ్రామంలో ఘనంగా అన్న సమారాధన నిర్వహించారు. గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని సాయిబాబా ఆశీస్సులు పొంది అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ?ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొవ్వశి రాజు, ముఖ్య నాయకులు ఉప్పల ప్రసాద్, ఉప్పల మురళి, లోకం సాంబశివరావు, మారుతి లక్ష్మణరావు, ఉప్పల నాగమహేశ్వరరావు, బిర్రం రాజేష్, బిర్రం ఉదయ్ కుమార్, లోకం అశ్విని, ఉప్పల సుదర్శన్‌రావులతో పాటు గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు విశేష సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ?కార్యక్రమ ముగింపులో, సేవా యజ్ఞాన్ని జయప్రదం చేసిన వైద్య బృందానికి, రక్తదాతలకు మరియు సహకరించిన ప్రతీ ఒక్కరికీ నిర్వాహకులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. వినాయకపురంలో చోటుచేసుకున్న ఈ ఉత్సాహం, సేవా దృక్పథం చుట్టుపక్కల గ్రామాలకు ఎంతో స్ఫూర్తిదాయకంగా నిలిచింది.

## పేట ప్రభుత్వ ఆసుపత్రిలో రెండు క్లిష్టమైన శస్త్రచికిత్స లు విజయవంతం



నారాయణపేట జూలై 29:నారాయణపేట ప్రభుత్వ ఆసుపత్రిలో మెడలో సిస్టిక్ హైగ్రోమాతో బాధపడుతు న్న హనుమంతు(33 )కు, అలాగే లాలాజల గ్రంథి కణితితో బాధపడుతున్న పాపమ్మ (60)కు వైద్యులు విజయవంతంగా శస్త్రచి కిత్సలు నిర్వహించారు.ప్రభుత్వ వైద్య కళాశాల, నారాయణపేట ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సంపత్ కుమార్ సింగ్ మార్గదర్శకత్వంలో, హైదరాబాద్ నుండి వచ్చిన హెడ్ అండ్ నెక్ క్యాన్సర్ స్పెషలిస్ట్ డాక్టర్ అచ్యుత్ సహకారంతో, చెవి, ముక్కు, గొంతు విభాగ నిపుణులు డాక్టర్ వి. దీపిన్ కుమార్, డాక్టర్ సి. అమృత్ జనరల్ సర్జరీ విభాగానికి చెందిన డాక్టర్ మురళీకృష్ణ ఆధ్వర్యంలో వైద్య బృందం ఈ క్లిష్టమైన శస్త్రచికిత్స లను విజయవంతంగా నిర్వహించింది.వైద్యుల నైపుణ్యం, సమిష్టి కృషి నారాయణపేట ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటు లో ఉన్న మెరుగైన వైద్య సదుపాయాల సహకారం తో రెండు శస్త్రచికిత్సలు విజయవంతంగా పూర్త య్యాయి.ప్రస్తుతం హను మంతు, పాపమ్మల ఆరోగ్య పరిస్థితులు నిలకడగా ఉన్నాయని వైద్యులు తెలిపారు.నారాయణపేట ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు నాణ్యమైన, ఆధు నిక వైద్య సేవలు అందుబా టులో ఉన్నాయని, ఇలాం టి క్లిష్టమైన శస్త్రచికిత్సల ను కూడా విజయవంతంగా నిర్వహిస్తున్నామని వైద్య బృందం పేర్కొంది.ఈ విజయవంతమైన శస్త్రచి కిత్సల్లో పాల్గొన్న వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, ఇతర ఆసుపత్రి సిబ్బందిని ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సంపత్ కుమార్ సింగ్ అభినందించారు.

## అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే కు అరుదైన గౌరవం శాసనసభ 'హామీల అమలు కమిటీ' సభ్యుడిగా ఎన్నిక

గిరిజనాభ్యుదయమే ధ్యేయం ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటా : ఎమ్మెల్యే



అశ్వారావుపేట : లోకల్ గైడ్ :ప్రజా సమస్యల పరిష్కారం, నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్న అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణకు అరుదైన గౌరవం దక్కింది. తెలంగాణ శాసనసభలో అత్యంత కీలకమైన ప్రభుత్వ హామీల అమలు కమిటీ సభ్యుడిగా ఆయన నియమితులయ్యారు.మంగళవారం హైదరాబాద్‌లోని శాసనసభ స్పీకర్ ఛాంబర్‌లో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సమక్షంలో జరిగిన వివిధ కీలక కమిటీల తొలి సమావేశానికి ఎమ్మెల్యే జారె ఆదినారాయణ హాజరై, కమిటీ కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొన్నారు. ?ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ ప్రభుత్వం శాసనసభ వేదికగా ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ సకాలంలో అమలయ్యేలా చూడటంలో నా వంతు బాధ్యతను సమర్థంగా నిర్వహిస్తానని, గిరిజనులు, గ్రామీణ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న సున్నితమైన సమస్యలను నేరుగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వాటికి శాశ్వత పరిష్కారం చూపేందుకు ఈ కమిటీ వేదికగా నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు. ప్రజా సేవ అభివృద్ధే మా లక్ష్యం అంటూ అశ్వారావుపేట సమగ్ర ప్రగతికి ఎల్లవేళలా కట్టుబడి ఉంటానని స్పష్టం చేశారు.అధిష్టానానికి, రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలుగిరిజన శాసనసభ్యుడైన తనకు ఇంతటి బాధ్యతాయుతమైన కమిటీలో అవకాశం కల్పించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి, రాష్ట్ర నాయకత్వానికి ఆయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.నియోజకవర్గంలో హర్షాతిరేకాలుసామాన్య గిరిజన నేతగా ప్రజల మధ్య ఉంటూ వారి కష్టసుఖాల్లో పాలుపంచుకునే జారె ఆదినారాయణ కు శాసనసభా స్థాయి కమిటీలో ప్రాతినిధ్యం లభించడం పట్ల అశ్వారావుపేట నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గిరిజన సంఘాల నాయకులు తీవ్ర ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఆదినారాయణ గారి నాయకత్వంలో నియోజకవర్గం ప్రగతి పథంలో మరింత వేగంగా దూసుకుపోతుందని విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రజా సంక్షేమంలో రాజీలేదు... సమస్య ఏదైనా పరిష్కారమే!

మాదారం సర్పంచ్ అజ్మీరా ఉమా నరేష్ సేవా దృక్పథానికి ప్రజల ప్రశంసలు

దాతల సహకారంతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రూ.20 వేల విలువైన ఫ్రిడ్జ్ ఏర్పాటు -- అత్యవసర వ్యాక్సిన్లకు ఇక శాశ్వత నిల్వ సౌకర్యం



ఖమ్మం జిల్లా, కారేపల్లి (సింగరేణి ) :లోకల్ గైడ్, జూలై 29 : ప్రజల ఆరోగ్యం, గ్రామాభివృద్ధి విషయంలో ఎలాంటి రాజీ పడకుండా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్న మాదారం గ్రామ సర్పంచ్ అజ్మీరా ఉమా నరేష్ మరో ప్రజాహిత కార్యక్రమంతో ఆదర్శంగా నిలిచారు. గ్రామ ప్రజలు



అత్యవసర వైద్య సేవల విషయంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించి, దాతల సహకారంతో మాదారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రూ. 20 వేల విలువైన ఫ్రిడ్జ్‌ను ఏర్పాటు చేయించారు. ఇప్పటివరకు ఫ్రిడ్జ్ సౌకర్యం లేక కుక్క కాటు, పాము కాటు, తేలు కాటు వంటి అత్యవసర పరిస్థితుల్లో అవసరమైన వ్యాక్సిన్లను నిల్వ ఉంచడం సాధ్యపడక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారు. ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలనే లక్ష్యంతో సర్పంచ్ ఉమా నరేష్ చొరవ తీసుకుని, సామాజిక సేవా దృక్పథం కలిగిన దాత కిలారీ వెంకటేశ్వరరావు దంపతుల సహకారంతో ఫ్రిడ్జ్‌ను ఆసుపత్రికి అందించారు. ఫ్రిడ్జ్ అందజేత సందర్భంగా ఆసుపత్రి సిబ్బంది సర్పంచ్ ఉమా నరేష్‌తో పాటు దాతలను ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఇకపై అన్ని రకాల అత్యవసర వ్యాక్సిన్లు సురక్షితంగా నిల్వ ఉండటంతో గ్రామ ప్రజలకు సకాలంలో వైద్య సేవలు అందనున్నాయని వైద్య సిబ్బంది వెల్లడించారు. గ్రామ పెద్దలు, రైతులు, గర్భిణీలు, యువత సర్పంచ్ ఉమా నరేష్ సేవా తపనను కొనియాడుతూ, ప్రజల అవసరాలను గుర్తించి వెంటనే స్పందించే నాయకత్వం గ్రామానికి వరమని అభినందించారు. - రూ. 20 వేల విలువైన ఫ్రిడ్జ్‌ను దాతల సహకారంతో ఏర్పాటు- కుక్క, పాము, తేలు కాటు వ్యాక్సిన్లకు నిల్వ సౌకర్యం- ప్రజా ఆరోగ్య రక్షణకు సర్పంచ్ ఉమా నరేష్ మరో ముందడుగు- గ్రామాభివృద్ధిలో దాతల భాగస్వామ్యానికి పిలుపుఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి విజయ్, ఏఎన్ఎంలు పుష్ప, చందన, దాత కిలారీ వెంకటేశ్వర్లు, కాసాని లక్ష్మీనారాయణ, వార్డు సభ్యులు అజ్మీర శారద, అజ్మీర రజిని, భారతి, ఆసుపత్రి సిబ్బంది, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# రవీంద్రభారతిలో కళల కాంతుల వెల్లువ..కళారాధన ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన"గురు పూజోత్సవం--2026

నృత్య కళాకారుల అద్భుత ప్రదర్శనలు.. వివిధ డాన్స్ అకాడమీలకు పురస్కారాలు, పాల్గొన్న ప్రతి కళాకారుడికి ప్రశంసాపత్రాలు

పట్లూరి జయంతి ఎం.ఏ (కూచిపూడి) ఫౌండర్ ఆఫ్ కళారాధన కూచిపూడి డాన్స్ అకాడమీ వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు




కుత్బుల్లాపూర్ జులై 29 (లోకల్ గైడ్ ప్రతినిధి)భారతీయ గురు-శిష్య సంప్రదాయానికి ప్రతీకగా కళారాధన కూచిపూడి డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని రవీంద్రభారతి మెయిన్ హాల్ వేదికగా నిర్వహించిన గురు పూజోత్సవం--2026 అత్యంత వైభవంగా, కళాత్మకంగా ముగిసింది. రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి వచ్చిన అనేక నృత్య అకాడమీలు, వందలాది మంది నృత్య కళాకారులు పాల్గొని తమ అద్భుతమైన ప్రదర్శనలతోప్రేక్షకులనుమంత్రముగ్ధులను చేశారు. ఉదయం ప్రారంభమైన ఈ సాంస్కృతిక మహోత్సవం రాత్రి వరకు కళాభిమానులను అలరించింది. భరతనాట్యం, కూచిపూడి తదితర శాస్త్రీయ నృత్య రూపాలతో పాటు గురు-శిష్య పరంపర గొప్పతనాన్ని చాటిచెప్పే ప్రత్యేక నృత్య ప్రదర్శనలు విశేష ఆకర్షణగా నిలిచాయి. ప్రతి ప్రదర్శనకు ప్రేక్షకుల నుంచి ఘనమైన చప్పట్లు, ప్రశంసలు లభించాయి. ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రభుత్వ సాంస్కృతిక శాఖ డైరెక్టర్ డా. ఏనుగు నరసింహారెడ్డి, ప్రముఖ పారిశ్రామికవేత్త శ్రీకాంత్ కొడాలి అభినయ సత్యభామ ఆచార్య శ్రీ కలాకృష్ణతో పాటు పలువురు సాంస్కృతిక ప్రముఖులు, నృత్య గురువులు, సంగీత విద్వాంసులు, కళాభిమానులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న వివిధ డాన్స్ అకాడమీలకు ప్రత్యేక అవార్డులు ప్రదానం చేయగా, ప్రతి కళాకారుడికి పాల్గొన్నందుకు గుర్తింపుగా సర్టిఫికెట్లు అందజేశారు. నృత్య గురువులను ఘనంగా సత్కరించి వారి కళాసేవను కొనియాడారు. ఈ సందర్భంగా కళారాధన కూచిపూడి డాన్స్ అకాడమీ వ్యవస్థాపకురాలు పట్లూరి జయంతి మాట్లాడుతూ, భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు చేరవేయాలనే సంకల్పంతో గురు పూజోత్సవాన్ని నిర్వహించామని తెలిపారు. రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన అన్ని నృత్య అకాడమీలు, గురువులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, అతిథులు అందించిన సహకారం వల్లే ఈ కార్యక్రమం ఘనవిజయం సాధించిందని ఆమె పేర్కొన్నారు. గురు-శిష్య బంధానికి అద్దం పట్టిన ఈ మహోత్సవం కళాభిమానుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయే సాంస్కృతిక వేడుకగా నిలిచిందని పాల్గొన్న ప్రముఖులు అభిప్రాయపడ్డారు. రానున్న సంవత్సరాల్లో మరింత వైభవంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించి భారతీయ శాస్త్రీయ నృత్య కళలకు విశిష్ట వేదికగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని నిర్వాహకులు తెలిపారు.

# విద్యార్థులకు హాస్టల్ లో మెరుగైన వసతులు కల్పించాలి

హాస్టళ్లలో పరిశుభ్రత, భోజనం, భద్రతపై రాజీ ఉండొద్దు: జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి



హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూలై29(లోకల్ గైడ్ న్యూస్):టీవీ టవర్ కాలనీలోని ఎస్సీ బాలుర జూనియర్ కళాశాల వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్. హనుమకొండ,విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో చదువుకునేలా హాస్టళ్లలో నాణ్యమైన వసతులు, పరిశుభ్రమైన వాతావరణం, పౌష్టికాహారం అందుబాటులో ఉండేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి ఆదేశించారు. బుధవారం రోజున హనుమకొండ 100 ఫీట్ల రోడ్డు సమీపంలోని టీవీ టవర్ కాలనీలో ఉన్న షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలోని బాలుర జూనియర్ కళాశాల వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్టల్ ప్రాంగణం, విద్యార్థులు నివసిస్తున్న గదులు, వంటగది, భోజనశాలను పరిశీలించారు. విద్యార్థుల కోసం సిద్ధం చేసిన భోజన పదార్థాల నాణ్యత, నిత్యావసర సరుకుల నిల్వలను పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం హాస్టల్‌లోని మొదటి, రెండో అంతస్తుల్లో ఉన్న విద్యార్థులతో కలెక్టర్ నేరుగా మాట్లాడారు. వారు ఏ కళాశాలల్లో చదువుతున్నారో, కళాశాలకు ఎలా వెళ్తున్నారో, హాస్టల్‌లో భోజనం, తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం, ఇతర సౌకర్యాలు ఎలా ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. హాస్టల్ వార్డెన్ అందుబాటులో ఉంటున్నారా, ఏవైనా సమస్యలు ఉన్నాయా అని విద్యార్థులను ప్రశ్నించారు. ఆకస్మిక తనిఖీ సమయంలో హాస్టల్ వార్డెన్ అందుబాటులో లేకపోవడంపై కలెక్టర్ ఆరా తీసి, విధుల్లో నిర్లక్ష్యానికి తావులేకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, హాస్టల్‌లోని గదులు, ప్రాంగణం ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు నాణ్యమైన భోజనం, సురక్షితమైన వాతావరణం కల్పించడం అధికారులు, సిబ్బంది బాధ్యత అని అన్నారు. విద్యార్థులు లక్ష్యంతో చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. ఈ తనిఖీలో హనుమకొండ తహసీల్దార్ రవీందర్ రెడ్డి, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ సీఎంహెచ్‌వో డాక్టర్ రాజారెడ్డి, సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఫోర్త్ సిటీలో రంగారెడ్డి జిల్లా జర్నలిస్టులకు ప్రాధాన్యత కల్పించాలి....

జిల్లా కలెక్టర్‌కు తెలంగాణ జర్నలిస్టుల సంఘం వినతి



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టనున్న ఫోర్త్ సిటీ ప్రాజెక్టులో రంగారెడ్డి జిల్లా జర్నలిస్టులకు నివాస గృహాలు, నివాస స్థలాల కేటాయింపులో ప్రాధాన్యం కల్పించాలని, ముఖ్యంగా తెలంగాణ జర్నలిస్ట్స్ సోసైటీ (టీజేఎస్) సభ్యులకు తొలి ప్రాధాన్యం ఇవ్వాలని తెలంగాణ జర్నలిస్ట్స్ అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా కమిటీ జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డిని కోరింది. బుధవారం జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. సమాజానికి సమాచారాన్ని చేరవేయడంలో, ప్రజల్లో చైతన్యం కల్పించడంలో, ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేయడంలో జర్నలిస్టులు విశేష సేవలందిస్తున్నందున ఫోర్త్ సిటీ ప్రాజెక్టులో వారికి ప్రత్యేక ప్రాధాన్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా, తెలంగాణ జర్నలిస్ట్స్ అసోసియేషన్ సభ్యులకు గృహాలు, నివాస స్థలాల కేటాయింపులో తొలి ప్రాధాన్యం కల్పిస్తూ ప్రత్యేకంగా పరిగణించాలని కలెక్టర్‌ను కోరారు. జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్లో భాగంగా ఈ విజ్ఞప్తిని సానుకూలంగా పరిశీలించి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యుడు, తెలంగాణ జర్నలిస్ట్స్ అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ సయ్యద్ ఇక్రాముల్లా హుస్సైనీ మాట్లాడుతూ, ఫోర్త్ సిటీ వంటి ప్రతిష్మాత్మక ప్రాజెక్టులో జర్నలిస్టులకు ప్రత్యేక కోటా కేటాయించడంతో పాటు తెలంగాణ జర్నలిస్ట్స్ అసోసియేషన్ సభ్యులకు తొలి ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. వినతిపత్రం సమర్పించిన వారిలో కె. యువరాజ్, వసీ ఉర్ రహ్మాన్, కర్నాటి రవి, మొహమ్మద్ ఫారూఖ్ తదితర ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా పర్యటనకు విచ్చేసిన జమ్మూ కాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హాకు ఘన స్వాగతం

పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

ఎన్ఎస్‌పీ అతిథి గృహంలో పోలీస్ గౌరవ వందనం స్వీకరించిన లెఫ్టినెంట్ గవర్నర్



ఖమ్మం, జూలై - 29లోకల్ గైడ్:జమ్మూ కాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా బుధవారం ఖమ్మం జిల్లా పర్యటనకు విచ్చేశారు. జిల్లా పర్యటన సందర్భంగా ఎన్ఎస్పీ అతిథి గృహానికి చేరుకున్న లెఫ్టినెంట్ గవర్నర్‌కు జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ ఘనంగా స్వాగతం పలికారు. పుష్ప గుచ్ఛం అందించి మర్యాదపూర్వకంగా ఆహ్వానించిన కలెక్టర్, అధికారుల తరపున శుభాకాంక్షలు తెలియజేశారు. ఎన్ఎస్పీ అతిథి గృహం ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పోలీస్ అధికారుల గౌరవ వందనాన్ని లెఫ్టినెంట్ గవర్నర్ స్వీకరించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ పారస్ కుమార్ లతో పాటు పలువురు జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రముఖులు లెఫ్టినెంట్ గవర్నర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం జిల్లా అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించిన లెఫ్టినెంట్ గవర్నర్‌కు జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ ఖమ్మం జిల్లా సమగ్ర అభివృద్ధిపై విస్తృతంగా వివరించారు. జిల్లాలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, వ్యవసాయ అభివృద్ధి, పారిశ్రామిక పురోగతి, సాగునీటి ప్రాజెక్టులు, విద్య, వైద్యం, మౌలిక సదుపాయాల విస్తరణ, గ్రామీణ, పట్టణాభివృద్ధి, పెట్టుబడుల ప్రోత్సాహం తదితర అంశాలపై వివరించారు. అదేవిధంగా జిల్లా భౌగోళిక స్వరూపం, సహజ వనరులు, సాంస్కృతిక వారసత్వం, పారిశ్రామిక అవకాశాలు, ప్రభుత్వ ప్రాధాన్యతా కార్యక్రమాల అమలు, ప్రజలకు అందిస్తున్న సేవలు, జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని కలెక్టర్ వివరించారు. జిల్లా సమగ్రాభివృద్ధి కోసం అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని తెలిపారు. ఖమ్మం జిల్లా పర్యటనలో భాగంగా లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా వివిధ కార్యక్రమాల్లో పాల్గొని, జిల్లా ప్రజల ఆతిథ్యానికి అభినందనలు తెలియజేసిన అనంతరం తన తదుపరి పర్యటన కార్యక్రమాలకు హైదరాబాదు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా యంత్రాంగానికి చెందిన పలువురు అధికారులు, పోలీసు అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, ప్రముఖులు పాల్గొన్నారు.

# వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పై చేస్తున్న ఆరోపణలు అవాస్తవం



హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూలై29(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ, బీఆర్ఎస్ మైనారిటీ నాయకులు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పై చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకులు పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం హనుమకొండ డీసీసీ భవన్‌లో కాంగ్రెస్ మైనారిటీ విభాగం ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ వక్ఫ్ బోర్డు మాజీ చైర్మన్ ఇస్మాయిల్ మాట్లాడుతూ, గతంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ముస్లిం మైనారిటీల సంక్షేమం కోసం చెప్పుకోదగ్గ చర్యలు చేపట్టలేదని విమర్శించారు. అధికారంలో ఉన్నప్పుడు ముస్లింల సమస్యలను పట్టించుకోని వారు, ఇప్పుడు రాజకీయ ప్రయోజనాల కోసం మైనారిటీల పేరును వినియోగిస్తున్నారని ఆరోపించారు. ప్రస్తుత ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ముస్లింల ఖబ్రస్తాన్ కోసం మూడు ఎకరాల భూమిని, క్రైస్తవుల శ్మశానవాటిక కోసం మరో మూడు ఎకరాల భూమిని కేటాయించారని తెలిపారు. కేవలం భూమి కేటాయించడమే కాకుండా, ఆ ప్రాంతాన్ని పూర్తిగా అభివృద్ధి చేసి రహదారి, ప్రహరీ గోడ, గేటు వంటి సౌకర్యాలతో అందజేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారని వెల్లడించారు. అలాగే ముస్లింలకు 12 శాతం రిజర్వేషన్ల పేరుతో బీఆర్ఎస్ ప్రభుత్వం హామీలు ఇచ్చినా అమలు చేయలేదని ఇస్మాయిల్ విమర్శించారు. ముస్లింల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని, మైనారిటీల అభివృద్ధికి ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. ఉద్యమకారిణి రహీమున్నిసా బేగం మాట్లాడుతూ, గత టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ముస్లింల అవసరాలను నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. షాదీఖానా కోసం భూమి కోరినప్పటికీ సరైన స్పందన లభించలేదని, గతంలో కేటాయించిన స్థలాన్ని కూడా రద్దు చేశారని అన్నారు. అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత షాదీఖానా నిర్మాణం కోసం భూమిని కేటాయించే ప్రక్రియకు శ్రీకారం చుట్టిందని తెలిపారు. మైనారిటీ నాయకులు మాట్లాడుతూ, సర్వే నంబర్ 579లో 25 గుంటల స్థలాన్ని షాదీఖానా కోసం కేటాయించిన సమయంలో, ఆ స్థలం అనుకూలంగా లేదని అప్పటి మైనారిటీ సంక్షేమ అధికారి మరో స్థలాన్ని కేటాయించాలని కోరడంతో జిల్లా కలెక్టర్ ఆ కేటాయింపును రద్దు చేశారని తెలిపారు. అనంతరం ఈ విషయం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి దృష్టికి రావడంతో వెంటనే స్పందించి, సంబంధిత అధికారులతో మాట్లాడి రద్దు చేసిన స్థలాన్ని తిరిగి పునరుద్ధరింపజేసి, దానికి సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వులు (జీఓ) జారీ చేయించారని వెల్లడించారు. ఈ మొత్తం ప్రక్రియలో ఎమ్మెల్యే మైనారిటీల ప్రయోజనాల పరిరక్షణకు ప్రత్యేక చొరవ చూపారని కాంగ్రెస్ మైనారిటీ నాయకులు పేర్కొన్నారు. బీఆర్ఎస్ మైనారిటీ నాయకులు చేస్తున్న ఆరోపణలు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నమని, వాస్తవానికి ముస్లిం మైనారిటీల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తీసుకుంటున్న చర్యలను ప్రజలు గమనిస్తున్నారని నాయకులు తెలిపారు. మైనారిటీల అభివృద్ధి, సంక్షేమం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని వారు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మాజీ కార్పొరేటర్ నసీం జ,డివిజన్ అధ్యక్షులు జాఫర్, నాయకులు గౌస్ పాషా,జుబేదా బేగం,ఆయేషా తదితరులు పాల్గొన్నారు.

# విపత్తుల సమయాలలో సమర్ధవంతంగా సేవలు అందించాలి

అదనపు కలెక్టర్ భుజంగరావు

'ఆపద మిత్ర' వాలంటీర్లకు కిట్లు పంపిణీ



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), జూలై 29 : విపత్తులు సంభవించిన సమయాల్లో ఆపద మిత్ర వాలంటీర్లు తక్షణమే స్పందిస్తూ సహాయక చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ వి.భుజంగరావు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ప్రధాన సమావేశ మందిరంలో బుధవారం ఆపద మిత్ర వాలంటీర్లకు కిట్లు పంపిణీ చేశారు. విపత్తుల సమయాలలో సహాయక చర్యలు చేపట్టేందుకు ఉపకరించే 14 రకాల వస్తువులతో కూడిన ఈ కిట్ ను ఎలా ఉపయోగించాలి అనే విషయాల గురించి ఎస్ డీ ఆర్ ఎఫ్ అధికారులు తెలియజేశారు. విపత్తులు సంభవించిన సమయాల్లో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, ఆస్తి, ప్రాణ నష్టాన్ని ఎలా నివారించాలి, అత్యవసర సమయాలలో ప్రాథమిక చికిత్స పద్ధతులు, సీ.పీ.ఆర్ చేసే విధానం, తదితర అంశాల గురించి వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అదనపు కలెక్టర్ భుజంగరావు మాట్లాడుతూ, విపత్తులను నిలువరించే శక్తి ఎవరికీ ఉండదని, అయితే ముందస్తు సన్నద్ధతతో ప్రాణ, ఆస్తి నష్టాల్ని చాలా వరకు నివారించవచ్చని అన్నారు. ఈ దిశగా క్షేత్రస్థాయిలో ఉండే ఆపద మిత్ర వాలంటీర్లు విపత్తుల సమయాలలో సమర్ధవంతంగా సేవలు అందించాలని సూచించారు. ఇప్పటికే వాలంటీర్లకు ప్రకృతి వైపరీత్యాల సమయాలలో ఎలా వ్యవహరించాలి అనే అంశాలపై నిపుణుల ద్వారా శిక్షణ అందించామని గుర్తు చేశారు. నేర్చుకున్న అంశాలను విస్మరించకుండా ఆపద సమయాలలో ప్రజలకు సహాయకారులుగా నిలవాలని ఉద్బోధించారు. అదే సమయంలో స్వీయ రక్షణకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని హితవు పలికారు. జిల్లా రెవెన్యూ అధికారి గీత మాట్లాడుతూ, ఆపద సమయాలలో ప్రజలకు సహాయపడే అవకాశం లభించడాన్ని అదృష్టంగా భావించాలని అన్నారు. ఆపద మిత్ర నోడల్ అధికారిగా వ్యవహరిస్తున్న జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారి సాయన్న మాట్లాడుతూ, ఆపద మిత్ర వాలంటీర్లకు ప్రభుత్వం ఉచిత శిక్షణ ఇవ్వడంతో పాటు గుర్తింపు కార్డులు, ఉపకరణాలతో కూడిన కిట్లు అందజేసిందని, బీమా సదుపాయం వర్తింపజేస్తుందని గుర్తు చేశారు. ఈ తోడ్పాటును సద్వినియోగం చేసుకుని సమర్ధవంతంగా సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ డీ-సెక్షన్ పర్యవేక్షకులు శ్రీనివాస్ రావు, ఆర్ఎస్ఐ శ్రీనివాస్, అగ్నిమాపక శాఖ, 7వ పోలీసు బెటాలియన్ అధికారులు, ఆపద మిత్ర వాలంటీర్లు పాల్గొన్నారు.

# వనం మహిళా సహకార సంఘం ఆధ్వర్యంలో, టైలరింగ్ అండ్ మగ్గం వర్క్స్ , ట్రైనింగ్

2వ. డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ రవి నాయక్...వెల్లడి



హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూలై29(లోకల్ గైడ్ న్యూస్):బుధవారం రోజున హనుమకొండ 2వ డివిజన్ గుండ్లసింగారం లో మూడు నెలల నుంచి వనం మహిళా సహకార సంఘం ఆధ్వర్యంలో, టైలరింగ్ అండ్ మగ్గం వర్క్స్, ట్రైనింగ్ ఇచ్చారు , మహిళలు అన్ని రంగాలలో ముందుండాలని వనం మహిళా సంఘం ఎవశీ ఒతీ నిర్మల తెలిపారు, అదే విధంగా 2వ డివిజన్ మాజీ తాజా కార్పొరేటర్ రవి నాయక్ మాట్లాడుతూ, మహిళా లు టైలరింగ్ చాలా అద్భుతంగా నేర్చుకున్నారు వారికి ప్రభుత్వం తరుపున కుట్టు మిషన్ లు ఎమ్మెల్యే తో మాట్లాడి ఇప్పిస్త అని తెలియచేయడం జరిగింది అన్నారు , అలాగే డివిజన్ అధ్యక్షులు పుట్ట తిరుపతి మాట్లాడుతూ, మా సాకారం తప్పకుండా మా ఊరి మహిళలకు తోడ్పడును అందస్తామని చెప్పడం జరిగింది అన్నారు, అలాగే సంస్థ కోఆర్డినేటర్ కుమ్మరి రవికుమార్ మాట్లాడుతూ సంస్థలో జరుగుతున్న అబివృద్ధి, ఇప్పటి వరకు మా సంస్థ నుంచి 2000మంది మహిళలకి శిక్షణ ఇచ్చి, వారిని అభివృధి పథంలో తోడ్పాటును అందిస్తున్నాం, అని మానవ అక్రమ రవాణా గురించి, మహిళా సంఘాల గురించి, తెలియ చేసి వారికి 2వ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ లావుడియా రవి నాయక్ ,2డివిజన్ అధ్యక్షులు తిరుపతి దయాకర్ నిర్మల చేతుల మీదుగానే వారికి సర్టిఫికెట్ అందచేసి వారికి ఉపాధి కల్పించి అవకాశం, కల్పిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సబ్యులు, టైలరింగ్ టీచర్ భాగ్యలక్ష్మి పాల్గొనడం జరిగింది వారికి ధన్యవాదాలు తెలియజేశారు.

# శివన్నగూడెం రిజర్వాయర్లో ముంపు కు గురైన నర్సిరెడ్డి గూడెం బాధితులకు ప్రభుత్వం తరపున సహాయం అందించేందుకు చర్యలు తీసుకుంటాం.

జిల్లా కలెక్టర్ బి ..చంద్రశేఖర్.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్. శివన్న గూడెం రిజర్వాయర్ లో ముంపుకు గురైన నర్సిరెడ్డిగూడెం బాధితులకు ప్రభుత్వం తరపున సహాయం అందించేందుకు చర్యలు తీసుకొంటామని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు. బుధవారం అయన మర్రిగూడ మండలం, శివన్న గూడెం రిజర్వాయర్ లో ముంపునకు గురై శివన్న గూడెం రిజర్వాయర్ సమీపంలోని ముంపు బాధితులు స్వంతంగా నిర్మించుకున్న గృహాలను పరిశీలించారు. రిజర్వాయర్ ముంపుకు గురైన కుటుంబాలకు ప్రభుత్వం చింతపల్లి వద్ద ఇళ్ల స్థలాలు కేటాయించిన విషయం తెలిసిందే. అయితే 54 మంది ముంపు బాధితులు మాత్రం శివన్న గూడెం వద్ద ఒక ప్రైవేట్ వెంచర్ లో వారి సొంత నిధులతో ఇండ్లు నిర్మించుకొన్నారు. రిజర్వాయర్ ముంపుకు 287 కుటుంబాలు గురికాగా, అందులో 54 మంది స్వంత గృహాలు నిర్మించుకొన్నారని, అధికారులు కలెక్టర్ కు తెలిపారు. చింతపల్లి వద్ద ఇంకా 32 మందికి ప్రభుత్వ ప్లాట్స్ రావాల్సి ఉందని ,అయితే చింత పల్లి వద్ద కేటాయించిన ప్లాట్స్ కి నంబర్ల కేటాయింపు, స్థలాలను భౌతికంగా అప్పగించడంలో ఆలస్యం వల్ల ప్రైవేట్ వెంచర్ లో గృహాలు నిర్మించుకున్నామని ,అందువల్ల తమకు ఇందిరమ్మ గృహాలకు ఇచ్చే మొత్తం 5 లక్షల రూపాయలను ఇవ్వాలని, అలాగే ఆర్ అండ్ ఆర్ సమస్యలను తీర్చాలని,ప్లాట్స్ కు సంబంధించి కోర్టులో పెండింగ్ లో ఉన్న భూమి వివాదం తీర్చాలని, నిర్మించుకొన్న గృహ సముదాయంలో రోడ్లు, టాయిలెట్లతోపాటు, గ్రామానికి బస్సు సౌకర్యం,పబ్లిక్ టాయిలెట్, దేవాలయ నిర్మాణానికి స్థలం కేటాయించాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. ముంపు బాధితుల సమస్యలన్నీ విన్న తర్వాత జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శివన్నగూడెం రిజర్వాయర్ కింద భూములు కోల్పోయిన రైతులు ఇప్పటివరకు ఎంతవరకు చెల్లింపులు చేయడం జరిగిందో అలాగే ఇంకా ఎంత చెల్లించాల్సి ఉన్న వివరాలన్నీ తెలుసుకోవడం జరుగుతుందని, అలాగే ఇటీవలే వచ్చిన కోర్టు ఉత్తర్వుల ప్రకారం వివాదానికి సంబంధించిన భూమి విషయాన్ని 10, 15 రోజుల్లో అవార్డు పూర్తి చేసి తక్కిన వారికి ప్లాట్లు ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటామని ,అలాగే గ్రామస్తుల సమస్యలన్నింటినీ పరిష్కరించేందుకు ప్రయత్నిస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. దేవరకొండ ఆర్ డి ఓ శ్రీదేవి, శిక్షణ సహాయ కలెక్టర్ శ్రీకాంత్ రెడ్డి, గ్రామ సర్పంచ్ యాదగిరి, మండల అధికారులు, తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

## యువత రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలి

- కలెక్టర్ ప్రియాంక.



నారాయణపేట జూలై 29:యువత స్వచ్ఛందంగా రక్తదానం చేసి ప్రాణదాత లుగా నిలవాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక పిలుపు నిచ్చారు.గురు పౌర్ణిమ సందర్భంగా నారాయణ పేట జిల్లా కేంద్రంలోని షిరిడి సాయిబాబా మందిర ఆవరణలో స్నేహ మిత్ర మండలి ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన స్వచ్ఛంద రక్తదాన శిబిరా న్ని జిల్లా కలెక్టర్ ప్రారంభిం చారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రక్తదానం చేయడం ద్వారా అవస రమైన వారికి సకాలంలో రక్తం అందించడంతోపాటు, రక్తదాత ఆరోగ్యానికి కూడా ప్రయోజనం చేకూరుతుం దని తెలిపారు. ప్రతి సంవ త్సరం ఈ తరహా రక్తదాన శిబిరాలను నిర్వహిస్తూ సామాజిక సేవలో భాగస్వా ములవుతున్న స్నేహ మిత్ర మండలి నిర్వాహకులను ఆమె అభినందించారు.అనంతరం జిల్లా పోలీసు సూపరింటెండెంట్ డాక్టర్ వినీత్ శిబిరాన్ని సందర్శిం చి మాట్లాడారు. యువత స్వచ్ఛందంగా రక్తదానం చేయడం ద్వారా సమాజా నికి సేవ చేయడంతో పాటు ఆరోగ్యపరమైన ప్రయోజ నాలు కూడా పొందవచ్చని పేర్కొన్నారు. రక్తదాతలను, శిబిర నిర్వాహకులను ఈ సందర్భంగా అభినందిం చారు.ఈ సందర్భంగా స్నేహ మిత్ర మండలి సభ్యులు కలెక్టర్ ప్రియాంక, ఎస్పి వినీత్ ను శాలువాల తో సన్మానించారు.ఈ రక్తదాన శిబిరాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ మంజుల రెడ్డి, ఆర్డీఓ రమేష్ సందర్శించారు.

## కోటకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



నారాయణపేట జూలై 29:నారాయణపేట మండలం లోని కోటకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ప్రియాంక బుధవా రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మహిళా వార్డు, ప్రయోగ శాల, ఫార్మసీ, టీకాల నిల్వ గది, వ్యాక్సినేషన్ విభాగాలను పరిశీలించి అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు.ఆరోగ్య కేంద్రంలో ఎంఎల్‌హెచ్‌పీ విధుల్లో లేకపోవడాన్ని గమనించిన కలెక్టర్, సంబంధిత అధికారులను వివరణ కోరారు. నారాయణపేటలో జరుగుతున్న సమావేశానికి హాజరైనట్లు మెడికల్ ఆఫీసర్ తెలిపారు.మహిళా వార్డులో చికిత్స పొందుతున్న గర్భిణితో కలెక్టర్ మాట్లాడి, ఆమె ఆరోగ్య పరీక్షల నివేదికలను పరిశీలించారు. గర్భిణి రక్తహీనతతో బాధపడుతున్నట్లు గుర్తించిన కలెక్టర్, వెంటనే అప్పక్‌పల్లి ప్రభుత్వ జిల్లా ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్యం అందించాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్‌తో ఫోన్‌లో మాట్లాడి, గర్భిణికి అవసరమైన టీఫా స్కానింగ్ పరీక్షలు నిర్వహించి, నివేదికను మెడికల్ ఆఫీసర్ ద్వారా తనకు పంపించాలని సూచించారు.ఆరోగ్య కేంద్రంలో బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణపై కలెక్టర్ ఆరా తీశారు. గతంలో బయోమెడికల్ వ్యర్థాల సేకరణకు వాహనం వచ్చేదని, ప్రస్తుతం రావడం లేదని వైద్య సిబ్బంది తెలిపారు. అలాగే విద్యుత్ సరఫరా లేకపోవడంతో వ్యాక్సినేషన్ సేవలకు అంతరాయం ఏర్పడుతున్నట్లు వివరించారు.దీనిపై స్పందించిన కలెక్టర్, బయోమెడికల్ వ్యర్థాల సేకరణ వాహనం ఎందుకు రావడం లేదని డీఎంఅండ్‌హెచ్‌వోను ప్రశ్నించారు. సంబంధిత ఏజెన్సీకి వెంటనే నోటీసు జారీ చేయాలని, జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుంచి బయోమెడికల్ వ్యర్థాలను క్రమం తప్పకుండా సేకరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అదేవిధంగా కోటకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి విద్యుత్ సరఫరాను తక్షణమే పునరుద్ధరించాలని విద్యుత్ శాఖ ఎస్‌ఈకి సూచించారు. వెంటనే డీఈఈను ఆరోగ్య కేంద్రానికి పంపించి విద్యుత్ సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సందర్శనఅనంతరం కోటకొండలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ సందర్శించారు. పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు వివరాలను తెలుసుకున్నారు. ప్రధానోపాధ్యాయుడితో పాటు మరో ఉపాధ్యాయుడు జాజాపూర్‌లో జరుగుతున్న శిక్షణకు హాజరయ్యారని, ఒక ఉపాధ్యాయుడు సెలవులో ఉండగా, మరో ఉపాధ్యాయురాలు ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా గైర్హాజరైనట్లు ఉపాధ్యాయులు వివరించారు.ఆరో తరగతి విద్యార్థులతో కలెక్టర్ ముఖాముఖి నిర్వహించి, వారి అభ్యాస సామర్థ్యాలను పరిశీలించి అభినందించారు. అనంతరం డైనింగ్ హాల్‌ను పరిశీలించి, పదో తరగతి విద్యార్థులతో భౌతిక శాస్త్రం పాఠ్యాంశానికి సంబంధించిన ప్రశ్నలు అడిగి వారి ప్రతిభను పరీక్షించారు.గత విద్యా సంవత్సరంలాగే ఈసారి కూడా పదో తరగతి ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. విద్యార్థులు 550కు పైగా మార్కులు సాధించే లక్ష్యంతో చదవాలని, జీవితంలో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలని ప్రోత్సహించారు. తరగతి గదిలోని విద్యార్థులతో మాత్రమే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విద్యార్థులతో పోటీ ఉంటుందని గుర్తుంచుకుని పరీక్షలకు సిద్ధం కావాలని సూచించారు.ఉపాధ్యాయులు బోధించిన పాఠాలను అదే రోజు పునశ్చరణ చేస్తే పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. జీవితంలో ఎదురయ్యే సమస్యలకు నిరాశ చెందకుండా ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని సూచించారు. ముఖ్యంగా బాలికలు ఆర్థిక స్వావలంబన సాధించి, తమకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకోవాలని ప్రోత్సహించారు.చివరగా మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన కలెక్టర్, మెనూ ప్రకారమే భోజనం అందిస్తున్నందుకు సంతృప్తి వ్యక్తం చేశారు. అయితే వంటగది వద్ద అపరిశుభ్రతను గమనించి శు భ్రత పాటించాలని సూచించారు. ఎంపీడీవో పాఠశాలను తరచూ సందర్శించాలని ఆదేశించడంతో పాటు, వంటగదిలో తగిన లైటింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు.సిల్క్ చీరలను పరిశీలించిన కలెక్టర్ అనంతరం గ్రామంలోని చేనేత కార్మికుడి ఇంటిని సందర్శించిన కలెక్టర్, అక్కడ తయారవుతున్న సిల్క్ చీరలను పరిశీలించారు. చీరల తయారీకి అవసరమైన ముడిసరుకు, ఉత్పత్తి వ్యయం, మార్కెటింగ్, విక్రయాల వివరాలను గ్రామానికి చెందిన మాస్టర్ వీవర్ పడాకుల శ్రీనివాస్ కలెక్టర్‌కు వివరించారు.

## దాదనపల్లి, అంకెన్‌పల్లి పునరావాసాలకు భూసేకరణ ప్రక్రియలో కీలక ముందడుగు



**నారాయణపేట జూలై 29:నారాయణపేట జిల్లా, మక్తల్ మండల పరిధిలోని పీజేపీ ప్రాజెక్టు ప్రభావిత గ్రామాలైనదాదనపల్లి,అంకెన్‌పల్లి గ్రామాల నిర్వాసితు లకు పునరావాసం కల్పించేందుకు అనుగొండ గ్రామ శివారులో ఏర్పాటు చేయనున్న కేంద్రాలకు సంబంధించి భూసేకరణ ప్రక్రియ వేగవంతంగా కొనసాగుతోందనీ అదనపు కలెక్టర్ శ్రీను తెలిపారు.ఈ సందర్భంగా దాదనపల్లి ఆర్ అండ్ ఆర్ సెంటర్‌కు 60.05 గుంటలు, అంకెన్‌ప ల్లి ఆర్ ఆర్ అండ్ ఆర్ సెంటర్‌కు 67.19 గుంటల భూసేకరణకు సంబంధించి ప్రాథమిక నోటిఫికేషన్లు ఇప్పటికే జారీ చేయడం జరిగిందన్నారు.ఆర్ అండ్ ఆర్ సెంటర్ల కోసం భూములు కోల్పోతున్న రైతులకు సంబంధించి సోషియో ఎకనామిక్ సర్వే నిర్వహించడము జరిగిందన్నారు. ఆ యొక్క సెస్ సర్వే రిపోర్ట్ ను ఈ రోజు దాదనపల్లి, అంకెన్‌పల్లి గ్రామాలలో ఆయా గ్రామాల సర్పంచ్‌ల అధ్యక్షతన గ్రామసభలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ గ్రామసభల్లో సెస్ సర్వే వివరాలను గ్రామసభ ముందుంచి, సభ్యుల ఆమోదంతో తీర్మానాలు చేశామన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్‌ఎల్‌ఐఎస్‌పీ యూనిట్-1, మక్తల్ శ్ ఎల్. రాజేందర్ గౌడ్,, తహసీల్దార్ మక్తల్ సతీష్ , దాదనపల్లి, అంకెన్‌పల్లి గ్రామాల సర్పంచ్‌లు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పంచాయతీ అధికారులు, సాగునీటి శాఖ అధికారులు, భూములు కోల్పోయిన రైతులు , గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.**

## వనపర్తి జిల్లాలో 85 శాతం ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ పూర్తి.

--- త్వరలో వంద శాతం పూర్తి కానున్న వనపర్తి జిల్లా ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ.

---- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి .




వనపర్తి లోకల్ గైడ్ ప్రతినిధి జులై 29 :వనపర్తి జిల్లాలో ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ ముమ్మరంగా కొనసాగుతుందని, ఇప్పటి వరకు జిల్లాలో 84.12 శాతం పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. బుధవారం ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ పై రాష్ట్ర ఎలక్ట్రోరల్ అధికారి సుదర్శన్ రెడ్డి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రంలో కొనసాగుతున్న ఎస్.ఐ. ఆర్ ప్రక్రియ పై సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో మొత్తం ఓటర్లు 2,75,570 కి గాను వంద శాతం ఎన్యూమరేషన్ ఫారాలు ఓటర్లకు అందజేసి ఇప్పటి వరకు 2,31,808 ఎన్యూమరేషన్ ఫారాలను 84.12 శాతం డిజిటలైజేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు వివరించారు. రెండు మూడు రోజుల్లో వందశాతం డిజిటలైజేషన్ ప్రక్రియ పూర్తి చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో పోలింగ్ స్టేషన్ల రేషనలైజేషన్ ప్రక్రియ సైతం చేపట్టడం జరుగుతుందన్నారు. ఒకే పోలింగ్ స్టేషన్ పరిధిలో 1200 ఓట్ల కన్నా ఎక్కువ ఉన్న పోలింగ్ స్టేషన్లు, 2 కి.మీ. కంటే ఎక్కువ దూరం ఉన్న పోలింగ్ కేంద్రాలను గుర్తించి రేషనలైజేషన్ చేస్తున్నట్లు తెలిపారు. డిజిటలైజేషన్ ప్రక్రియకు గడువు 4,5 రోజులు మాత్రమే మిగిలి ఉందని, వేగవంతంగా పూర్తి చేయాలని అదే సమయంలో తప్పులు లేకుండా ఉండేందుకు ఈ.ఆర్.ఓ లు ర్యాండం గా తనిఖీలు చేయాలని కలెక్టర్లను ఆదేశించారు.ఈ సమావేశంలోఆర్డీఓ టి. వినోద్ కుమార్, ఆర్డీఓ సుబ్రమణ్యం, సెక్షన్ సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు, తహసిల్దార్ రమేష్ రెడ్డి, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కారేపల్లిలో గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా... సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు, అన్నదాన సేవ

మాజీ ఎంపీపీ ఇమ్మడి రమాదేవి చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమం ప్రారంభం -- భక్తుల సందడి



ఖమ్మం జిల్లా, కారేపల్లి(సింగరేణి ) : లోకల్ గైడ్, జూలై 29 : గురుపౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని కారేపల్లిలోని శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయంలో భక్తిశ్రద్ధల మధ్య ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయానికి చేరుకుని సాయిబాబా దర్శనం చేసుకొని ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, హారతుల్లో పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కళకళలాడగా, సాయినామ స్మరణతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.హిందూ సంప్రదాయంలో గురుపౌర్ణమికి విశిష్ట స్థానం ఉంది. వేదవ్యాస మహర్షి జన్మదినంగా భావించే ఈ రోజున గురువును దైవస్వరూపంగా భావించి పూజించడం ఆనవాయితీ. జ్ఞానాన్ని ప్రసాదించే గురువుకు కృతజ్ఞతలు తెలియజేసే పవిత్రమైన రోజుగా గురుపౌర్ణమిని భక్తులు భావిస్తారు. "గురుర్ బ్రహ్మ గురుర్ విష్ణుః గురుర్ దేవో మహేశ్వరః" అనే భావనకు ప్రతీకగా ఈ పర్వదినాన్ని దేశవ్యాప్తంగా భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు. సాయిబాబా కూడా తన జీవితాంతం సేవ, ప్రేమ, సమానత్వం, మానవత్వం అనే విలువలను బోధించిన మహానుభావుడిగా భక్తులు స్మరించుకుంటారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తుల కోసం మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని మాజీ ఎంపీపీ ఇమ్మడి రమాదేవి చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించారు. అనంతరం భక్తులకు ప్రసాదంతో కూడిన అన్నసంతర్పణ నిర్వహించారు. సేవే సాయిబాబాకు నిజమైన పూజ అనే సందేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని భక్తులు అభినందించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, గురుపౌర్ణమి రోజున నిర్వహించే పూజలు, సేవా కార్యక్రమాలు భక్తులకు ఆధ్యాత్మిక ప్రశాంతతను కలిగిస్తాయని తెలిపారు. ప్రతి ఏడాది మాదిరిగానే ఈసారి కూడా భక్తుల సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ పూజారి, జిట్టబోయిన కుమార్ యాదవ్, పెద్దమ్మ సత్యం, ప్రసాద్, దానబోయిన సమ్మయ్య, భక్తులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గురుపౌర్ణమి సందర్భంగా ఆలయానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి సాయిబాబా ఆశీస్సులు పొందారు.

## గురువు చూపిన మార్గంలో నడవడం, సమాజానికి సేవే నిజమైన గురుదక్షిణ

గురు పౌర్ణమి సందర్భంగా షాద్‌నగర్ షిర్డీ సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ జెడ్పీటీసీ తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి



( లోకల్ గైడ్ షాద్ నగర్ )వేదవ్యాస మహర్షి, గురుపరంపరను స్మరించుకుంటూ, ఆమె మాట్లాడుతూ, గురు పౌర్ణమి భారతీయ సంస్కృతిలో గురువుల పట్ల కృతజ్ఞతాభావాన్ని వ్యక్తం చేసే అత్యంత పవిత్రమైన పర్వదినమని అన్నారు. జ్ఞానాన్ని అందించి సమాజ నిర్మాణానికి దోహదపడే గురువుల సేవలు ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ గురువులను గౌరవిస్తూ వారు చూపిన సన్మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు.సద్గురు సాయిబాబా బోధించిన 'శ్రద్ధా -- సబూరి' సూత్రాలు ప్రతి ఒక్కరి జీవితానికి మార్గదర్శకాలని పేర్కొంటూ, ప్రేమ, సేవ, త్యాగం, మానవత్వం వంటి విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని పిలుపునిచ్చారు.

## చేతిలో ఫోన్... కరిగిపోతున్న మానవ సంబంధాలు

నీల రవీందర్ సామాజిక కార్యకర్త



( లోకల్ గైడ్ షాద్నగర్ )?"నమస్కారం! నేటి సమాజంలో మనం గమనిస్తున్న అతి పెద్ద మార్పుల్లో, లేదా కాస్త ఆందోళన కలిగించే పరిణామాల్లో మొబైల్ ఫోన్ల వాడకం ఒకటి. సాంకేతికత అభివృద్ధి చెందడం, ప్రపంచం అరచేతిలోకి రావడం సంతోషకరమే. కానీ, అదే మొబైల్ ఫోన్ నేడు మనిషిని మనిషికి దూరం చేస్తూ, ఒక కృత్రిమ ప్రపంచంలో బందీ చేస్తోంది.1. బంధాలు - బందీఖానాలు:ఒకప్పుడు ఉమ్మడి కుటుంబాలు, సాయంత్రం పూట అరుగుల మీద కబుర్లు, ఇరుగుపొరుగుతో ఆప్యాయ పలకరింపులు ఉండేవి. కానీ నేడు, నలుగురు కూర్చున్న చోట కూడా ఎవరి లోకంలో వాళ్ళు ఉంటున్నారు. పక్కనే కూర్చున్న మనిషితో మాట్లాడే తీరిక లేదు కానీ, వేల మైళ్ల దూరంలో ఎక్కడో ఉన్న ఎవరో వ్యక్తులతో చాటింగ్ చేయడమే లోకమైపోయింది. దీనివల్ల రక్తసంబంధాలు, భావోద్వేగ బంధాలు బలహీనపడుతున్నాయి.2. యువత భవిష్యత్తుపై ప్రభావం:ఇక మన విద్యార్థులు, యువత విషయానికి వస్తే... సోషల్ మీడియా రీల్స్, వీడియో గేమ్స్, గంటల తరబడి చాటింగ్ అనే మాయలో పడి తమ అమూల్యమైన సమయాన్ని వృథా చేసుకుంటున్నారు. ఇది కేవలం సమయ వృథా మాత్రమే కాదు, వారి ఏకాగ్రతను దెబ్బతీసి, జ్ఞాపకశక్తిని, మానసిక ఉత్సాహాన్ని హరిస్తోంది. రాత్రంతా మొబైల్స్ తో గడపడం వల్ల శారీరక ఆరోగ్యం కూడా దెబ్బతింటోంది.3. చిన్న పిల్లలపై దుష్ప్రభావం:ఈరోజుల్లో చిన్న పిల్లలు ఏడుస్తున్నారనో, అన్నం తినడం లేదనో తల్లిదండ్రులే వారి చేతికి స్మార్ట్‌ఫోన్ ఇస్తున్నారు. ఇది అత్యంత ప్రమాదకరమైన ధోరణి. దీనివల్ల పిల్లల్లో ఊహాశక్తి తగ్గిపోయి, మొబైల్ వ్యసనపరులుగా (ూాఐఐఅఙ్మం) మారుతున్నారు. వారి మెదడు ఎదుగుదలపై ఇది తీవ్ర ప్రభావం చూపుతోంది.మనమంతా చేయాల్సింది ఏమిటిసాంకేతికతను మనం వాడాలి, కానీ అది మనల్ని వాడకూడదు.'డిజిటల్ డిటాక్స్' (ఊఅస్త్రఙ్ఖుశ్రీ ఊవ్శీఇ): ఇంట్లో ఉన్నప్పుడు, ముఖ్యంగా భోజనం చేసేటప్పుడు లేదా కుటుంబ సభ్యులతో గడిపే సమయంలో ఫోన్లను పక్కన పెట్టేయండి.ఆచరణాత్మక జీవితం: సోషల్ మీడియాలోని వర్చువల్ లైఫ్ కన్నా, నిజ జీవితంలో మనుషులతో మాట్లాడటం, ప్రకృతిని ఆస్వాదించడం అలవాటు చేసుకోండి.పిల్లలకు సమయం కేటాయించండి: పిల్లలకు ఫోన్లు ఇవ్వడానికి బదులు, వారితో ఆటలాడండి, కథలు చెప్పండి.ఫోన్ అనేది కేవలం మన అవసరానికి ఒక సాధనం కావాలి తప్ప, మన జీవితాన్ని శాసించే శక్తి కాకూడదు. ఈ మార్పు మన ఇళ్ల నుంచే మొదలుకావాలి. అందరం కలిసి మన బంధాలను, మన సమాజాన్ని కాపాడుకుందాం.నీల రవీందర్ సామజిక కార్యకర్తషాద్ నగర్

## జీవన్ లాల్ జన్మదినం సందర్భంగా రక్తదానం చేసిన సీనియర్ జర్నలిస్ట్ అజ్మీరా వీరన్న



ఖమ్మం జిల్లా, కారేపల్లి(సింగరేణి ) : లోకల్ గైడ్, జూలై 29 : ఇన్‌కమ్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్ అధికారి, మాజీ ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ తనయుడు జీవన్ లాల్ జన్మదినాన్ని పురస్కరించుకుని కారేపల్లి మండల సీనియర్ జర్నలిస్ట్ అజ్మీరా వీరన్న స్వచ్ఛందంగా రక్తదానం చేసి తన అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో రక్తదానం నిర్వహించారు.ఈ సందర్భంగా అజ్మీరా వీరన్న మాట్లాడుతూ, జన్మదిన వేడుకలను కేవలం కేక్ కట్ చేయడం, శుభాకాంక్షలు చెప్పడానికే పరిమితం కాకుండా సమాజానికి ఉపయోగపడే విధంగా రక్తదానం వంటి సేవా కార్యక్రమాలతో జరుపుకోవడం గొప్ప సంప్రదాయమని అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో రక్తం ఎంతోమంది ప్రాణాలను కాపాడుతుందని, ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు.జీవన్ లాల్ జన్మదినం సందర్భంగా ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా రక్తదానాన్ని పలువురు అభినందించారు.

## టీజీ-సెట్--2026 నోటిఫికేషన్ విడుదల

ఆగస్టు 3 నుంచి దరఖాస్తుల స్వీకరణ.. సెప్టెంబర్ చివరి వారంలో పరీక్ష




మేడ్చల్ జిల్లా ప్రతినిధి, లోకల్ గైడ్, జూలై 29:-తెలంగాణ రాష్ట్ర అర్హత పరీక్ష --2026) నిర్వహణకు సంబంధించి ఉస్మానియా విశ్వవిద్యాలయం షెడ్యూల్‌ను విడుదల చేసింది. ఆగస్టు 3 నుంచి ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం కానుండగా, ఆగస్టు 30 వరకు ఆలస్య రుసుము లేకుండా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. అనంతరం సెప్టెంబర్ 12 వరకు వివిధ దశల్లో ఆలస్య రుసుముతో దరఖాస్తులకు అవకాశం కల్పించారు. సెప్టెంబర్ 13 నుంచి 15 వరకు దరఖాస్తుల సవరణ (ఎడిట్ ఆప్షన్)కు అవకాశం ఉంటుంది. హాల్‌టికెట్లు సెప్టెంబర్ 22 నుంచి అందుబాటులోకి రానున్నాయి. పరీక్షలు సెప్టెంబర్ చివరి వారంలో కంప్యూటర్ ఆధారిత విధానం (జదీ)లో నిర్వహించనున్నట్లు టీజీ-సెట్ సభ్య కార్యదర్శి ప్రొఫెసర్ బి. శ్రీనివాస్ తెలిపారు.అదేవిధంగా, టీజీ-సెట్--2025లో అర్హత సాధించిన 2,565 మంది అభ్యర్థులు జూలై 10 నుంచి ఉస్మానియా విశ్వవిద్యాలయం టీజీ-సెట్ కార్యాలయంలో ప్రత్యక్షంగా తమ సర్టిఫికెట్లను పొందవచ్చని అధికారులు వెల్లడించారు. ఇందుకోసం ఒరిజినల్ అక్నాలెడ్జ్‌మెంట్ స్లిప్‌తో పాటు అవసరమైన పత్రాలు తీసుకురావాలని సూచించారు. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పనిచేసే రోజుల్లో సర్టిఫికెట్లు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. పరీక్షకు సంబంధించిన పూర్తి వివరాలు అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయని అధికారులు పేర్కొన్నారు.

# కనబడుటలేదు



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి జూలై 29 (లోకల్ గైడ్ తెలంగాణ)ఫోటోలో చూపబడిన ఇద్దరమ్మాయిలు మిరియాల ఉమామహేశ్వరి 16 సం, సుశీల ఆకృతి 8 సంవత్సరములు నిన్నటి రోజు రాత్రి సమయంలో చిల్డ్రన్ హోమ్ మార్కండేయ కాలనీ సుల్తానాబాద్ నుండి గోడ దూకి పారిపోవడం జరిగింది.ఈ విషయంలో చిల్డ్రన్ హోమ్ సూపరింటెండెంట్ వనిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగింది.పైన ఫోటోలో చూపించిన అమ్మాయిల గురించి ఎవరికైనా సమాచారం తెలిసినట్లయితే క్రింద నెంబర్లకు సమాచారం అందజేయగలరు కోరుతున్నాం.ఎస్ఐ సుల్తానాబాద్ 8712656511 సిఐ సుల్తానాబాద్ 8712656510

# గురు పౌర్ణమి..గురువును కాదు.. గురుతత్వాన్ని ఆరాధించే మహా పర్వం

బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎమ్మె సత్యనారాయణ

శ్రీ శ్రీ హరి ప్రకాష్ మహారాజ్ ఆశీర్వాదం తీసుకున్న సత్యనారాయణ



కొత్తూర్ జులై 29 ( లోకల్ గైడ్ )గురు పౌర్ణమి..గురువును కాదు.. గురుతత్వాన్ని ఆరాధించే మహా పర్వం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎమ్మె సత్యనారాయణ అన్నారు. బుధవారం గురుపౌర్ణమి సందర్భంగా హైదరాబాద్ లోని 1008మహామందస్వర్ ప్రంపూజయ గురువారర్ స్వామి శ్రీ శ్రీ హరిప్రకాష్ మహారాజ్ జీ గారి ఆశీర్వాదం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎమ్మె సత్యనారాయణ పొందారు.

# వినియోగదారులకు నాణ్యమైన స్వీట్స్ అందించాలి

మాజీ మున్సిపల్ చైర్పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్

చేగూర్ లో జై బాలాజీ రామ్ లాల్ స్వీట్ హౌస్ ప్రారంభం

ప్రోపరేటర్ అరవింద్ మీర్జాకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపిన దేవేందర్ యాదవ్,కోస్గి శ్రీనివాస్




కొత్తూర్ జులై 29 (లోకల్ గ్రైడ్)వినియోగదారులకు నాణ్యమైన స్వీట్స్ అందించాలని మాజీ మున్సిపల్ చైర్పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్ అన్నారు.బుధవారం నందిగామ మండలంలోని చేగూర్ లో జై బాలాజీ రామ్ లాల్ స్వీట్ హౌస్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా మాజీ మున్సిపల్ చైర్పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్, మాజీ కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్ హాజరై ప్రోపరేటర్ అరవింద్ మీర్జా ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వినియోగదారులకు మంచి స్వీట్స్ అందిస్తే వ్యాపారంలో రాణించవచ్చని వారు సూచించారు.

# ఓటరు జాబితా సవరణకు అంతా సహకరించాలి

## కాంగ్రెస్ బూత్ లెవెల్ ఏజెంట్ చింత సాయి తేజశ్వర్



కొత్తూర్ జులై 29 (లోకల్ గ్రైడ్)ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణకు అంతా సహకరించాలని కాంగ్రెస్ బూత్ లెవెల్ ఏజెంట్ చింత సాయి తేజశ్వర్ చెప్పారు.ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)లో భాగంగా బుధవారం కొత్తూరు పాత మున్సిపల్ కార్యాలయంలో కాంగ్రెస్ బూత్ లెవెల్ ఏజెంట్ చింత సాయి తేజశ్వర్ ఇంటింటా తిరిగి ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేశారు.ఓటర్లు ఫారాలను ఎలా నింపాలో తెలియజేస్తూ పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..అనర్హులు ఎవరు ఓటరు జాబితాలో నమోదు కాకుండా అర్హులంతా నమోదయ్యేలా అర్హులు ఎవరు తమ ఓటు హక్కును కోల్పోకుండా ఉండేలా సర్ ప్రక్రియ దోదపడుతుందన్నారు. ఫారాలను సేకరించడానికి బిఎల్వోలు ఇళ్లను సందర్శిస్తారని చెప్పారు.రెండు పారాలలో బిఎల్వో లు ఒక ఫారాన్ని ఓటర్ల వద్దే ఉంచి మరోపారాన్ని సేకరిస్తారని ఆయన చెప్పారు.ఈ బిఎల్వోలు కడెం పల్లి సుమిత్ర, వడ్ల అనిత,అరుంధ,ప్రవీణ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# సినారె కళారత్న--సేవా పురస్కారంతో

## సర్పంచ్ నాగిళ్ల వెంకటేష్‌కు రాష్ట్రస్థాయి గౌరవం

గ్రామాభివృద్ధి,ప్రజాసేవకు గుర్తింపుగా ప్రతిష్టాత్మక అవార్డు.



కేశంపేట్,జులై 29 (లోకల్ గైడ్):రంగారెడ్డి జిల్లా కేశంపేట్ మండలం లింగంధన గ్రామ సర్పంచ్,రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు నాగిళ్ల వెంకటేష్‌కు ప్రతిష్టాత్మక డా.సినారె కళారత్న--సేవా పురస్కారం--2026 లభించింది.జ్ఞానపీఠ అవార్డు గ్రహీత,పద్మభూషణ్ డా.సి.నారాయణరెడ్డి 95వ జయంతి సందర్భంగా మంగళవారం రాత్రి హైదరాబాద్‌లోని చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభ (మెయిన్ హాల్)లో జరిగిన ఘన కార్యక్రమంలో మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ,మాజీ ఎంపీ వేణుగోపాల్ ఆచారి చేతుల మీదుగా ఆయన ఈ పురస్కారాన్ని అందుకున్నారు.యువ ఆర్ట్ థియేటర్స్ సాంస్కృతిక,సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.గ్రామాభివృద్ధి,ప్రజా సమస్యల పరిష్కారం,సామాజిక సేవా కార్యక్రమాల్లో నాగిళ్ల వెంకటేష్ అందిస్తున్న విశిష్ట సేవలను గుర్తించి ఈ ప్రతిష్టాత్మక పురస్కారానికి ఎంపిక చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా నాగిళ్ల వెంకటేష్ మాట్లాడుతూ..ప్రజల విశ్వాసం,సహకారంతోనే తాను సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నానని తెలిపారు.ఈ గౌరవం తనపై మరింత బాధ్యతను పెంచిందని,భవిష్యత్తులో గ్రామాభివృద్ధి,ప్రజాసేవకు మరింత అంకితభావంతో పనిచేస్తానని పేర్కొన్నారు.సర్పంచ్ నాగిళ్ల వెంకటేష్‌కు సినారె కళారత్న--సేవా పురస్కారం లభించడం లింగంధన గ్రామానికి గర్వకారణమని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.ప్రజాప్రతినిధులు,వివిధ రాజకీయ పార్టీల నాయకులు,గ్రామ పెద్దలు, యువకులు,అభిమానులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ అభినందనలు తెలిపారు.

# కరెంట్ షాక్‌తో ఆవు మృతి..



కేశంపేట,జూలై 29 (లోకల్ గైడ్):కేశంపేట మండల పరిధిలోని తొమ్మిది రేకుల గ్రామం బాల్యతాండకు చెందిన ఉడిత్యవత్ శివకు చెందిన ఆవు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ తాకి కరెంట్ షాక్‌తో మృతి చెందింది.సుమారు రూ.50 వేల విలువైన ఆవును కోల్పోవడంతో రైతు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు.జీవనాధారమైన పశువును కోల్పోవడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరు అవుతున్నారు.

# డ్రగ్స్ మరియు

## పోక్సో వంటి నేరాలు సమాజ్యానికి చాలా కళంకం...

కొందుర్గ్ జిల్లా పరిషత్ హై స్కూల్ లో పోక్సో , ,

డ్రగ్స్ మరియు ట్రాఫిక్ నియమాలపై అవగాహన కార్యక్రమం

విద్యార్థి దశనుండే ప్రజా స్వామ్యమపై మరియు చట్టాలపై అవగాహన ఎంతో అవసరం

కొందుర్గ్ పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఎల్ .రవీందర్ నాయక్ ..



లోకల్ గైడ్ న్యూస్ 29 కొందుర్గ్..కొందుర్గ్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా పరిషద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు భారత. న్యాయ వ్యవస్థ మరియు విద్యార్థుల కు ఉపయోగపడే నూతన చట్టాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఎల్ రవీందర్ నాయక్ మాట్లాడుతూ.. పోక్సో చట్టం పై సమగ్ర అవగాహన. కార్యక్రమం.....పోక్సో చట్టం, 2012 పిల్లలకు లైంగిక వేధింపులు మరియు దాడుల నుండి పూర్తి రక్షణ కల్పించడానికి భారత ప్రభుత్వం తీసుకువచ్చిన ఒక ప్రత్యేకమైన చట్టం.ఇది వయోపరిమితి: 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న బాల బాలికలందరూ ఈ చట్టం పరిధిలోకి వస్తారు.లింగ వివక్ష లేకపోవడం ఈ చట్టం బాలురకు, బాలికలకు సమానంగా వర్తిస్తుంది. నేరస్తుడు పురుషుడైనా లేదా మహిళయి నా చట్టం ప్రకారం చర్యలు ఉంటాయి.పిల్లలపై లైంగిక దాడి జరిగినట్లు తెలిసినా లేదా అనుమానం ఉన్నా పోలీసులకు లేదా 'చైల్డ్ వెల్ఫేర్ కమిటీ'కి సమాచారం ఇవ్వడం ప్రతి ఒక్కరి బాధ్యత. సమాచారం దాచడం కూడా నేరమే.చట్టంలోని ప్రత్యేకతలుచైల్డ్-ఫ్రెండ్లీ విచారణ: పిల్లల వాంగ్మూలాన్ని వారి ఇంట్లోనే లేదా వారు సౌకర్యంగా భావించే ప్రదేశంలో, సివిల్ దుస్తులలో ఉన్న మహిళా పోలీస్ అధికారి నమోదు చేయాలి.కఠినమైన శిక్షలు: నేరం తీవ్రతను బట్టి 20 సంవత్సరాల నుండి జీవిత ఖైదు లేదా మరణశిక్ష 2019 సవరణ ప్రకారం విధించే అవకాశం ఉంది.ప్రత్యేక కోర్టులు: కేసుల విచారణ త్వరగా ఏడాది లోపు పూర్తయ్యేలా స్పెషల్ పోక్సో కోర్టులు ఏర్పాటు చేస్తారు.. మరి అలాగే విద్యార్థులకు సామాజిక అంశాలపై అవగాహన కల్పించారు రహదారి భద్రత ట్రాఫిక్ నిబంధనలు: ప్రయాణాల్లో పాటించాల్సిన జాగ్రత్తలు మరియు ట్రాఫిక్ నిబంధనలు మరియుబాల్యవివాహాల నిరోధక చట్టం: బాల్యవివాహాల వల్ల కలిగే నష్టాలు, చట్టపరమైన చర్యలు.మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలు మరియు వాటికి దూరంగా ఉండటం వంటి సామాజిక బాధ్యతాయుత అంశాలను అలాగే విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని మంచి భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని, ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే పోలీసులను సంప్రదించాలని స్టేషన్ హౌస్ ఆఫీసర్ సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు...

# గురువుల మార్గదర్శకత్వమే

## విద్యార్థుల భవిష్యత్తుకు బాట:ప్రధానోపాధ్యాయులు రమేష్



కేశంపేట,జులై 29(లోకల్ గైడ్):కేశంపేట మండల పరిధిలోని ఇప్పలపల్లి గ్రామంలోని వీఐపీ పబ్లిక్ పాఠశాలలో గురు పూర్ణిమ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాలలో వేద మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు భక్తిశ్రద్ధలతో కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ రమేష్ మాట్లాడుతూ..వేదాలను ప్రపంచానికి అందించిన మహర్షి వేదవ్యాసుడి జన్మదినాన్ని పురస్కరించుకొని గురు పూర్ణిమను జరుపుకుంటారని తెలిపారు.గురువులు విద్యార్థులకు కేవలం విద్యను మాత్రమే కాకుండా మంచి నడవడి,క్రమశిక్షణ,నైతిక విలువలను నేర్పించి వారి భవిష్యత్తుకు సరైన మార్గనిర్దేశం చేస్తారని అన్నారు.సమాజంలో గురువులకు ఎంతో ఉన్నతమైన స్థానం ఉందని పేర్కొన్నారు.విద్యార్థులు తమ గురువులను గౌరవించి,వారు చూపించే మార్గంలో నడవాలని సూచించారు.గురువుల ఆశీస్సులతోనే విద్యార్థులు జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ వెంకటకృష్ణ,కరస్పాండెంట్ నరేష్,వైస్ ప్రిన్సిపాల్ ఎండీ వాజీద్,ఉపాధ్యాయుల బృందం, విద్యార్థులు,పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ఐదేళ్లకే మున్నల ముచటకే రహదారి దుస్థితి..

## చింతకుంటపల్లిలో ప్రజలకు తప్పని తిప్పలు



కేశంపేట,జూలై 29 (లోకల్ గైడ్):కేశంపేట మండలం చింతకుంటపల్లి గ్రామ ప్రధాన రహదారి పూర్తిగా శిథిలావస్థకు చేరుకోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.వర్షాలు కురిసిన సమయంలో రహదారిపై గుంతలు,బురద,నీరు నిలిచి రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడటంతో పాటు ప్రమాదకరంగా మారుతోందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ రహదారి గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించబడిందని గ్రామస్తులు పేర్కొన్నారు.అయితే రోడ్డు నిర్మించి ఐదేళ్లు కూడా పూర్తికాకముందే పూర్తిగా దెబ్బతినడంపై పనుల నాణ్యతపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ప్రజల పన్నుల డబ్బుతో నిర్మించిన రహదారి ఇంత తక్కువ కాలంలోనే శిథిలావస్థకు చేరుకోవడం బాధాకరమని వారు పేర్కొన్నారు.రోడ్డు నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించారా? సంబంధిత అధికారులు పనులను ఎలా ఆమోదించారు? రహదారి ఇంత త్వరగా ఎందుకు దెబ్బతింది? అనే ప్రశ్నలను గ్రామ ప్రజలు లేవనెత్తుతున్నారు. నాణ్యతపై క్వాలిటీ ఆడిట్ నిర్వహించాలి ..చింతకుంటపల్లి గ్రామ రహదారిని ప్రభుత్వం వెంటనే పరిశీలించి,అత్యున్నత నాణ్యత ప్రమాణాలతో కొత్త బీటీ రహదారిని నిర్మించాలని బీజేపీ యువ నాయకుడు అనెమోని కృష్ణ యాదవ్ కోరారు.గతంలో చేపట్టిన రహదారి పనులపై సాంకేతిక నాణ్యత (క్వాలిటీ ఆడిట్)నిర్వహించి,ఏవైనా లోపాలు బయటపడితే బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ప్రజలకు రాజకీయాలు కాకుండా నాణ్యమైన అభివృద్ధి అవసరమని,ఐదేళ్లు కూడా నిలవని రోడ్లు కాకుండా తరతరాలకు ఉపయోగపడే నాణ్యమైన రహదారులను నిర్మించాలని కృష్ణ యాదవ్ అన్నారు.

# అంబేద్కర్ యువజన

## సంఘం వినతికి విద్యా కమిషనర్ సానుకూల స్పందన

ఆమనగల్లు పేద విద్యార్థులు, దళితుల సమస్యల పరిష్కారానికి విద్యా కమిషనర్‌ను కలిసిన అంబేద్కర్ యువజన సంఘం ప్రతినిధులు



లోకల్ గైడ్, ఆమనగల్లు, జూలై 29:ఆమనగల్లు ప్రాంతానికి చెందిన పేద విద్యార్థులు, దళితులు ఎదుర్కొంటున్న విద్యా సంబంధిత సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యుడు డాక్టర్ చారకొండ వెంకటేష్ ను అంబేద్కర్ యువజన సంఘం ప్రతినిధులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు ఆమనగల్లు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు శాశ్వత స్థలం కేటాయింపు, పేద విద్యార్థులకు మెరుగైన విద్యా సౌకర్యాలు, దళిత విద్యార్థులకు న్యాయం జరిగేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు.వారి వినతిపై స్పందించిన డాక్టర్ చారకొండ వెంకటేష్ మాట్లాడుతూ, త్వరలోనే ఆమనగల్లు కళాశాల స్థలాన్ని స్వయంగా పరిశీలిస్తానని తెలిపారు. అలాగే సంబంధిత అధికారులతో చర్చించి సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. దళితులు, పేద విద్యార్థులకు సమన్యాయం జరిగేలా తన వంతు కృషి చేస్తానని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు లండం చిన్న జంగయ్య, ఎడ్యుకేషనల్ కోఆర్డినేటర్ లండం యాదయ్య, సోషల్ మీడియా ఇన్‌చార్జి లండం రాఘవేందర్, లండం మహేష్, లండం చింటూ, లండం పెద్ద పుల్లయ్య, బయ్యా చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.

# అమెరికాలో రోడ్డు ప్రమాదంలో ఆకుతోటపల్లి మహిళ మృతి.

న్యూజెర్సీలో ఘోర ప్రమాదం.. ఆమనగల్లు ప్రాంతంలో విషాదం



లోకల్ గైడ్, ఆమనగల్లు, జూలై 29:అమెరికాలోని న్యూజెర్సీలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు మండలం ఆకుతోటపల్లి గ్రామానికి చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని శ్రీపతి దీపా రెడ్డి (44) మృతి చెందారు. ఈ విషాద ఘటనతో ఆమె స్వగ్రామంతో పాటు ఆమనగల్లు ప్రాంతంలో తీవ్ర విషాదం నెలకొంది.దీపా రెడ్డి తన భర్త రామకృష్ణ రెడ్డితో కలిసి అమెరికాలోని న్యూజెర్సీలో ఇద్దరు సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా ఉద్యోగం చేస్తూ అక్కడే స్థిరపడ్డారు. సోమవారం ఉదయం భర్తను ఉద్యోగ రీత్యా మెట్రో స్టేషన్ వద్ద దింపిన అనంతరం ఆమె కారులో తిరుగు ప్రయాణం ప్రారంభించారు. ఈ క్రమంలో ట్రాఫిక్ సిగ్నల్ వద్ద వాహనం ఆపి ఉండగా, వెనుక నుంచి వేగంగా వచ్చిన మరో కారు ఆమె వాహనాన్ని బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలపాలైన దీపా రెడ్డి అక్కడికక్కడే మృతి చెందినట్లు సమాచారం.ఈ ఘటనతో ఆకుతోటపల్లి గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. బంధువులు, గ్రామస్థులు, స్నేహితులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.విదేశాల్లో ఉద్యోగం చేస్తూ కుటుంబానికి అండగా నిలుస్తున్న దీపా రెడ్డి అకాల మరణం స్థానికులను కలచివేసింది. ఆమె భౌతికకాయాన్ని స్వగ్రామానికి తీసుకువచ్చేందుకు కుటుంబ సభ్యులు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం.

# రికార్డు స్థాయిలో,,

## సర్ ,,నమోదు ప్రక్రియ 99.80 శాతం పూర్తి...

సమగ్ర ఓటరు పరిశీలన. నమోదులో కొందుర్గ్ మండలానికి జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలి

మండల తహసీల్దారు కు గణ సన్మానం...

కొందుర్గ్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోగురి పురుషోత్తం రెడ్డి..



లోకల్ గైడ్ న్యూస్ 29 కొందుర్గ్..కొందుర్గ్ మండలంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయంలోని అఖిల పక్ష రాజకీయ. పార్టీల ఆధ్వర్యంలో సమగ్ర ఓటరు నమోదు మరియు పరిశీలన కార్యక్రమంపై సమీక్షా సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమం లో మండల తహసిల్దార్ మీర్ అజమ్ అలీ సర్ తెలుపుతూ సర్ నమోదు మరియు డిజిటలైగేషన్ లో కొందుర్గ్ మండలం రికార్డ్ స్థాయిలో 99.80 శాతం పనులు పూర్తి కాబడి జిల్లాలోనే మొదటి స్థానంలో నిలించిందనటు సమావేశంలో తెలిపారు. ఈసందర్భంగా అఖిల పక్షం నాయకులు గ్రామాల్లో సమిష్టి కృష్టితో పనిచేసిన ప్రతిఒక్కరి పేరు పేరున అభినందించారు ...జిల్లాలో కొందుర్గ్ మండలం ప్రథమ స్థానంలో నిలిచింది. మండల పరిధిలో మొత్తం 23,404 మంది ఓటర్లకు గాను 23,350 మంది ఓటర్ల ఎన్యుమరేషన్ వివరాల డిజిటలైజేషన్ పూర్తికాగా, 55 మంది ఓటర్ల వివరాలు పెండింగ్‌లో ఉన్నాయి. దీంతో 99.80 శాతం డిజిటలైజేషన్ ప్రక్రియ పూర్తయింది.నీ తెలిపారుఈసందర్భంగా కొందుర్గ్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోగురి పురుషోత్తం మాట్లాడుతూ మండలంలోని అని శాఖల అధికారులు అంకిత భావనతో పనిచేసి సర్ ప్రక్రియను విజయ వంతంగా పూర్తి శాతం తో ఫలితాలను అందించినందుకు ప్రభుత్వం తరపున అభినందనలు తెలిపి అనంతరం మండల తహసిల్దార్ మీర్ అజమ్ అలీ ని ను శాలువాతో ఘనంగా సన్మానించారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోగురి పురుషోత్తం రెడ్డి, రాములు గౌడ్, మాజీ ఎంపీటీసీ సభ్యులు మల్లేష్ గౌడ్, అంజిరెడ్డి, బీఆర్ఎస్ రెడ్డి నర్సింలు, సీపీఎం గోపాల్, రాజేందర్ గౌడ్, దుర్గని శ్రీను, జీపీఓలు హరీష్, నరేష్, శ్రీకాంత్, రామస్వామి, దశరథ్ తదితరులు పాల్గొన్నారు..

# విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్య, అత్యాధునిక వసతులు కల్పన ..

రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

విద్యార్థుల భవిష్యత్తుపై పెట్టుబడే అసలైన అభివృద్ధి

రూ.4.85 కోట్లతో గొల్లగూడెం ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి



ఖమ్మం, జూలై - 29లోకల్ గైడ్:ప్రభుత్వ విద్యా రంగంలో విద్యార్థులకు అత్యుత్తమ విద్యతో పాటు అన్ని వసతులు కల్పించి, కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా పోటీపడే స్థాయికి ఎదగాలని ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.పాలేరు నియోజకవర్గంలో బుధవారం విస్తృతంగా పర్యటించిన మంత్రి ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని గొల్లగూడెం ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలలో రూ.4 కోట్ల 85 లక్షల వ్యయంతో అదనపు వసతి గృహం, డైనింగ్ హాల్, వంటగది, అదనపు తరగతి గదులు, టాయిలెట్ బ్లాక్‌లు, వంట షెడ్లు, ఓవర్ హెడ్ ట్యాంక్, సోలార్ ఫెన్సింగ్ తదితర మౌళిక వసతుల నిర్మాణ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి భూమిపూజ నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులకు అత్యుత్తమ విద్యతో పాటు అన్ని వసతులు కల్పించడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. పేద కుటుంబాల్లో జన్మించిన పిల్లలు కూడా కార్పొరేట్ పాఠశాలల విద్యార్థులతో సమానంగా పోటీపడే స్థాయికి ఎదగాలని ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వ విద్యాసంస్థలను నాణ్యమైన విద్యకు కేంద్రాలుగా తీర్చిదిద్దుతున్నారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో కూడా ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా విద్య అందించాలనే సంకల్పంతో భారీ స్థాయిలో నిధులు కేటాయించామని అన్నారు. ఈ పాఠశాలలో రూ.4.85 కోట్లతో చేపడుతున్న అభివృద్ధి పనులు పూర్తయిన తర్వాత విద్యార్థినులకు మరింత మెరుగైన వసతి, భద్రత, పరిశుభ్రత, విద్యా వాతావరణం అందుబాటులోకి వస్తుందని తెలిపారు. విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చదువుపై పూర్తి దృష్టి సారించేలా అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని అన్నారు.పేదరికం కారణంగా చదువు ఆగిపోవద్దనే సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. తల్లిదండ్రులు ఎన్నో కష్టాలు పడి తమ పిల్లలను మంచి చదువులు చదివించాలని ఆశతో ఆశ్రమ పాఠశాలలకు పంపుతున్నారని, ఆ నమ్మకాన్ని నిలబెట్టే బాధ్యత విద్యార్థులు, ఉపాధ్యాయులపై ఉందన్నారు. విద్యార్థినులు తమ తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తుంచుకుని చదువును జీవిత లక్ష్యంగా తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలని, విద్య మాత్రమే జీవితాన్ని మార్చగల శక్తి అని అన్నారు. ఉపాధ్యాయులు కూడా విద్యార్థులను తమ సొంత పిల్లలుగా భావించి నాణ్యమైన విద్య, మంచి విలువలు అందించాలని కోరారు. ప్రతి విద్యార్థిని సమాజానికి ఆదర్శంగా నిలిచే వ్యక్తిగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు.ఐటీడీఏ అధికారులు ప్రత్యేక శ్రద్ధతో ఆశ్రమ పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తున్నారని మంత్రి అభినందించారు. వ్యక్తిగత ఆసక్తితో పాఠశాలల్లో దశలవారీగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు అధికారులు కృషి చేయడం అభినందనీయం అని అన్నారు.ప్రభుత్వం విద్యను సంక్షేమ కార్యక్రమంగా మాత్రమే కాకుండా రాష్ట్ర భవిష్యత్తును నిర్మించే పెట్టుబడిగా భావిస్తోందని, పేద కుటుంబాల పిల్లలు కూడా ఉన్నత స్థానాలకు చేరేలా అవసరమైన అన్ని వసతులు కల్పించేందుకు కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు.కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతుల కల్పన జరుగుతున్నట్లు, విద్యతో పాటు నైపుణ్యాభివృద్ధి చేసుకొని బయటకు వెళ్లి బ్రతికేవిధంగా పాఠశాలలు తీర్చిదిద్దుతామన్నారు. పిల్లలు ఆకాశమే హద్దుగా ముందుకు వెళ్లాలని, చదువుపై దృష్టి పెట్టాలని అన్నారు. చదువు సమాజంలో గౌరవం, గుర్తింపు ఇస్తుందని అదనపు కలెక్టర్ అన్నారు.ఐటిడిఎ, భద్రాచలం పీవో బి. రాహుల్ మాట్లాడుతూ, విద్యార్థులు విద్యతో పాటు అన్ని విధాలా అభివృద్ధి చెందేలా చర్యలు చేపట్టామని అన్నారు. ప్రైమరీ పిల్లలకు ఉద్దీపకం కార్యక్రమం చేపట్టామని, దీనికి సంబంధించి ఉద్దీపకం 1, 2 పుస్తకాలు మంత్రివర్యులు ఆవిష్కరించారని, ఉద్దీపకం- 3 పుస్తకాన్ని ఇప్పుడు ఆవిష్కరిస్తారని అన్నారు. పిల్లల చదువు తర్వాత ఉపాధి దిశగా గైడెన్స్ కి వారధి కార్యక్రమం చేపట్టనున్నట్లు పీవో తెలిపారు. పిల్లల చదువుకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్నట్లు అన్నారు.ఈ కార్యక్రమాల్లో ఏదులాపురం మునిసిపాలిటీ చైర్ పర్సన్ పోకబత్తిని అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, పీఆర్ ఇఇ మహేష్ బాబు, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ వినయ్ చంద్ర రెడ్డి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటి - పర్యావరాన్ని కాపాడుదాం ప్రముఖ పర్యావరణ వేత్త నాగేంద్ర బాబు



గండిపేట్, జూలై 29 (లోకల్ గైడ్): మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణను కాపాడాలని ప్రముఖ పర్యావరణ వేత్త నాగేంద్ర బాబు పేర్కొన్నారు.బుధవారం ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని బండ్లగూడ జాగిర్ పరిధిలోని అభ్యుదయ నగర్ కాలనీలో కాలనీ వాసులతో కలిసి మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పర్యావరణాన్ని సార్థకమైన సేవగా రోజుగా వారు స్మరణీయంగా మార్చారు అని పేర్కొన్నారు. మొక్కలు నాటడం ప్రతి ఒక్కరు బాధ్యత వహించాలని తెలిపారు. పర్యావరణాన్ని పరిరక్షించడంలో సుస్థిర భవిష్యత్తును నిర్మించడంలో మొక్కలు నాటడం కీలకపాత్ర పోషిస్తుందన్నారు. చెట్లు గాలిని శుద్ధి చేస్తాయి, భూగర్భ జలాలను సంరక్షిస్తాయి, కాలుష్యాన్ని తగ్గిస్తాయి, నీడను అందిస్తాయి, జీవన వైవిధ్యానికి ఆవసంగా ఉంటాయి అని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరూ మీ ఇంటి పరిసర ప్రాంతాలలో మొక్కలు నాటి భవిష్యత్తు తరాలకు పచ్చగా ఆరోగ్యంగా ఉండేందుకు కార్యక్రమాన్ని చేపట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బాబూలాల్, మార్క్, లక్ష్మణ్, విజయ్, పద్మనాభన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మానవ అక్రమ రవాణా నిర్మూలనకు ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి -- జిల్లా సంక్షేమ అధికారి శ్రీమతి డి. సునంద



జోగులాంబ గద్వాల ప్రతినిధి (లోకల్ గైడ్ ) జూలై 29ప్రపంచ మానవ అక్రమ రవాణా నిరోధక దినోత్సవం జీబశ్రీఎ-30 సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లా మహిళా, శిశు, దివ్యాంగులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కేజీబీవీ అలంపూర్లో విద్యార్థినులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా సంక్షేమ అధికారి శ్రీమతి డి. సునంద గారు మాట్లాడుతూ, మానవ అక్రమ రవాణా సమాజానికి తీవ్రమైన ముప్పని పేర్కొన్నారు. పేదరికం, నిరక్షరాస్యత, తప్పుడు ఉద్యోగాలు, వివాహాలు, విద్య పేరుతో ఇచ్చే తప్పుడు హామీలను ఆసరాగా చేసుకుని మహిళలు, బాలికలు, చిన్నారులను అక్రమ రవాణాకు గురిచేస్తున్నారని తెలిపారు.విద్యార్థులు, తల్లిదండ్రులు అపరిచిత వ్యక్తుల మాటలను నమ్మరాదని, ఉద్యోగం, విద్య లేదా ఇతర అవకాశాల పేరుతో ఎక్కడికైనా వెళ్లే ముందు పూర్తి వివరాలు తెలుసుకోవాలని సూచించారు. ఎలాంటి అనుమానాస్పద పరిస్థితులు కనిపించినా వెంటనే పోలీసు శాఖ, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ లేదా చైల్డ్ హెల్ప్‌లైన్--1098కు సమాచారం అందించాలని కోరారు.ఈ సందర్భంగా పోక్సో చట్టం, బాల్య వివాహాల నిషేధ చట్టం, మిషన్ వాత్సల్య, సఖి వన్ స్టాప్ సెంటర్, భరోసా కేంద్రం, చైల్డ్ హెల్ప్‌లైన్--1098, అలాగే మహిళా, శిశు సంక్షేమ శాఖ ద్వారా అందిస్తున్న రక్షణ, సంరక్షణ మరియు పునరావాస సేవల గురించి విద్యార్థినులకు సమగ్రంగా వివరించారు. సురక్షితమైన జీవనం కోసం స్వీయ రక్షణ, అప్రమత్తత, విద్య యొక్క ప్రాముఖ్యత మరియు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు.మానవ అక్రమ రవాణా నిర్మూలనలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, అనుమానాస్పద సంఘటనలను వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని, సమాజంలో అవగాహన కల్పించడంలో విద్యార్థులు కూడా భాగస్వాములు కావాలని జిల్లా సంక్షేమ అధికారి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డీసీపీఓ శ్రీ నరసింహ, ఎస్ఐ శ్రీ రామకృష్ణ, ఎక్సైజ్ ఎస్ఐ శ్రీమతి మమత, డీహెచ్ఈడబ్ల్యూ కోఆర్డినేటర్ శ్రీమతి సరోజ, సఖి సెంటర్ అడ్మినిస్ట్రేటర్ శ్రీమతి అరుణ, చైల్డ్‌లైన్ కోఆర్డినేటర్ శ్రీ శివలీల, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి స్వప్న, ఉపాధ్యాయులు, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ సిబ్బంది, ఇతర అధికారులు మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలతో ప్రయాణికులకు ఇక్కట్లు....

- కుండపోత వర్షానికి చీకు - పెల్లి గొల్లగూడెం డైవర్షన్ రోడ్డు పూర్తిగా మునిగింది..

- వందలాది మంది ప్రయాణికులకు ఇబ్బందులు -..

- ప్రత్యామ్నాయ మార్గం కోసం ప్రజల డిమాండ్..



- .ములుగు జిల్లా వాజేడు (లోకల్ గైడ్ )- : ములుగు జిల్లా వాజేడు మండలం లో గడిచిన 12 గంటలుగా కురుస్తున్న భారీ వర్షాలకు చీకు, పెల్లి గొల్లగూడెం గ్రామాల మధ్య ఉన్న డైవర్షన్ రోడ్డు పూర్తిగా నీట మునిగింది. వాగుల నుండి వచ్చిన వరద నీరు రోడ్డుపైకి చేరడంతో రాకపోకలు పూర్తిగా స్తంభించాయి.ఈ డైవర్షన్ రోడ్డు చీకు, పెల్లి గొల్లగూడెం తో పాటు చుట్టుపక్కల ఉన్న కొత్తపల్లి, రామాపురం, లక్ష్మీనగర్ గ్రామాలకు ప్రధాన రహదారికి కలిపే కీలకమైన మార్గం. రోడ్డుపై 2.5 నుండి 3 అడుగుల మేర నీరు ప్రవహిస్తుండటంతో బస్సులు, లారీలు, ఆటోలు, ద్విచక్ర వాహనాలు ఏవీ ముందుకు వెళ్లలేకపోతున్నాయి. ఉదయం నుండి వందలాది మంది ఉద్యోగులు, విద్యార్థులు, రైతులు ఈ రోడ్డు వద్ద గంటల తరబడి నిలబడి ఇబ్బందులు పడ్డారు.ప్రజల అవస్థలుస్థానిక రైతు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ "మా పొలాలు ఈ రోడ్డు అవతలే ఉన్నాయి. పంటకు మందు కొట్టాలి, కూలీలను తీసుకెళ్లాలి. కానీ రోడ్డు మునిగిపోవడంతో ఏమీ చేయలేని పరిస్థితి. ప్రతి ఏటా వర్షం వస్తే ఇదే తంతు" అని ఆవేదన వ్యక్తం చేశారు. పెద్ద గొల్లగూడెం కు చెందిన కళాశాల విద్యార్థిని ప్రియాంక కాలేజీకి వెళ్లలేకపోతున్నాం. ఆటో వాళ్లు కూడా



ఈ రోడ్డు మీద నుండి రావడం లేదు" అని చెప్పింది.అధికారుల చర్యలుసమాచారం అందుకున్న వెంటనే తహశీల్దార్, ఎస్ఐ జక్కుల సతీష్ మరియు రెవెన్యూ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు. ప్రమాదం జరగకుండా ఉండేందుకు రోడ్డు రెండు వైపులా బారికేడ్లు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. ప్రజలు ఈ మార్గంలో ప్రయాణించవద్దని, దాదాపు 5 కి.మీ చుట్టి ఉన్న పాత గ్రామ రోడ్డును ప్రత్యామ్నాయంగా ఉపయోగించుకోవాలని సూచించారు. ఆర్ అండ్ బి అధికారులు మాట్లాడుతూ "వర్షం తగ్గిన వెంటనే జెసిబిలు, పంపుల సహాయంతో నీటిని తొలగిస్తాం. శాశ్వత పరిష్కారంగా ఇక్కడ కల్వర్ట్ నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాం" అని తెలిపారు.వాతావరణ హెచ్చరిక వాతావరణ శాఖ మరో 24 గంటల పాటు మోస్తరు నుండి భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతే 1070 డిజాస్టర్ కంట్రోల్ రూమ్ కు సమాచారం ఇవ్వాలని కలెక్టర్ సూచించారు.ప్రస్తుతం నీరు కొద్దికొద్దిగా తగ్గుతున్నప్పటికీ రోడ్డుపై బురద, రాళ్లు ఉండటంతో రాకపోకలు పునరుద్ధరణకు మరికొంత సమయం పట్టే అవకాశం ఉంది...

## విద్యార్థుల్లో సైబర్ భద్రతపై అవగాహన

-- డీపీఎస్ నాచారం పాఠశాలలో సైబర్ అవేర్‌నెస్ కార్యక్రమం




మేడ్చల్ జిల్లా ప్రతినిధి, లోకల్ గైడ్, జూలై 29:-విద్యార్థుల్లో సైబర్ నేరాల పట్ల అప్రమత్తత పెంపొందించేందుకు నాచారం పోలీసులు, మల్కాజిగిరి సెక్యూరిటీ కౌన్సిల్ సంయుక్త ఆధ్వర్యంలో డీపీఎస్ నాచారం పాఠశాలలో బుధవారం సైబర్ అవేర్‌నెస్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు ఆన్‌లైన్ మోసాలు, సైబర్ నేరాల నుంచి రక్షణ పొందే మార్గాలు, సురక్షిత ఇంటర్నెట్ వినియోగం, సోషల్ మీడియా భద్రత, వ్యక్తిగత సమాచారాన్ని గోప్యంగా ఉంచుకోవాల్సిన అవసరం, అనుమానాస్పద లింకులు, ఫోన్ కాల్స్, సందేశాల పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అంశాలపై పోలీసులు అవగాహన కల్పించారు.అదేవిధంగా, సైబర్ నేరాలకు గురైన వెంటనే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని, సమయానికి స్పందించడం ద్వారా నష్టాన్ని నివారించే అవకాశం ఉంటుందని వివరించారు.విద్యార్థులు డిజిటల్ ప్రపంచంలో బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ సురక్షితమైన ఆన్‌లైన్ అలవాట్లు అలవరచుకోవాలని అధికారులు సూచించారు.సైబర్ నేరాల నివారణ, ప్రజల్లో అవగాహన పెంపు, సురక్షిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా మల్కాజిగిరి పోలీసులు ఇటువంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## శ్రీరామ్ సాగర్‌కు జలకళ... పెరుగుతోన్న వరద



నిజామాబాదు జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), జూలై 29: గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో ఉత్తర తెలంగాణ వరప్రదాయని శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి వరద నీరు వచ్చి చేరుతుంది. గతేడాదితో పోలిస్తే ఆలస్యంగా ఇన్?ఫ్లో వస్తున్నా.. వర్షాలతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ప్రాజెక్టులోకి 4,051 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతోంది. శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు పూర్తి నీటిమట్టం 1,091 అడుగులు,80.5 టీఎంసీలు కాగా ప్రస్తుతం ప్రాజెక్టులో 1,065 అడుగులు,16.405 టీఎంసీలుగా ఉంది. గతేడాది ఇదే సమయానికి ప్రాజెక్టులో 1,075 అడుగులు, 32.897 టీఎంసీల నీటి నిలువ ఉంది. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది ప్రాజెక్టులో 16 టీఎంసీలు తక్కువగా నీటి నిల్వ ఉంది. కాగా ప్రస్తుతం వర్షాలు కురుస్తూ.. వరద నీరు చేరుతుండడంతో ప్రాజెక్ట్? పరిధిలోని ఆయకట్టు రైతులు ఖరీఫ్ పంటలకు సిద్ధమవుతున్నారు.

## గ్రామసభల నిధులు కార్యదర్శులకు చెల్లించాలి - బిఆర్ఎస్ మాజీ మీడియా ఇంచార్జి గుడివాడ శ్రీహరి




ములుగు జిల్లా మంగపేట (లోకల్ గైడ్ )మంగపేట మండలంలో నిర్వహించిన గ్రామసభల ఖర్చుల కోసం ప్రభుత్వం మంజూరు చేసిన నిధులను వెంటనే పంచాయతీ కార్యదర్శులకు అందజేయాలని బిఆర్ఎస్ మాజీ మీడియా ఇంచార్జి గుడివాడ శ్రీహరి డిమాండ్ చేశారు.?మండలంలోని 25 గ్రామపంచాయతీల్లో 'ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక' కింద గ్రామసభల నిర్వహణకు పంచాయతీకి ?10,000 చొప్పున మొత్తం ?2.50 లక్షలు మంజూరయ్యాయి. అయితే ఈ నిధులను ఒక మండల స్థాయి అధికారి తన వద్దే ఉంచుకుని, కార్యదర్శులకు ఇవ్వడం లేదని ఆయన ఆరోపించారు. ఒకవైపు వేతనాల ఆలస్యం, సొంత ఖర్చులతో సతమతమవుతున్న కార్యదర్శులను అధికారులు ఇబ్బందులకు గురిచేయడం సరికాదన్నారు. ప్రభుత్వం స్పందించి, జిల్లా పంచాయతీ అధికారి మరియు కలెక్టర్ వెంటనే ఆ నిధులు కార్యదర్శులకు అందేలా చర్యలు తీసుకోవాలని శ్రీహరి కోరారు.

## డ్రైనేజీ లేక ఇళ్లలోకి వరద నీరు. మాజీ సర్పంచ్ ఇంట్లోకి వర్షపు నీటి ప్రవాహం

నాగారం గ్రామంలో వర్షం వస్తే చాలు.. ప్రజలకు కష్టాలే కష్టాలు



ములుగు జిల్లా వాజేడు (లోకల్ గైడ్ )అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా మారిన డ్రైనేజీ సమస్య.. తక్షణమే శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్వాజేడు మండలం, నాగారం లోరాత్రి కురిసిన భారీ వర్షం నాగారం గ్రామంలో తీవ్ర ఇబ్బందులను మిగిల్చింది. భారీ వర్షపు నీరు బయటకు వెళ్లేందుకు సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ బోధ బోయిన కృష్ణ నివాసంలోకి భారీగా వర్షపు నీరు చేరింది. దీంతో ఇల్లు పూర్తిగా జలమయంగా మారి, ఇంట్లోని సామగ్రి తడిసిపోవడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.గ్రామంలో కనీస డ్రైనేజీ సౌకర్యం లేకపోవడంతో వర్షం కురిసిన ప్రతిసారీ ఇదే పరిస్థితి నెలకొంటోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షపు నీరు వెళ్లేందుకు సరైన మార్గం లేకపోవడంతో రోడ్లపై, ఇళ్ల పరిసరాల్లో నీరు నిలిచిపోయి చివరకు ఇళ్లలోకి చేరుతోందని గ్రామస్తులు వాపోతున్నారు. ప్రతి వర్షాకాలంలో సమస్య పునరావృతమవుతున్నా అధికారులు శాశ్వత పరిష్కారం చూపకపోవడంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి.మాజీ సర్పంచ్ ఇంటికే రక్షణ లేకపోతే సామాన్య ప్రజల పరిస్థితి ఏమిటని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించాల్సిన అధికారులు ఇప్పటికైనా స్పందించి నాగారం గ్రామంలోని డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నారు.భారీ వర్షాల కారణంగా నష్టపోయిన కుటుంబాలను అధికారులు తక్షణమే గుర్తించి, నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహాయం అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు. నాగారం గ్రామంలో తక్షణమే డ్రైనేజీ నిర్మాణం చేపట్టి, వర్షపు నీరు సాఫీగా వెళ్లేలా శాశ్వత చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.వర్షం వచ్చిన ప్రతిసారీ ఇళ్లలోకి నీరు.. ప్రజలు అవస్థలు పడుతున్నా అధికారుల్లో చలనం లేకపోవడంపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యను పరిశీలించి, తాత్కాలిక చర్యలతో సరిపెట్టకుండా శాశ్వత డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. నాగారం గ్రామ ప్రజల ఇబ్బందులకు వెంటనే పరిష్కారం చూపి, వర్షపు నీటి సమస్య నుంచి గ్రామానికి విముక్తి కల్పించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## మక్తల్ లో కుక్కల స్వైర విహారం 7మంది ఆస్పత్రి పాలు ప్రజల ఆందోళన



నారాయణపేట జూలై 29:మక్తల్ పట్టణంలో వీధి కుక్కలు స్వైర విహారం చేస్తూ ప్రజల్ని బెంబేలెత్తుతున్నారు.గత ఏడాది నుంచి పలుమార్లు మారిన మున్సిపల్ కమిషనర్ల దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లినా ఎలాంటి శాశ్వత పరిష్కా రం లభించలేదనీ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఉన్న మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ చైర్మన్ వెంటనే స్పందించి అమాయక ప్రజలు, విద్యార్థుల ప్రాణాలకు ఎలాంటి ప్రమాదం కలగకుండా తక్షణ చర్యలు తీసుకుని మక్తల్ మున్సిపాలిటీ ప్రజలకు భరోసా కల్పించా లని కోరుతున్నారు. మక్తల్ మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డులోని అనపల్లి వీధిలో మహేశ్వరి అనే మహిళపై వీధి కుక్క దాడి చేసి కరవడంతో తీవ్ర గాలం అయింది.ఆ సమయంలో ఆమె పక్కనే చిన్న పిల్లలు కూడా ఉండగా, వారిని ముందుగా సురక్షితంగా పక్కకు పంపించిన అనంత రం కుక్క ఆమెపై దాడి చేసింది.మహేశ్వరిని నారాయణపేట జిల్లా ఆసుపత్రికి తరలించగా, వైద్యులు ఆమెను మూడు రోజుల పాటు అడ్మిట్ కావాలని సూచించినట్లు తెలిసింది. మహేశ్వరిని కరిచిన అనంతరం ఇదే కుక్క మరో వ్యక్తిపై కూడా దాడి చేసింది. పతంజలి షాపుకు చెందిన బాలరాజ్ అనే వ్యక్తిని ఏకంగా మూడు చోట్ల కుక్క కరిచింది. ఆయన కూడా చికిత్స కోసం నారాయ ణపేట జిల్లా ఆసుపత్రికి వెళ్లారు. ప్రస్తుతం కుక్క కాటుకు గురైన ఇద్దరు బాధితులను మెరుగైన చికిత్స కోసం మహబూబ్ నగర్ జిల్లా ఆసుపత్రికి తరలించినట్లు సమాచా రం. ఇంకా ఎంతమంది కుక్క కాటుకు గురవుతు న్నారో తెలియని పరిస్థితి నెలకొంది. ఈ ఘటన ప్రజ ల్లో తీవ్ర భయాందోళనలకు కారణమైంది.బుధవారం జరిగిన ఘటనపై పట్టణ బిజెపి కార్యదర్శి బ్యాటరీ రాజు వెంటనే మక్తల్ మున్సిపల్ కమిషనర్ రాజయ్య కు ఫోన్ చేసి పూర్తి వివరాలు తెలియ జేశాను. ఈ సమస్యపై తక్షణ చర్యలు తీసుకో వాలని కోరాను. దీనికి స్పందించిన మున్సిపల్ కమిషనర్ రాజయ్య ఈ అంశాన్ని తప్పకుండా మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో చర్చించి అవసరమైన చర్యలు తీసుకుంటాము" అని హామీ ఇచ్చారు. ప్రజల భద్రత దృష్ట్యా ఆ హామీని వెంటనే అమలు చేసి, వీధి కుక్కల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు.మక్తల్ పట్టణంలో వీధి కుక్కల సమస్య రోజురోజుకూ తీవ్రమ వుతోందని నేను గత ఏడాది నుంచే సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజల దృష్టికి, అధికారుల దృష్టికి తీసుకువస్తున్నాననని తెలిపారు. గతంలో పనిచేసిన మున్సిపల్ కమిషనర్లకు కూడా ఎన్నోసార్లు ఈ సమస్యను వివరించి, ప్రజలకు ప్రమా దం ఏర్పడే అవకాశం ఉందని తెలియజేశాను కానీ అప్పట్లో అధికారులు కొద్ది రోజుల్లోనే వీధి కుక్కల సమస్యపై చర్యలు తీసుకుని, అవసరమైన వైద్య చికిత్స అందించి, సురక్షితమైన ప్రాంతాలకు తరలిస్తామని హామీ ఇచ్చారు. అయితే ఆ హామీ నేటి వరకు అమలు కాలేదు.దీని ఫలితంగా ఇప్పటికే ఎంతోమంది కుక్కల దాడులకు గుర య్యారు. ప్రతిరోజూ ఇద్దరు, ముగ్గురు చొప్పున ఎక్కడో ఒకచోట కుక్కల దాడులు జరుగుతూనే ఉన్నాయి.అందువల్ల ప్రస్తుతం ఉన్న మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ చైర్మన్ వెంటనే స్పందించి మున్సిపల్ కార్యాలయం నుంచి తక్షణ చర్యలు చేపట్టి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, అలాగే వీధి కుక్కల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే విధంగా చర్యలు తీసుకోవాలనీ కోరారు.ఇకపై అమాయక ప్రజలు, చిన్నారులపై కుక్కల దాడులు జరగకుం డా కఠిన చర్యలు తీసుకో వాలని మక్తల్ మున్సిపా లిటీ ప్రజలు కోరుతున్నారు. ఈ సమస్యపై తక్షణమే స్పందించి, వీధి కుక్కల బెడద నుంచి అమాయక ప్రజలను, చిన్నారులను కాపాడాలని మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ చైర్మన్‌ను విజ్ఞప్తి చేశారు.

## పట్టుపురుగుల పెంపకంతో రైతులకు అధిక ఆదాయం - - పట్టు సాగుపై దృష్టి సారించాలి: కలెక్టర్ కె. హైమావతి




సిద్దిపేట, జూలై 29(లోకల్ గైడ్): వ్యవసాయ అనుబంధ రంగాల్లో అత్యధిక ఆదాయం సమకూర్చే పట్టుపురుగుల పెంపకంపై జిల్లా రైతులు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి పిలుపునిచ్చారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పట్టు పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన "మేరా రేషన్ మేరా అభియాన్-2.0 (నా పట్టు నా అభిమానం 2.0)" జిల్లా స్థాయి భాగస్వామ్య వర్గాల సంప్రదింపుల సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.జిల్లాలో ప్రస్తుతం 1,313 ఎకరాల్లో 482 మంది రైతులు మల్బరీ సాగు చేస్తున్నారని, 2026-27 సంవత్సరానికి నిర్దేశించిన 200 ఎకరాల లక్ష్యంలో ఇప్పటికే 42 ఎకరాలు సాగులోకి వచ్చాయని తెలిపారు. ఎల్ నినో పరిస్థితుల నేపథ్యంలో రైతులను పట్టు పరిశ్రమ వైపు ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు.పట్టుపురుగుల పెంపకానికి సిద్దిపేట జిల్లా అనుకూలమని, మార్కెటింగ్ అవకాశాలు కూడా మెరుగ్గా ఉన్నాయని కలెక్టర్ పేర్కొన్నారు. ఒక ఎకరం వరి సాగుకు అవసరమైన నీటితో రెండు ఎకరాల మల్బరీ సాగు చేయవచ్చని, సంవత్సరానికి ఐదు సార్లు పంట చేతికొచ్చి ఎకరానికి రూ.2 నుంచి రూ.3 లక్షల వరకు ఆదాయం పొందే అవకాశం ఉందని వివరించారు.జిల్లాలో ఇప్పటికే విజయవంతంగా పట్టు సాగు చేస్తున్న రైతులు ఇతర రైతులకు అవగాహన కల్పించాలని, అవసరమైతే పట్టుపురుగుల మార్కెటింగ్ కోసం భూమి కేటాయిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. అలాగే రైతులు విబీజీ రాంజీ పథకం ద్వారా ఉచితంగా ఫామ్ పాండ్లు నిర్మించుకుని భూగర్భ జలాలను పెంపొందించుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో రాష్ట్ర నోడల్ అధికారులు లత, తిరుపం రెడ్డి, పట్టు పరిశ్రమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఇంద్రసేనారెడ్డి, శాఖ అధికారులు, పట్టు రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా సంతు రావిదాస్ దీపాస్తవ కార్యక్రమం.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్.బీజేపీ కార్యాలయంలో బుధవారం సంతు రావిదాసు దీపస్తవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు బాకి నరసింహ పాల్గొని సంతు రావిదాసు సేవలను స్మరించుకుంటూ నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి ,ఎస్సీ మోర్చా సీనియర్ నాయకులు చింత ముత్యాలరావు , బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పోతే పాక లింగస్వామి., ఎస్సీ మోర్చా మాజీ జిల్లా అధ్యక్షులు పెరిక ముని కుమార్. ,బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మోహన్ రెడ్డి.,బిజెపి టూ టౌన్ అధ్యక్షులు మిర్యాల వెంకన్న . బిజెపి నల్గొండ మండల అధ్యక్షులు అనిల్ కుమార్., బిజెపి కార్యాలయ కార్యదర్శి మంగళపల్లి కిషన్., అక్కన్న పెల్లి బలరాం బిజెపి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ శివ.,బిజెపి వన్ టౌన్ కన్వీనర్ పెరిక నరసింహ. బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు దాసరి వెంకన్న. తిరందాస్ కనకయ్య . కందుకూరు సుధాకర్. మండల ఉపాధ్యక్షులు చింతపల్లి వెంకన్న. మండల సీనియర్ నాయకులు పనస సురేష్ చామకూరు మహేష్ ఎస్సీ మోర్చా టౌన్ అధ్యక్షులు రవికుమార్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని దీపాలను వెలిగించి ఘనంగా నివాళులర్పించారు.

## ప్రముఖ యోగ గురువు రాపోలు వెంకటేశ్వర్లుకు ఘన సత్కారం



నల్లగొండ, ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్.గురు పూర్ణిమ సందర్భంగా నిత్య యోగ సాధకుల ఆధ్వర్యంలో నల్లగొండ బీజేపీ కార్యాలయంలో గత 8 ఏండ్లుగా ఉచితంగా నిత్య యోగ సాధనను అందిస్తూ వందలాది మందికి ఆరోగ్య అవగాహన కల్పిస్తున్న ప్రముఖ యోగ గురువు రాపోలు వెంకటేశ్వర్లు ని శాలువా కప్పి, పూలదండలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా యోగ సాధకులు మాట్లాడుతూ, యోగను ప్రజల దైనందిన జీవితంలో భాగంగా మార్చేందుకు గురువు రాపోలు వెంకటేశ్వర్లు గత 8 ఏళ్లుగా ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండా ప్రతిరోజూ ఉచితంగా యోగ శిక్షణ అందించడం అభినందనీయమని కొనియాడారు. ఆయన సేవలు మరెంతో మందికి ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు.గురువుకూడా యోగ ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని, ప్రతి ఒక్కరూ నిత్య జీవితంలో యోగను అలవాటు చేసుకోవాలని సూచించారు..ఈ కార్యక్రమంలో యోగ ఇన్‌స్ట్రక్టర్ నరేందర్, నిత్య యోగ సాధకులు పిల్లి రామరాజు, చింత శివరామకృష్ణ, వనమ శ్రవణ్, గార్లపాటి శేఖర్, పోగుల రమేష్, కారింగు శ్రీనివాస్, ఆర్. ఆకాష్, రామలింగయ్య, వెంకట్ రెడ్డి, ప్రకాష్, కారింగు వెంకన్న, కుషల్ తదితరులు పాల్గొన్నారు.

# నిజామాబాదు జిల్లాలో సీఎంఆర్? మాయం... మిల్లర్లపై చర్యలకు రంగం సిద్ధం...



నిజామాబాదు జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), జూలై 29: ఉమ్మడి నిజామాబాదు జిల్లాలో కొందరు మిల్లర్లు ధాన్యాన్ని పక్కదారి పట్టించారు. అలాంటి వారిపై చర్యలకు అధికారులు సిద్ధం అవుతున్నారు. రైతుల వద్ద నుంచి సేకరించిన ధాన్యాన్ని మిల్లింగ్ చేసి, పౌరసరఫరాల శాఖకు బియ్యం రూపంలో అప్పగించాల్సి ఉంది. కానీ, జిల్లాలోని కొందరు రైస్ మిల్లర్లు ప్రభుత్వం ఇచ్చిన ధాన్యాన్ని దర్జాగా బ్లాక్ మార్కెట్‌లో విక్రయించుకుంటూ రూ. కోట్లు సొమ్ము చేసుకుంటున్నారు. ఇన్నాళ్లూ రాజకీయ ఒత్తిళ్లు, అధికారుల నిర్లక్ష్యంతో సాగిన ఈ దోపిడీపై ప్రస్తుతం పౌరసరఫరాలు, విజిలెన్స్ అధికారులు ఉక్కుపాదం మోపుతున్నారు. వరుసగా రైస్ మిల్లులపై ఆకస్మిక దాడులు చేస్తూ మిల్లర్ల అక్రమాలను వెలికితీస్తున్నారు.

### మూడేళ్లుగా అదే తంతు..

గత నాలుగైదేళ్లుగా సీజన్ల వారీగా ప్రభుత్వం కేటాయించిన ధాన్యాన్ని మిల్లింగ్ చేసి సీఎంఆర్ కింద ప్రభుత్వానికి తిరిగి ఇవ్వాల్సి ఉంది. కానీ, కొందరు అక్రమార్కులు ఆ బియ్యాన్ని బహిరంగ మార్కెట్లో అమ్మేసుకున్నారు. నిబంధనల ప్రకారం ప్రతీ సీజన్ ముగియగానే సీఎంఆర్ లెక్కలు తేల్చి, మిల్లులపై ఒత్తిడి తెచ్చి బియ్యాన్ని రాబట్టాల్సిన పౌరసరఫరాల శాఖ అధికారులు ఇన్నాళ్లూ తీవ్ర నిర్లక్ష్యం వహించారు. దీనికితోడు ప్రజాప్రతినిధుల మద్దతు ఉండటంతో మిల్లర్లు ఆడింది ఆటగా మారింది. ఇటీవల సివిల్ సప్లై, విజిలెన్స్ అధికారులు జిల్లాలోని పలు రైస్ మిల్లులపై నిర్వహించిన ఆకస్మిక దాడుల్లో షాకింగ్ విషయాలు వెలుగులోకి వచ్చాయి. నిజామాబాదు నగర శివారులోని కాలూర్?లో గల శ్రీ సిద్ధి రామేశ్వర ఆగ్రో ఇండస్ట్రీస్?లో నిర్వహించిన తనిఖీల్లో 2022--23 యాసంగి నుండి 2025--26 రబీ సీజన్ల వరకు ఏకంగా 2,03,688 క్వింటాళ్ల ధాన్యాన్ని పౌరసరఫరాల శాఖకు అందించకుండా మాయం చేసినట్లు అధికారుల తనిఖీల్లో తేలింది. అట్టి ఎఅశ్రీశ్రీఖతీబ??సుమారు రూ. 66.12 కోట్ల ప్రజాధనాన్ని స్వాహా చేసినట్లు నిర్ధారించిన అధికారులు, మిల్లు నిర్వాహకుడు రామర్తి శ్రవణ్ పై కేసు నమోదు చేశారు. అలాగే బోధన్? మండలం సాలూర లోని ?సాయి లక్ష్మి ఆగ్రో ఇండస్ట్రీస్? లో విజిలెన్స్ అధికారులు జరిపిన దాడిలో ఈ మిల్లుకు కేటాయించిన ధాన్యంలో రూ.4.31 కోట్ల విలువైన 19,631 క్వింటాళ్ల ధాన్యం/బియ్యం ప్రభుత్వానికి ఇవ్వకుండా పక్కదారి పట్టించినట్లు తేలింది. దీంతో ఈ మిల్లుపై కూడా కేసు నమోదు చేశారు. సి ఎం ఆర్ బియ్యం అక్రమణకు పాల్పడినబోధన్ నియోజకవర్గానికి చెందిన ఓ మాజీ ప్రజాప్రతినిధి తన బంధువుల పేర్లతో నడుపుతున్న 11 రైస్ మిల్లుల్లో ఇప్పటివరకు రూ.58 కోట్లకు పైగా సీఎంఆర్ పెండింగ్‌లో ఉంది. గతంలో అధికారులు తనిఖీలకు వచ్చినప్పుడల్లా సదరు నేత తన రాజకీయ ప్రభావంతో చర్యలు తీసుకోకుండా మేనేజ్ చేసినట్లు తెలుస్తోంది. ?ప్రతి ఏడాది ప్రభుత్వం నిర్ణీత గడువులోగా సీఎంఆర్ పూర్తి చేయాలని ఆదేశిస్తున్నప్పటికీ, చాలామంది మిల్లర్లు ఆ నిబంధనలను బేఖాతరు చేస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. రాజకీయ నాయకుల ద్వారా సంబంధిత అధికారుల పై ఒత్తిడి తెచ్చి తనిఖీలు జరగకుండా అడ్డుకునేవారనే ఆరోపణలు ఉన్నాయి. అయితే తాజాగా అధికారులు జిల్లా కలెక్టర్? సూచనల మేరకు డిఫాల్టర్? రైస్?మిల్లుల పై కొరడా ఝులిపిస్తున్నారు. ఇప్పటికైనా రూ.కోట్లల్లో బకాయి పడ్డ రైస్?మిల్లుపై కఠిన చర్యలు తీసుకుంటారా.. లేదా మధ్యలోనే వదిలేస్తారా అనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. అధికారులు ఎలాంటి చర్యలు తీసుకొంటారో వేచిచూడాల్సిందే.

### మిల్లర్లపై
### ఆర్?ఆర్? యాక్ట్? ప్రయోగం..!

దీనికి సంబంధించి తాజాగా విజిలెన్స్? అధికారులు డిఫాల్టర్? రైల్?మిల్లులపై ఆర్?ఆర్? చట్టం ప్రయోగించే అవకాశం ఉంది. ఏళ్లుగా దర్జాగా ప్రభుత్వం ధాన్యాన్ని మింగేసి రూ.కోట్లు సంపాదించిన అక్రమార్కులపై చర్యలకు అధికారులు ఉపక్రమిస్తున్నట్లుగా తెలుస్తోంది. ఈ చట్టం కింద అవసరమైతే ఆస్తుల జప్తు, బ్యాంకు ఖాతాలపై చర్యలు లేదా ఇతర చట్టపరమైన రికవరీ ప్రక్రియలు చేపట్టే అవకాశం ఉంటుంది. అయితే ఇదంతా ముందే ఊహించిన సదరు రైస్?మిల్లర్లు చట్టంలోని లొసుగులను పసికట్టి తప్పించుకునే ప్రయత్నాలు చేస్తున్నట్లుగా సమాచారం.

## వి ఎచ్ పి,బజరంగ్ ఆధ్వర్యంలో ఘనంగా వ్యాస పూర్ణిమ



నారాయణపేట జూలై 29:నారాయణపేట జిల్లా మక్తల్ మండలం పసుపుల గ్రామం శ్రీ దత్తాత్రేయ మందిరంలో నిత్య పరిపూర్ణానంద స్వామి,కృష్ణ మండలం టైరోడ్ ఓంకార్ ఆశ్రమం వ్యాస పూర్ణిమ సందర్భంగా ఓంకార్ ఆశ్రమ పీఠాధిపతి ఓంకార నంద స్వామిని విశ్వహిందూ పరిషత్ ప్రఖండ అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్, బజరంగ్ దళ్ జిల్లా కో కన్వీనర్ భీమేష్, ప్రఖండ సంయోజక్ రాహుల్, ఘనంగా సన్మానించారు. 84 లక్షల జీవరాసుల్లో మానవ జన్మ ఉత్తమమైన ది అని మానవ జన్మంలో గురువుల సాధుసంతుల సాంగత్యం ఎంతో అవసరం ఉందని వారి ద్వారా మోక్ష ప్రాప్తి జరుగుతుందని ప్రతి ఒక్క ప్రాణిని నీ పరమాత్మగా భావించి ప్రతి ఒక్క ప్రాణి పట్ల దయగలి ఉండాలని సనాతన హిందూ ధర్మం నేర్పుతుంద న్నారు .ఇది ఒక ధర్మమని ఇది ఒక మతం కాదని అన్నారు. ఏ అన్య మతా లకు ప్రార్థన మందిరాలు ఒకే విధంగా ఉంటాయి అవి వారి యొక్క మత చిన్నాలను చూపిస్తుంటా యి ఈ హిందూ ధర్మంలో ఏ ఒక్క ప్రార్థన మందిరాలు ఒకే విధంగా ఉండవని వివిధ రకాలుగా ఉంటాయ ని కనుక ఇది హిందూ ధర్మం అని ఇది ఒక మతం కాదని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమం భక్తులు తదితరులు పాల్గొన్నారు

## దళితునికి టి ఆర్ ఎస్ మండల అధ్యక్ష పదవి



నారాయణపేట జూలై 29:తెలంగాణ రక్షణ సేన అధినేత్రి కల్వకుంట్ల కవిత ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా పార్టీ అధ్యక్షు లు గవినోళ్ల శ్రీనివాస్ మద్దూరు మండలం, నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన దళిత సామాజిక వర్గానికి చెందిన మరికేంటి రవి కుమార్ మద్దూరు మండల పార్టీ అధ్యక్షులుగా నియముంచారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు రవి కుమార్ మాట్లాడుతూ నన్ను నమ్మి ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన నాకు అధ్యక్ష పదవి ఇచ్చిన మా పార్టీ అధ్యక్షు రాలు కవితకు , జిల్లా అధ్యక్షులు గవినోళ్ల శ్రీనివాస్ కు, జిల్లా యూత్ అధ్యక్షులు మనోజ్ గౌడ్ కు , కొత్తపల్లి మండల అధ్యక్షులు శివశంకర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పార్టీ కోసం, పార్టీ సిద్ధాంతాల కోసం అహర్నిశలు కృషి చేస్తాననీ .ప్రతి గ్రామంలో పార్టీ జెండా ఎగురవేస్తామని గ్రామ గ్రామాన కమిటీలు వేసి పార్టీని ముందుకు నడిపిస్తానన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరు (6)గ్యారం టీ పథకాలలో పూర్తిగా విఫలం అయిందనీ రాను న్న రోజుల్లో పెద్ద ఎత్తున మద్దూరు మండలం నుంచి రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు వంచర్ల మాధవ్ ,భాను ప్రకాష్ గౌడ్, గాటని ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## హోంగార్డ్ కుటుంబానికి ఆర్థిక సాయం చెక్కును అందచేసిన సిపి...శ్వేత



హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూలై29(లోకల్ గైడ్ న్యూస్):ఆకస్మికంగా మరణించిన హోంగార్డ్ కుటుంబానికి వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత ఐపిఎస్ చేతుల మీదుగా ఐదు లక్షల ఆర్థిక సాయం చెక్కును బుధవారం సీపీ కార్యాలయంలో అందజేశారు. రాష్ట్ర పోలీస్ శాఖకు సహాయ సహకారాలను అందిస్తున్న హోంగార్డ్స్ ఆకస్మికంగా గాని లేదా ప్రమాదాల్లో మరణిస్తే సిబ్బంది కుటుంబాల సంక్షేమాన్ని దృష్టిలో వుంచుకొని, మరణించిన హోంగార్డ్స్ కుటుంబాలకు ఐదు లక్షల రూపాయల ఆర్థిక సాయాన్ని అందించాలని రాష్ట్ర పోలీస్ విభాగం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో భాగంగా దుగ్గొండి పోలీస్ స్టేషన్ పరిధిలో హోంగార్డ్ గా విధులు నిర్వహిస్తూ గత ఏడాది ఆకస్మికంగా మరణించిన పి. శ్రీనివాస్ రెడ్డి భార్యకు పోలీస్ కమిషనర్ ఆర్థిక చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎ.ఆర్ అదనపు డీసీపీ శ్రీనివాస్, హోంగార్డ్స్ ఆర్ ఐ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## సాయిబాబా కృపతో నియోజకవర్గ ప్రజలకు శుభం కలగాలి

మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

భక్తిశ్రద్ధలతో గురు పూర్ణిమ వేడుకల్లో పాల్గొన్న అంజయ్య యాదవ్, బీఆర్ఎస్ శ్రేణులు



( లోకల్ గైడ్ షాద్నగర్ )షాద్ నగర్ పట్టణంలోని సాయిబాబా దేవాలయంలో గురు పూర్ణిమ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాయిబాబా వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, రాష్ట్ర, నియోజకవర్గ ప్రజలందరూ సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు, భక్తులు మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్‌కు స్వాగతం పలికి ఆశీర్వాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వంకాయల నారాయణరెడ్డి, కౌన్సిలర్లు జి.టి వసంత శ్రీనివాస్, శారద శేఖర్, జయలక్ష్మి కిషోర్, గోపాల్, ఎస్పీ శివ, మాజీ కౌన్సిలర్లు వెంకట్రాం రెడ్డి, చిన్న యాదగిరి, నాయకులు నక్కల వెంకటేష్ గౌడ్, బిక్షపతి, ప్రేమ్ కుమార్ గౌడ్, గుండు అశోక్, రాఘవేందర్ గౌడ్, పులిజాల నవీన్, వెంకటేష్, నవీన్, శ్రీకాంత్ తదితరులు సాయిబాబా భక్తులు మరియు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## వరద ప్రభావిత ప్రాంతాల్లో అధికారుల పరిశీలన ప్రజలకు అవగాహన కల్పించిన ఎంపీడీఓ ఎస్ఐ



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి జూలై 29 (లోకల్ గైడ్ తెలంగాణ)పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం కొలనూర్ గ్రామంలో ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో వరద ప్రభావిత ప్రాంతాలను ఓదెల ఎంపీడీఓ శ్రీ అనిల్ రెడ్డి పోత్కపల్లి ఎస్ఐ శ్రీ సనాత్ కుమార్ బుధవారం ఉమ్మడిగా క్షేత్రస్థాయిలో పరిశీలించారు.గ్రామంలోని రోడ్లు, కాజ్‌వేలు (క్యూల్వెర్ట్స్) వర్షపు నీరు నిలిచిపోయిన లోతట్టు ప్రాంతాలను వారు ప్రత్యక్షంగా సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. వర్షపు నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్న చోట్ల ప్రజలు, వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.?ప్రధాన ముఖ్యాంశాలు హెచ్చరికలు?అప్రమత్తత అవసరం వాగులు, వంకలు ఉప్పొంగి ప్రవహిస్తున్నందున కల్వర్టులు, వరద నీరు పారే రహదారులను దాటే ప్రయత్నం చేయవద్దని ప్రజలను కోరారు.?పిల్లల సంరక్షణ చిన్న పిల్లలను ప్రమాదకర ప్రాంతాలు నీటి ప్రవాహాల వద్దకు వెళ్లకుండా తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు.?అత్యవసర సహాయం ఏ విధమైన అత్యవసర పరిస్థితి ఎదురైనా వెంటనే స్థానిక అధికారులు లేదా పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు స్పష్టం చేశారు.?ఈ పర్యటనలో అధికారులతో పాటు స్థానిక సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

## న్యూ మోడల్ బ్రీజా కార్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

ఆవిష్కరణలో పాల్గొన కౌన్సిలర్స్,బీఆర్ఎస్ నాయకులు,యాజమాన్యం





( లోకల్ గైడ్ షాద్ నగర్ ) ప్రముఖ మారుతి సుజుకి డీలర్ శ్రీ జయరామ మోటార్స్ షాద్ నగర్ లోని చటాన్ పల్లిలో గల షోరూమ్‌లో న్యూ బ్రీజా కార్ ఆవిష్కరణ సందర్భంగా పూజా కార్యక్రమం అనంతరం సరికొత్త న్యూ మోడల్ మారుతి సుజుకి బ్రీజా కారును ఉమ్మడి మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సి నవీన్ రెడ్డి మాట్లాడుతూ మారుతి సుజుకి సంస్థ భారతీయ వాహన రంగంలో దశాబ్దాలుగా మిడిల్ క్లాస్ మరియు సామాన్య ప్రజల నమ్మకాన్ని సొంతం చేసుకుందని కొనియాడారు. మార్కెట్లోకి ఎలాంటి కొత్త మోడల్ తెచ్చినా,అది మైలేజ్ మరియు మెయింటెనెన్స్ పరంగా ప్రజలకు అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కౌన్సిలర్లు వాణి పాండురంగారెడ్డి,అశోక్ యాదవ్ మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్,మాజీ సర్పంచులు తాండ్ర విష్ణువర్ధన్ రెడ్డి,ప్రశాంత్ రెడ్డి బీఆర్ఎస్ నాయకులు శేరి శ్రీనివాస్ రెడ్డి, దినేష్ సాగర్,అన్వారీ రాజు పేపర్ శివ, మహేష్,యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్ గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలి: మంత్రి పొన్నం ప్రభాకర్




హుస్నాబాద్, జూలై 29(లోకల్ గైడ్): హుస్నాబాద్ మండలంలోని అన్ని గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించి, మంజూరైన అభివృద్ధి పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. బుధవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో తాగునీరు, వ్యవసాయం, విద్యుత్, రవాణా, రహదారులు, ఉపాధి హామీ, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, విద్య తదితర అంశాలపై శాఖల వారీగా సమీక్ష నిర్వహించారు.ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని మంత్రి హెచ్చరించారు. ముందస్తు సమాచారం లేకుండా సమావేశానికి గైర్హాజరైన విద్యుత్ శాఖ ఏఈ తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, గ్రామ సభలకు కూడా హాజరు కాకపోవడం సరికాదన్నారు. శాతవాహన యూనివర్సిటీకి విద్యుత్ కనెక్షన్ ఆలస్యమైన అంశంపై అధికారులను నిలదీసి, వెంటనే కనెక్షన్ ఇవ్వాలని ఆదేశించారు.మండలానికి మంజూరైన 240 ఇందిరమ్మ ఇళ్లలో 210 ఇళ్ల నిర్మాణం కొనసాగుతోందని అధికారులు వివరించగా, మిగిలిన ఇళ్ల పనులను వెంటనే ప్రారంభించాలని, ఆలస్యం చేస్తే మంజూరులను రద్దు చేయాల్సి వస్తుందని మంత్రి హెచ్చరించారు. పనులు పూర్తి చేసిన గ్రామాలకు తదుపరి విడతలో అదనపు ఇళ్ల కేటాయింపులో ప్రాధాన్యం కల్పిస్తామని తెలిపారు.పొట్లపల్లి, పందిళ్ల, కోహెడ రూట్లలో తక్షణమే ఆర్టీసీ బస్సు సర్వీసులు ప్రారంభించాలని, హుస్నాబాద్ నియోజకవర్గంలో ఏ గ్రామం కూడా రవాణా సౌకర్యానికి దూరంగా ఉండకూడదని అధికారులకు స్పష్టం చేశారు.ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, రైతులను ఆరుతడి పంటలు, ఆయిల్ ఫామ్ సాగు వైపు ప్రోత్సహించాలని సూచించారు. ఉపాధి హామీ పథకం ద్వారా ఇంకుడు గుంతలు, బోర్‌వెల్ రీఛార్జ్ పిట్లు ఏర్పాటు చేసి భూగర్భ జలాల పెంపునకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో అదనపు తరగతి గదులు, కిచెన్ షెడ్ల నిర్మాణం చేపట్టి మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలని సూచించారు.ఈ సమావేశంలో స్పెషల్ ఆఫీసర్ కొండల్ రెడ్డి, ఎంపీడీఓ సురేష్, ఏఎంసీ చైర్మన్ తిరుపతి రెడ్డి, ఫ్యాక్స్ చైర్మన్ శివయ్య, ఆత్మ కమిటీ చైర్మన్ ఐలయ్య, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## యాదవ్ బుడోఖాన్ కరాటే క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు

కీ.శే. కరాటే లెజెండరీ గ్రాండ్ మాస్టర్ మల్లేష్ యాదవ్ కు గురు పౌర్ణమి సందర్భంగా నివాళులు

గురువును స్మరించుకున్న కరాటే శిష్యులు మాస్టర్లు





గురుపౌర్ణిమ సందర్భంగా షాద్ నగర్ పట్టణంలోని యాదవ్ బుడోకాన్ కరాటే క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో యాదవ్ బుడోఖాన్ కరాటే క్లబ్ సంస్థ వ్యవస్థాపకులు, కరాటే లెజెండరీ గ్రాండ్ మాస్టర్ కీ.శే. ఎస్. మల్లేశ్ యాదవ్‌కు శిష్యులు ఘనంగా నివాళులర్పించి తమ యొక్క గురువును పూజించుకున్నారు. కరాటే చిన్నారులు, బ్లాక్ బెల్ట్ విద్యార్థులు, మాస్టర్లు గ్రాండ్ మాస్టర్ చిత్రపటానికి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించి గురువుపట్ల తమ భక్తి, గౌరవాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ గ్రాండ్ మాస్టర్ సాయినాథ్ మాట్లాడుతూ..గురువు జీవితానికి దిక్సూచి అని, జ్ఞానాన్ని అందించి విజయ మార్గంలో నడిపించే మహోన్నత వ్యక్తి గురువేనని అన్నారు. గురువు ఋణాన్ని ఎప్పటికీ మరవకూడదని, ప్రతి శిష్యుడు గురువును గౌరవించడం తన కర్తవ్యంగా భావించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉతేజ్, వినయ్, శ్రీను, బ్లాక్ బెల్ట్ విద్యార్థులు, శిక్షకులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని గురువుల పట్ల తమ కృతజ్ఞతాభావాన్ని వ్యక్తం చేశారు. గురుపౌర్ణిమ వేడుకలు భక్తిశ్రద్ధలతో, ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు.

## అంతర్జాతీయ టైగర్స్ డే సందర్భంగా గురుకుల పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన ,క్విజ్ పోటీలు...



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్ .నాగార్జునసాగర్ త్ నందికొండ మున్సిపాలిటీలో అంతర్జాతీయ టైగర్స్ డే సందర్భంగా బుధవారం నాడు స్థానిక మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాల మరియు జూనియర్ కళాశాల మరియు ఫారెస్ట్ డిపార్ట్మెంట్ సహకారంతో పాఠశాలలో అంతర్జాతీయ పులుల సంరక్షణ దినోత్సవాన్ని నిర్వహించడం జరిగింది. అంతర్జాతీయ టైగర్స్ డే లో భాగంగా విద్యార్థులకు వ్యాస రచన, క్విజ్ పోటీలు నిర్వహించడం జరిగింది. అంతర్జాతీయ టైగర్స్ డే సందర్భంగా గురుకుల పాఠశాలలో మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ రవికుమార్ ,అటవీ శాఖ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శాతం డిజిటలైజేషన్ పూర్తి.. ఎస్ఐఆర్ ఎన్యుమరేషన్ డిజిటలైజేషన్‌లో కొందుర్గ్ మండలానికి జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం

తహసీల్దార్ అజం అలీకి ఘన సన్మానం



(లోకల్ గైడ్ న్యూస్)ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమంలో భాగంగా చేపట్టిన ఎన్యుమరేషన్ డిజిటలైజేషన్ ప్రక్రియలో రంగారెడ్డి జిల్లాలో కొందుర్గ్ మండలం ప్రథమ స్థానంలో నిలిచింది. మండల పరిధిలో మొత్తం 23,404 మంది ఓటర్లకు గాను 23,350 మంది ఓటర్ల ఎన్యుమరేషన్ వివరాల డిజిటలైజేషన్ పూర్తికాగా, 55 మంది ఓటర్ల వివరాలు పెండింగ్‌లో ఉన్నాయి. దీంతో 99.80 శాతం డిజిటలైజేషన్ ప్రక్రియ పూర్తయింది. ఈ సందర్భంగా ఎస్ఐఆర్ కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేయడంలో సహకరించిన బీఎల్ఓలు, జీపీఓలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో కొందుర్గ్ మండలం ప్రథమ స్థానంలో నిలిచిన సందర్భంగా మండల తహసీల్దార్ అజం అలీని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోగురి పురుషోత్తం రెడ్డి, రాములు గౌడ్, మాజీ ఎంపీటీసీ సభ్యులు మల్లేష్ గౌడ్, అంజిరెడ్డి, బీఆర్ఎస్ రెడ్డి నర్సింలు, సీపీఎం గోపాల్, రాజేందర్ గౌడ్, దుర్గని శ్రీను, జీపీఓలు హరీష్, నరేష్, శ్రీకాంత్, రామస్వామి, దశరథ్ తదితరులు పాల్గొన్నారు..

### అంతర్జాతీయ పులుల దినోత్సవంలో

## పులుల సంరక్షణలో అందరిదీ బాధ్యతే: మంత్రి కొండా సురేఖ

### దూలపల్లి ఫారెస్ట్ అకాడమీలో ఘనంగా వేడుకలు



మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా ప్రతినిధి, లోకల్ గైడ్,జూలై 29:- పులుల సంరక్షణ పట్ల సమాజంలోని అన్ని వర్గాలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ పిలుపునిచ్చారు. ఈ భూమి కేవలం మనుషుల ఆవాసం మాత్రమే కాదని, సమస్త జీవరాశుల ఉమ్మడి నివాసమని ఆమె పేర్కొన్నారు. మంగళవారం మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా దూలపల్లిలోని తెలంగాణ స్టేట్ ఫారెస్ట్ అకాడమీలో అంతర్జాతీయ పులుల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను, పులుల సంరక్షణపై రూపొందించిన లఘు చిత్రాన్ని ఆమె తిలకించారు.అనంతరం మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం జూలై 29న ప్రపంచ పులుల దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని, పులుల ప్రాధాన్యతపై అవగాహన పెంచేందుకు 2010లో రష్యాలోని సెయింట్ పీటర్స్‌బర్గ్‌లో ఈ కార్యక్రమం ప్రారంభమైందని మంత్రి తెలిపారు. పులిని పరిరక్షించడమంటే అడవిని, జీవవైవిధ్యాన్ని, భావితరాల భవిష్యత్తును కాపాడటమేనని అభిప్రాయపడ్డారు. వేట, అడవుల నరికివేత, అక్రమ రవాణా వంటి కారణాలతో పులుల సంఖ్య తీవ్రంగా పడిపోయిన నేపథ్యంలో 1972లో వన్యప్రాణి సంరక్షణ చట్టం, 1973లో ప్రాజెక్ట్ టైగర్‌ను ప్రారంభించడం ద్వారా దేశవ్యాప్తంగా బలమైన చర్యలు తీసుకున్నట్లు గుర్తుచేశారు. దీని ఫలితంగా ప్రపంచంలోని మొత్తం పులుల్లో సుమారు 75 శాతం భారత్‌లోనే ఉన్నాయని, దేశంలో 58 టైగర్ రిజర్వులు విజయవంతంగా పనిచేస్తున్నాయని వెల్లడించారు.తెలంగాణలోని అమ్రాబాద్, కవ్వాల్ టైగర్ రిజర్వులు దేశంలోనే ప్రత్యేక గుర్తింపు పొందాయని మంత్రి పేర్కొన్నారు. అమ్రాబాద్‌లో నీటి వనరుల అభివృద్ధి, ఆవాసాల మెరుగుదల ద్వారా పులుల సంఖ్య పెరిగిందని, కవ్వాల్‌లో టైగర్ రీఇంట్రడక్షన్ చేపట్టి మహారాష్ట్రలోని తడోబా రిజర్వుతో అనుసంధానించినట్లు వివరించారు. అటవీ సంపద పరిరక్షణలో కృషి చేసిన సిబ్బందికి ప్రశంసా పత్రాలు, నగదు బహుమతులు; చిత్రలేఖన పోటీ విజేతలైన విద్యార్థులకు బహుమతులు మంత్రి అందజేశారు.కార్యక్రమంలో పీసీసీఎఫ్ వినయ్‌కుమార్, వీసీ దండా రాజిరెడ్డి, పీసీసీఎఫ్ (డెవలప్‌మెంట్) రత్నాకర్ జౌహరి, సీసీఎఫ్ ప్రియాంక వర్గీస్, సీసీఎఫ్ ఎన్. క్షితిజ, శాస్త్రవేత్త అయాన్ సాధు సహా పలువురు అటవీ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్," శ్రీ వేముల వీరేశం" అన్నగారిని కలిసిన ఎస్సీ గురుకుల అసిస్టెంట్ కేర్ టేకర్స్.....,



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్. గత ప్రభుత్వ నిర్లక్ష్య, నియామకానికి నియమించబడి, ఒక అధికారి నిర్లక్ష్యానికి బలై , ఎస్సీ గురుకుల సంస్థలోనే అన్యాయంగా తొలగించబడిన "అసిస్టెంట్ కేర్ టేకర్స్" బుధవారం ప్రభుత్వ విప్, గౌరవ శ్రీ వేముల వీరేశం అన్న గారిని మర్యాదపూర్వకంగా కలిసి తమ యొక్క గోడును వెళ్ళబోసుకోవడం జరిగింది. గత పది సంవత్సరాలుగా సిన్సియర్గా గురుకుల విద్యార్థులకు, సంస్థలకు మా యొక్క సర్వీసును అందించి, కేవలం ఒక అధికారి మనుషులమని, మరో అధికారి మమ్మల్ని తొలగించడం జరిగింది. మమ్మల్ని తప్పకుండా విధుల్లోకి తీసుకునేలా చూడమని అన్నగారిని వేడుకోగా , వారు తమ వంతు ప్రయత్నం చేస్తానని చెప్పడం జరిగింది సుమారుగా 200 పైచిలుకు అసిస్టెంట్ కేర్ టేకర్లము అన్యాయంగా తొలగించబడ్డామని, ప్రస్తుతం మాకు ఏజ్ బార్ అయిందని, మేము సొసైటీకి చేసిన సేవను దృష్టిలో ఉంచుకొని , మా యొక్క కుటుంబాలను , మా పిల్లల భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని , మానవత దృక్పథం తోటి మాకు తిరిగి విధుల్లోకి తీసుకోమని సంబంధిత మంత్రి కి, మరియు అధికారులకు అవసరం అనుకుంటే ముఖ్యమంత్రి దృష్టికి అయినా తీసుకువెళ్లి అయినా సరే మాకు న్యాయం చేయాలని మంత్రి ని వేడుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం పి ఆర్ టి యు -టీజీ గురుకుల రాష్ట్ర అధ్యక్షులు, (ఐక్య గురుకులాలు) , యాక్ట్ ల అధ్యక్షులు రవికుమార్, నాయకత్వంలో జరిగింది.

## ఐడీఓసీ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్



నారాయణపేట జూలై 29:నారాయణపేట జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం మలుపు వద్ద రూ.55 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న నూతన ఇంటి గ్రేటెడ్ డిస్ట్రిక్ట్ ఆఫీస్ కాంప్లె క్స్ (ఐడీఓసీ) నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ ప్రియాంక బుధవారం సాయంత్రం పరిశీలించారు.ఆర్ అండ్ బీ అధికారులతో కలిసి భవన సముదాయం లోని ఏ, బీ బ్లాకలతో పాటు మంత్రి చాంబర్‌ను పరిశీలిం చిన కలెక్టర్, నిర్మాణ పురో గతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇంకా మిగిలి ఉన్న పనుల వివ రాలను తెలుసుకుని, ఆగ స్టు 10లోపు అన్ని పనుల ను పూర్తి చేయాలని అధికా రులను ఆదేశించారు.పనులను వరుసగా కాకుం డా సమాంతరంగా చేపట్టి వేగవంతంగా పూర్తి చేయా లని సూచించారు. భవన సముదాయానికి రంగులు వేసే పనులు పూర్తయ్యా యా, ఇంకా ఏమైనా మిగిలి ఉన్నాయా అని ఆరా తీశా రు. అలాగే సముదాయం ఆవరణలో గ్రీనరీ, వాటర్ ఫౌంటెన్ పనుల పురోగతిని కూడా పరిశీలించారు.సముదాయం చుట్టూ సీసీ రోడ్డు పనులను త్వరి తగతిన పూర్తి చేయాలని, సముదాయం వెలుపల ప్రధాన రహదారిపై హైమాస్ట్ లైట్లను ఏర్పాటు చేయాల ని సంబంధిత అధికారు లను ఆదేశించా రు.నిర్మాణ పనులన్నింటినీ నిర్ణీత గడువులోగా పూర్తి చేసి భవనాన్ని వినియోగానికి సిద్ధం చేయాలని మరోసారి స్పష్టం చేశారు.ఈ కార్యక్ర మంలో ఆర్ అండ్ బీ ఈఈ వెంకట రమణయ్య, డీఈ ఈ రాములు, ఎలక్ట్రికల్ ఏఈ, కాంట్రాక్టర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు బెజ్జంకి మండల బంద్‌కు అఖిలపక్షం పిలుపు.. ప్రజలంతా సహకరించాలని విజ్ఞప్తి



బెజ్జంకి, జూలై 29 (లోకల్ గైడ్): బెజ్జంకి మండలంలోని గుగ్గిళ్ల, పోతారం శివార్లలో ఏర్పాటు చేసిన ఇథనాల్ ఫ్యాక్టరీలను రద్దు చేయాలనే డిమాండ్‌తో గురువారం మండల బంద్ నిర్వహించాలని అఖిలపక్ష నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం మండల కేంద్రంలో అఖిలపక్ష సమావేశం నిర్వహించి కార్యాచరణపై చర్చించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఇథనాల్ ఫ్యాక్టరీల నుంచి వస్తున్న దుర్వాసనతో పాటు నీటి, శబ్ద కాలుష్యం కారణంగా మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా ఫ్యాక్టరీలను వెంటనే రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మండల బంద్‌ను విజయవంతం చేయడానికి ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలు, యువజన సంఘాలు, విద్యాసంస్థలు, వ్యాపార సంస్థలు, కుల సంఘాలు, మండల ప్రజలందరూ స్వచ్ఛందంగా సహకరించాలని అఖిలపక్ష నాయకులు విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో బీఆర్ఎస్, సీపీఎం, సీపీఐ, బీజేపీ, డీఎస్పీ, బీఎస్పీ తదితర రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## మహిళా సమైక్య భవనాలకు ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి శంకుస్థాపన



తొగుట, జూలై 29( లోకల్ గైడ్): మహిళల సాధికారతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అన్ని రంగాల్లో మహిళలు మరింత ముందుకు సాగేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని వెంకట్రావుపేట, చందాపూర్ గ్రామాల్లో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యతో కలిసి మహిళా సమైక్య భవనాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, మహిళా సంఘాల బలోపేతానికి ఇటువంటి భవనాలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు.అనంతరం వెంకట్రావుపేట నిమ్మతోటలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించిన ఎమ్మెల్యే, కేంద్రాన్ని పరిశుభ్రంగా నిర్వహిస్తూ ఆకర్షణీయంగా తీర్చిదిద్దిన అంగన్‌వాడీ టీచర్ వీణను అభినందించి సన్మానించారు. అలాగే గ్రామానికి చెందిన బీఆర్ఎస్ అభిమాని బొగ్గుల పోచమ్మను పరామర్శించి ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎస్సీ--ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యలను గ్రామ సర్పంచులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ నర్సింహారెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ గాంధారి నరేందర్ రెడ్డి, సొసైటీ చైర్మన్ కే. హరికృష్ణా రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ చెరుకు విజయ్ రెడ్డి, సర్పంచులు, ఉపసర్పంచులు, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, మహిళా సమైక్య ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు కార్డుకు ప్రభుత్వ సంక్షేమ పథకాలతో ఎలాంటి సంబంధం లేదు.. అపోహలు నమ్మొద్దు: కలెక్టర్ కె. హైమావతి



సిద్దిపేట, జూలై 29(లోకల్ గైడ్): ఓటరు గుర్తింపు కార్డు (జూ×జ) ఏ ప్రభుత్వ సంక్షేమ పథకానికీ అనుసంధానం చేయబడలేదని, దీనిపై జరుగుతున్న తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ కె. హైమావతి స్పష్టం చేశారు.సిద్దిపేట జిల్లాలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ూ×=--2026) కార్యక్రమం కొనసాగుతున్న నేపథ్యంలో కొందరు "ఎన్యూమరేషన్ ఫారం సమర్పిస్తే రేషన్ కార్డు, పెన్షన్, రైతు భరోసా, ఆరోగ్య పథకాలు నిలిచిపోతాయి" లేదా "ఓటరు కార్డు ప్రభుత్వ పథకాలతో లింక్ చేయబడుతుంది" అనే అసత్య ప్రచారం చేస్తున్నట్లు గుర్తించామని తెలిపారు. ఈ ప్రచారాల్లో ఎలాంటి వాస్తవం లేదని, ఓటరు గుర్తింపు కార్డు కేవలం ఓటు హక్కు వినియోగానికి మాత్రమే ఉపయోగపడుతుందని స్పష్టం చేశారు.ఇప్పటివరకు ఎన్యూమరేషన్ ఫారం సమర్పించని అర్హులైన ఓటర్లు తమకు కేటాయించిన బూత్ లెవల్ ఆఫీసర్ (దీూా) లేదా సమీప హెల్ప్‌డెస్క్‌ను సంప్రదించి వీలైనంత త్వరగా ఫారాన్ని సమర్పించాలని కలెక్టర్ కోరారు. ఈ ప్రక్రియ ద్వారా ఓటరు వివరాలు సరైన విధంగా నమోదు, సవరణ, ఎన్నికల సంఘం రికార్డుల నవీకరణ మాత్రమే జరుగుతుందని తెలిపారు.ఓటర్లకు ఏవైనా సందేహాలు ఉంటే సంబంధిత దీూా, జు=ూ కార్యాలయం లేదా హెల్ప్‌డెస్క్‌ను సంప్రదించి సరైన సమాచారం తెలుసుకోవాలని, సామాజిక మాధ్యమాల్లో వచ్చే అసత్య ప్రచారాలను నమ్మి అపోహలకు గురికావద్దని జిల్లా కలెక్టర్ కె. హైమావతి విజ్ఞప్తి చేశారు.

## ఆమనగల్లు లో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు




లోకల్ గైడ్, ఆమనగల్లు, జూలై 29:గురు-శిష్య సంప్రదాయానికి ప్రతీకగా నిలిచే గురు పౌర్ణమి వేడుకలు బుధవారం రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు పట్టణంలోని శ్రీ షిరిడి సాయిబాబా దేవస్థానంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. దేవస్థానం ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై సాయినాథుని ఆశీస్సులు పొందారు.ఈ సందర్భంగా ఆలయాన్ని విద్యుద్దీపాలు, పుష్పాలతో సుందరంగా అలంకరించారు. తెల్లవారుజాము నుంచే సుప్రభాత సేవ, అభిషేకం, ప్రత్యేక పూజలు, గురుపూజ, హారతులు, సాయిబాబా అష్టోత్తర శతనామ పారాయణం, భజనలతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో మార్మోగింది.ప్రత్యేకంగా శిరిడి సాయిబాబాను మనోహరంగా అలంకరించి భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం సామూహిక సత్యనారాయణ వ్రతాలు నిర్వహించగా, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు. శృతిలయ కల్చరల్ అకాడమీ మరియు సాయిరాం మెడికల్ అండ్ ఆప్టికల్స్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన భక్తి గానాలాపన కార్యక్రమం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. సాయిబాబా మహిమను చాటే భక్తిగీతాలతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక ఆనందంతో నిండిపోయింది.ఈ కార్యక్రమానికి ఆలయ అర్చకులు మధుసూదన శర్మ పూజా కార్యక్రమాలను నిర్వహించగా, ముఖ్య అతిథులుగా ఎస్‌హెచ్‌ఓ వెంకటేశ్వర్లు, ఎస్సై సంతోష్ రెడ్డి పాల్గొని సాయిబాబా




ప్రత్యేక దర్శనం చేసుకుని ఆలయ కమిటీ సభ్యులను అభినందించారు. గురువు చూపిన మార్గంలో నడవడం ద్వారా సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, మానవీయ విలువలు పెంపొందుతాయని వారు పేర్కొన్నారు.వేడుకల్లో దేవస్థానం కమిటీ సభ్యులు పాపిశెట్టి రాము, ఆంజనేయులు, నయనాచారి, రవికిరణ్, శివాజీ, లింగంపల్లి ఆనంద్, రాములు, మల్లికార్జున్, కౌన్సిలర్లు జగన్, భాగ్యలక్ష్మి, సునీత, శృతిలయ కల్చరల్ అకాడమీ చైర్మన్ దారుల చిత్తరంజన్ దాస్, రామన్న మిత్రమండలి సభ్యులు శ్రీను నాయక్, భుజంగం, లక్ష్మీపతి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.అనంతరం భక్తులకు మహాప్రసాదం, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. చిన్నారులు, మహిళలు, వృద్ధులు పెద్ద సంఖ్యలో పాల్గొని సాయిబాబా ఆశీస్సులు పొందారు. భక్తుల రద్దీతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసిపోయి గురు పౌర్ణమి వేడుకలు అత్యంత వైభవంగా ముగిశాయి.

## ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలి ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్



గండిపేట్, జూలై 29 (లోకల్ గైడ్): ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలి స్థానిక ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ ఆకాంక్షించారు. బుధవారం బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్ పరిధిలోని కిస్మత్పూర్ శ్రీ సాయి గణపతి దేవాలయంలో గురు పౌర్ణమి వేడుకలలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....భారతీయ సంస్కృతిలో గురువుకు దైవం తర్వాతి స్థానం ఉంది. జీవితానికి దిశానిర్దేశం చేసి, అజ్ఞానాన్ని తొలగించి జ్ఞాన మార్గంలో నడిపించే గురువుల పట్ల కృతజ్ఞత తెలియజేసే ప్రత్యేకమైన రోజు గురు పౌర్ణమి అన్నారు. అనంతరం ఆలయంలో స్వామి వారికి నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఆయన పాల్గొని మొక్కలు చెల్లించుకున్నారు. ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలు ఎమ్మెల్యేకి అందించి వేద ఆశీర్వచనాలను అందజేశారు. ఈ పవిత్రమైన రోజున ఆయన స్థానిక ప్రజలకు భక్తులకు గురు పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు ఆలయ కమిటీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆడబిడ్డకు అండగా 'బంగారు తల్లి'.. రూ.5,016 ఆర్థిక సహాయం

### సింగంపల్లి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నవజాత శిశువుకు ప్రోత్సాహకం



లోకల్ గైడ్, ఆమనగల్లు, జూలై 29:ఆడబిడ్డల పట్ల సమాజంలో సానుకూల దృక్పథం పెంపొందించి, వారి భవిష్యత్‌కు భరోసా కల్పించాలనే లక్ష్యంతో రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు మండలం సింగంపల్లి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో 'బంగారు తల్లి' పథకం కింద నవజాత ఆడశిశువుకు రూ.5,016 ఆర్థిక సహాయాన్ని అందజేశారు.గ్రామానికి చెందిన చింతకింది శిల్ప--నాగేష్ దంపతులకు జన్మించిన ఆడబిడ్డకు ఈ ప్రోత్సాహక నగదును గ్రామ సర్పంచ్ శానమోని సత్యం అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆడబిడ్డ కుటుంబానికి మాత్రమే కాకుండా సమాజానికి కూడా గొప్ప ఆస్తి అని పేర్కొన్నారు. బాలికల విద్య, ఆరోగ్యం, సంక్షేమం కోసం గ్రామపంచాయతీ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని, ఆడపిల్లల పట్ల వివక్షకు తావులేకుండా ప్రతి కుటుంబం ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రవీంద్ర, వార్డు సభ్యులు అయోధ్య, శానమోని తానేష్, గ్రామ యువకులు శ్రీను, శేఖర్, ప్రభాకర్, వంశీ, శ్రీశైలం, మణి, చింటూ పాల్గొని శిల్ప--నాగేష్ దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామంలో ఆడబిడ్డల జననాన్ని ఆనందోత్సాహాలతో స్వాగతిస్తూ చేపడుతున్న ఇలాంటి కార్యక్రమాలు ఇతర గ్రామాలకు కూడా ఆదర్శంగా నిలుస్తాయని పలువురు అభిప్రాయపడ్డారు.

## ఫీజుల బకాయిలను వెంటనే విడుదల చేయాలి

### 'ఫీజుల బకాయి -- బీజేపీ లడాయి' కార్యక్రమంలో విద్యార్థుల సంతకాల సేకరణ



లోకల్ గైడ్, ఆమనగల్లు, జూలై 29:తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా యువ మోర్చా (బీజేవైఎం) ఆధ్వర్యంలో బుధవారం ఆమనగల్లు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో "ఫీజుల బకాయి -- బీజేపీ లడాయి" కార్యక్రమం నిర్వహించారు.రాష్ట్ర బీజేపీ, బీజేవైఎం పిలుపు మేరకు చేపట్టిన ఈ కార్యక్రమంలో విద్యార్థుల నుంచి సంతకాల సేకరణ చేపట్టారు. రాష్ట్రవ్యాప్తంగా ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ల కోసం లక్షలాది మంది విద్యార్థులు ఎదురుచూస్తున్నారని, బకాయిలు విడుదల కాకపోవడంతో ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలపై తీవ్ర ప్రభావం పడుతోందని నాయకులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల కారణంగా విద్యార్థులకు కళాశాలల నుంచి సర్టిఫికెట్లు అందక ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆరోపించారు. దీంతో పలువురు యువత ఉద్యోగ అవకాశాలను కోల్పోతున్నారని, కుటుంబాలకు అండగా నిలవలేని పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, లేకుంటే బీజేవైఎం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ కౌన్సిల్ సభ్యుడు, మాజీ కౌన్సిలర్ చెక్కల లక్ష్మణ్, ఆమనగల్లు బీజేపీ మండల అధ్యక్షుడు విక్రమ్ రెడ్డి, బీజేవైఎం రాష్ట్ర నాయకుడు భగీరథ్, కల్వకుర్తి అసెంబ్లీ బీజేవైఎం కన్వీనర్ పద్మ అనిల్ ముదిరాజ్, ఆమనగల్లు బీజేవైఎం మండల అధ్యక్షుడు సందీప్, బీజేవైఎం నాయకులు కటికల శ్రీశైలం యాదవ్, మధు, కర్ణాకర్, రఘుపతి, శేఖర్, రాజు తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు కూడా పెద్ద సంఖ్యలో హాజరై తమ మద్దతు తెలిపారు.

## విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

### మండల విద్యాధికారి వెంకటేశం



గండిపేట్, జూలై 29 (లోకల్ గైడ్) : విద్యా బోధన అందించేందుకు విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మండల విద్యాధికారి వెంకటేశం అన్నారు. బుధవారం బండ్లగూడ జాగిర్ డివిజన్ పరిధిలోని హైదర్ షాకోట్ ప్రభుత్వ పాఠశాలలో సెకండరీ గ్రేట్ టీచర్ల గత మూడు రోజులుగా శిక్షణ ముగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ.... ఈ కోర్సులో భాగంగా పిల్లలకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని చదువుతోపాటు క్రమశిక్షణ వంటి అంశాలను విద్యార్థులకు బోధించాలని ఆయన ఉపాధ్యాయులకు సూచించారు. ఉపాధ్యాయులు తీసుకున్న శిక్షణా తరగతులను ప్రతి పాఠశాలలో ప్రతి విద్యార్థికి చేరే విధంగా చూడాలన్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులను శ్రద్ధతో తీసుకోవాలని ఆయన సూచించారు. అలాగే ప్రతి పాఠశాలలో విద్యార్థుల సంఖ్య హాజరు శాతం పెంచే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన అందించాలని ఆయన సూచించారు. విద్యార్థులు సంఖ్యను ఆన్లైన్లో నమోదు చేసి తల్లిదండ్రుల సమావేశంలో పిల్లల యొక్క ప్రతిభను ఎప్పటికప్పుడు తెలియజేయాలని ఉపాధ్యాయులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సునీల్ కుమార్, ప్రధాన ఉపాధ్యాయురాలు కవిత, ఆర్పీలు కిరణ్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, రాఘవేందర్, శ్రీనివాస్, ఎం ఐ ఎస్ రాఘవేందర్, సి అర్ పి సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్యూమరేషన్ ఫారాలను సమర్పించని ఓటర్లు వెంటనే సంబంధిత బిఎల్ఓ లకు అందజేయాలి

ఎస్.ఐ.ఆర్. ప్రక్రియను వందశాతం పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్.. రిజ్వాన్ భాషా షేక్



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) జులై 29ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్.ఐ.ఆర్.) కార్యక్రమంలో భాగంగా చేపట్టిన ఓటరు ఎన్యూమరేషన్ పత్రాల సేకరణ ప్రక్రియ తుది దశకు చేరుకుందని, జిల్లాలో ఇప్పటికే దాదాపు 89 శాతం పూర్తయిందని, మిగిలిన 11 శాతాన్ని కూడా బూత్ లెవల్ అధికారులు (బీఎల్‌వోలు), రాజకీయ పార్టీల బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏలు) సమన్వయంతో పూర్తి చేసి వందశాతం లక్ష్యాన్ని సాధించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ నేడు ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్యూమరేషన్ పత్రాల సేకరణ అనంతరం రేషనలైజేషన్ ప్రక్రియ చేపట్టాల్సి ఉంటుందని, ఇంకా మిగిలిన 11 శాతం ఓటర్లలో కొందరి పేర్లు రెండు ప్రాంతాల్లో ఉండే అవకాశం ఉందని, తమ ఓటు ఎక్కడ కొనసాగించాలనే సందిగ్ధంలో వారు ఉండవచ్చని పేర్కొన్నారు. ఒక ఓటరుకు ఒకే చోట మాత్రమే ఓటు హక్కు ఉండాలని, రెండు చోట్ల ఓటరు పేర్లు ఉండకూడదని స్పష్టం చేశారు. ఓటర్లు తమ ఓటు ఎక్కడ కొనసాగించాలనుకుంటున్నారో నిర్ణయించుకుని, మరో ప్రాంతంలోని ఓటును రద్దు చేయించుకునేందుకు సంబంధిత బీఎల్‌వోకు సమాచారం అందించాలన్నారు. ఇప్పటి వరకు ఎన్యూమరేషన్ ఫారాలు సమర్పించని ఓటర్ల పేర్లు ముసాయిద ఓటర్ల జాబితాలో నమోదు కావని, వారు తమ ఓటు హక్కును కోల్పోయే అవకాశం ఉంటుందన్నారు. కావున అర్హత కలిగిన ప్రతి ఓటరు తమ ఎన్యూమరేషన్ ఫారాన్ని నిర్ణీత సమయంలో బిఎల్ఓ లకు సమర్పించాలని సూచించారు. రాజకీయ పార్టీలకు చెందిన బీఎల్ఏలు తమ పరిధిలో ఇంకా ఎన్యూమరేషన్ పత్రాలు సమర్పించని ఓటర్లకు అవగాహన కల్పించి, వారు త్వరితగతిన పత్రాలు పూర్తి చేసి అందజేసేలా చర్యలు తీసుకోని అధికారులకు సహకరించాలన్నారు.

## ‘మన ఊరు - మన బడి’ పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి...

ప్రభుత్వ బడుల అభివృద్ధికి దాతలు ముందుకు రావడం అభినందనీయం

ముచ్కూర్, భీంగల్ పాఠశాలలో దాత దయానంద్ రెడ్డి సహకారంతో డ్యూయల్ డెస్క్ బెంచీల పంపిణీ



నిజామాబాదు జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), జూలై 29: విద్యార్థుల భవిష్యత్తు, విద్యాభివృద్ధికి సంబంధించిన విషయాల్లో ప్రభుత్వాలు మారినా గత ప్రభుత్వం చేపట్టిన మంచి పనులను కొనసాగించాల్సిన బాధ్యత ప్రస్తుత ప్రభుత్వంపై ఉందని బాల్కొండ శాసనసభ్యులు మాజీ మంత్రి, వేముల ప్రశాంత్ రెడ్డి స్పష్టం చేశారు. ముచ్కూర్, భీంగల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం దాత దయానంద్ రెడ్డి అందించిన సుమారు 2 లక్షల విలువైన 50 డ్యూయల్ డెస్క్ బెంచీలను(ముచ్కూర్ 25,భీంగల్ 25) గురువారం ఆయన స్థానిక నాయకులు, ఉపాధ్యాయులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.గురు పౌర్ణమి



పర్వదినాన్ని పురస్కరించుకుని నియోజకవర్గ ప్రజలకు, ఉపాధ్యాయులకు, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. గురువుల ఆశీస్సులతోనే జ్ఞానం, వ్యక్తిత్వ వికాసం, సమాజాభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు.ప్రభుత్వ పాఠశాలలో చదివి, కష్టపడి వ్యాపార రంగంలో ఉన్నత స్థాయికి చేరుకున్న దయానంద్ రెడ్డి లాంటి వ్యక్తులు నేటి విద్యార్థులకు ఆదర్శమని కొనియాడారు. ప్రతి సంవత్సరం తన సంపాదనలో 5 నుంచి 10 శాతం వరకు సమాజ సేవకు కేటాయిస్తూ విద్యాసంస్థలకు అండగా నిలవడం అభినందనీయమన్నారు. విద్యార్థులు కూడా బాగా చదివి ఉన్నత స్థానాలకు చేరుకుని భవిష్యత్తులో తమ గ్రామాలకు, పాఠశాలలకు సేవ చేయాలని ఆకాంక్షించారు.విద్యార్థుల భవిష్యత్తు, విద్యాభివృద్ధికి సంబంధించిన అంశాల్లో రాజకీయాలు చేయడం తగదని స్పష్టం చేసిన ఎమ్మెల్యే, ప్రభుత్వాలు మారినా గత ప్రభుత్వం చేపట్టిన మంచి కార్యక్రమాలను కొనసాగించడం పాలకుల బాధ్యత అని పేర్కొన్నారు.గత కేసీఆర్ ప్రభుత్వంలో ‘మన ఊరు--మన బడి’ కార్యక్రమం కింద నియోజకవర్గం లో అనేక పాఠశాలల అభివృద్ధికి నిధులు మంజూరయ్యాయని గుర్తు చేశారు. ముచ్కూర్‌లో కాంట్రాక్టర్లు సొంత నిధులతో శ్లాబ్ పనులు పూర్తి చేసి సుమారు రూ.30 లక్షల బిల్లులు పెండింగ్‌లో ఉన్నప్పటికీ, కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు చెల్లించలేదని విమర్శించారు. పెండింగ్ బిల్లుల కారణంగానే రాష్ట్రవ్యాప్తంగా అనేక పాఠశాలల అభివృద్ధి పనులు నిలిచిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ విషయాన్ని తాను ఆర్థిక మంత్రికి వివరించడంతో పాటు అసెంబ్లీలో మాజీ మంత్రి హరీష్ రావుతో కలిసి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. రానున్న అసెంబ్లీ సమావేశాల్లో కూడా ఈ అంశాన్ని బలంగా లేవనెత్తుతానని స్పష్టం చేశారు. స్థానిక అధికార పార్టీ నాయకులు కూడా రాజకీయాలు పక్కనపెట్టి పెండింగ్ బిల్లులు విడుదలయ్యేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు.ఇటీవల ఒక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు నేలపై కూర్చుని చదువుతున్న దుస్థితిని చూసి దయానంద్ రెడ్డి సహకారంతో 40 డ్యూయల్ డెస్క్ బెంచీలను అందించామని, పలు పాఠశాలలకు సైన్స్ కిట్లు కూడా అందించినట్లు గుర్తు చేశారు. ముచ్కూర్ లో పాఠశాలకు సైన్స్ కిట్ అవసరమని ఉపాధ్యాయులు కోరగా, దయానంద్ రెడ్డితో మాట్లాడి అందించే ప్రయత్నం చేస్తానని ఎమ్మెల్యే అన్నారు.ప్రజా సమస్యల పరిష్కారమే తన రాజకీయ లక్ష్యమని పేద విద్యార్థులకు అండగా సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని, స్వచ్ఛందంగా ముందుకు వచ్చే దాతలను ప్రోత్సహించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నర్సయ్య, మాజీ జడ్పీటీసీ రవి, మాజీ ఎంపిపి మహేష్, కౌన్సిలర్లు నీలం రవి, భగత్, నర్సయ్య , మల్లెల ప్రసాద్, ముచ్కూర్ గ్రామ సర్పంచ్, మండల విద్యాధికారి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, బీఆర్ఎస్ నాయకులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రెండేళ్ల హైడ్రా.. 3,325 ఎకరాల భూమి స్వాధీనం

## రూ.1.50 లక్షల కోట్ల ప్రభుత్వ ఆస్తులకు రక్షణ

## చెరువుల పునరుద్ధరణతో వరద నియంత్రణపై దృష్టి




మేడ్చల్ జిల్లా ప్రతినిధి, లోకల్ గైడ్,జూలై 29:- హైదరాబాద్ నగరంలో ప్రభుత్వ భూముల పరిరక్షణ, చెరువుల పునరుద్ధరణ, ఆక్రమణల తొలగింపు లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం రెండేళ్ల క్రితం ఏర్పాటు చేసిన హైడ్రా (న్ణ=ూూా) విశేష ఫలితాలు సాధించిందని అధికారులు తెలిపారు. 2024 జూలై 19న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటైన ఈ సంస్థ ఇప్పటివరకు మొత్తం 3,325 ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమణల నుంచి స్వాధీనం చేసుకుని రూ.1.50 లక్షల కోట్ల విలువైన ప్రజా ఆస్తులను కాపాడినట్లు వెల్లడించారు.స్వాధీనం చేసుకున్న భూముల్లో 2,665 ఎకరాల ప్రభుత్వ భూమితో పాటు 454.11 ఎకరాల చెరువుల భూములు, 90.39 ఎకరాల పార్కులు, 62.18 ఎకరాల రహదారులు, 25.37 ఎకరాల నాలాలు, 26.38 ఎకరాల ప్రజావసరాల భూములు ఉన్నాయని పేర్కొన్నారు. రాజకీయ, ఆర్థికంగా బలమైన ఆక్రమణదారులపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటూ ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించడం హైడ్రా ప్రధాన విజయంగా అధికారులు వివరించారు.చెరువుల అభివృద్ధిని కేవలం నీటి నిల్వకే పరిమితం చేయకుండా ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలకు అనుసంధానం చేస్తున్నట్లు తెలిపారు. చెరువుల వద్ద వాకింగ్ ట్రాక్లు, పార్కులు, ఓపెన్ జిమ్లు, క్రీడా మైదానాలు, పచ్చదనం పెంపు వంటి పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. దీంతో భూగర్భ జలాల పెరుగుదల, వర్షాకాలంలో వరదల నియంత్రణ, వేసవిలో నీటి కొరత తగ్గడం, పర్యావరణ పరిరక్షణకు తోడ్పాటు అందుతుందని అధికారులు అభిప్రాయపడ్డారు.నగరంలో ఇప్పటికే ఆరు చెరువుల పునరుద్ధరణ పూర్తిచేయగా, రెండో విడతలో మరో 14 చెరువుల అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి. అదనంగా నగరం నలువైపులా మినీ ట్యాంక్‌బండ్‌ల తరహాలో నాలుగు ప్రధాన చెరువులను అభివృద్ధి చేస్తున్నారు. వరదనీరు సులభంగా చెరువులకు చేరేలా ఇన్‌లెట్లు, చెరువులు నిండిన తర్వాత దిగువ ప్రాంతాలకు నీరు వెళ్లేలా ఔట్‌లెట్లను అభివృద్ధి చేస్తున్నట్లు వివరించారు.అంబర్‌పేట బతుకమ్మకుంట, కూకట్‌పల్లి నల్లచెరువు, పాతబస్తీలో బమ్‌రుక్-ఉద్-దౌలా చెరువు, ఐటీ కారిడార్‌లో తమ్మిడికుంట వంటి ప్రాంతాల్లో చేపట్టిన అభివృద్ధి పనుల వల్ల వరద ముప్పు తగ్గి ప్రజలకు ఉపయోగపడే పర్యావరణ అనుకూల ప్రదేశాలు ఏర్పడ్డాయని తెలిపారు. నగరంలోని గొలుసుకట్టు చెరువుల పరిరక్షణ, ప్రభుత్వ భూముల సంరక్షణ ద్వారా వరదలు లేని, పచ్చదనం పెరిగిన, సుస్థిర హైదరాబాద్ నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యమని హైడ్రా అధికారులు వెల్లడించారు.

## గురుబ్రహ్మ గురువిష్ణు గురుదేవో మహేశ్వర గురు సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీ గురువే నమః

గురు పూర్ణిమ సందర్భంగా న్యూ పవర్ కుంగ్ అకాడమీ ఆధ్వర్యంలో గురువులకు సన్మానం






( లోకల్ గైడ్ షాద్నగర్ )షాద్నగర్ పట్టణంలోని సత్యనారాయణ స్వామి దేవాలయం వద్ద న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ కోచ్ అహ్మద్ ఖాన్ తన గురువుగారైన బాలరాజ్ మాస్టర్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం విద్యార్థులు తమ కోచ్ అహ్మద్ మాస్టర్, బాలరాజ్ మాస్టర్ ను ఘనంగా సన్మానించి వారి యొక్క గురుభక్తిని చాటుకున్నారు. గురువు ఎల్లప్పుడూ తన శిష్యులను ఉన్నత స్థాయిలో ఉండాలని ఆకాంక్షించే వ్యక్తి గురువుగారని వారి యొక్క ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అత్యవసర చికిత్స కొరకు 1,00,000 ఎల్ఓసిని అందించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

లబ్ధిదారునికి అందించిన బీఆర్ఎస్ నాయకులు



(లోకల్ గైడ్ షాద్నగర్ )కేశంపేట్ మండలంలోని చౌలపల్లి గ్రామానికి చెందిన సాటు పద్మ అనారోగ్యంతో బాధపడుతు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డిని మెరుగైన వైద్యం కొరకు సహాయం కోరగా స్పందించిన ఎమ్మెల్సి నవీన్ రెడ్డి అత్యవసర చికిత్స కొరకు 1,00,000 ఎల్.ఓ.సి ని మంజూరు చేయించారు. ఈ సందర్భంగా లబ్ధిదారునికి ఎల్ఓసిని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి కార్యాలయం షాద్ నగర్ లో బీఆర్ఎస్ నాయకులు అందజేశారు.ఈ కార్యక్రమంలో పోమాల్ పల్లి సర్పంచ్ బుర్రి స్వప్న భూపాల్ రెడ్డి, పాపిరెడ్డి గూడెం మాజీ సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి, కొండారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ శేఖర్ పంతులు మరియు వార్డ్ మెంబర్ ఆవుల యాదగిరి ,వేముల నర్వ వార్డ్ మెంబర్ దన్నే,మల్లేష్ ,చిర్ర మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు నమోదు కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

డిజిటల్ నమోదు తక్కువగా ఉన్న బూత్‌లపై ప్రత్యేక దృష్టి సారించారు



నిజామాబాదు జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), జూలై 29: అర్హులైన ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించడంతో పాటు, బోగస్ ఓట్లను అరికట్టి ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి రెవెన్యూ అధికారులను కోరారు. ఎన్నికల సంఘం చేపట్టిన ఎస్ఐఆర్ కార్యక్రమం అమలు తీరును పర్యవేక్షించిన అనంతరం తక్కువ నమోదు ఉన్న పోలింగ్ బూత్‌ల వివరాలతో కూడిన వినతిపత్రాలను బీఆర్ఎస్ పార్టీ పక్షాన అన్ని మండలాల తహసీల్దార్లకు అందజేశారు.ఓటరు నమోదు ప్రక్రియలో ఉన్న లోపాలను సరిదిద్దేందుకు నియోజక వర్గం పరిధిలో కమ్మర్‌పల్లి, మోర్తాడ్, బాల్కొండ, మెండోరా, తదితర మండలాల్లో ఎమ్మెల్యే పర్యటించారు. ఆయా మండలాల తహసీల్దార్లతో సమావేశమై స్థానికంగా ఉన్న ఇబ్బందులపై చర్చించారు. నియోజకవర్గంలో ‘నో మ్యాపింగ్’ , ‘పర్మినెంట్ షిఫ్టింగ్’ సగటు 4 శాతంగా ఉందని, అంతకంటే ఎక్కువ ఉన్న బూత్‌లను గుర్తించి అధికారులకు నివేదించారు. అలాగే, డిజిటల్ నమోదు సగటు 89 శాతంగా ఉందని, అంతకంటే తక్కువ నమోదు ఉన్న బూత్‌ల వివరాలను తహసీల్దార్లకు అందజేసి వాటిలో క్షేత్రస్థాయిలో పునఃపరిశీలన చేయాలని కోరారుబుధవారం భీమ్‌గల్, వేల్పూర్ మండలాల్లో పర్యటించిన ఆయన భీమ్‌గల్ తహసీల్దార్‌తో సమావేశమై భీమ్‌గల్ మండలంలోని మొత్తం 56 పోలింగ్ బూత్‌లకు గాను 24 బూత్‌లలో నమోదు ప్రక్రియ సమస్యాత్మకంగా ఉన్నట్లు గుర్తించారు.అందులో 14 బూత్‌లలో నమోదు అత్యల్పంగా ఉండటమే కాకుండా, నో మ్యాపింగ్, ఆబ్సెంట్, పర్మినెంట్ షిఫ్టింగ్ వాల్యూస్ అత్యధికంగా ఉన్నాయని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.మరో 10 బూత్‌లలో డిజిటల్ నమోదు 89 శాతం కంటే తక్కువగా ఉందని పేర్కొన్నారు.ఈ 24 సమస్యాత్మక బూత్‌లపై తహసీల్దార్ ప్రత్యేక దృష్టి సారించి, వ్యక్తిగతంగా పర్యవేక్షించాలని ఎమ్మెల్యే సూచించారు. బూత్ లెవల్ అధికారులను , బీఆర్ఎస్ పార్టీ బూత్ లెవల్ ఏజెంట్లతో సమన్వయం చేసుకుని ఇంటింటికీ వెళ్లి ఓటరు జాబితాలను పునఃపరిశీలన చేయాలని ఆదేశించారు.అలాగే వేల్పూర్ మండలంలో కూడా ఓటరు నమోదు శాతం తక్కువగా ఉన్న బూత్ ల వివరాలను రెవెన్యూ అధికారులకు అందజేసి ఇంకా సమయం ఉన్నందున అర్హులైన ఒక్క ఓటరు కి అన్యాయం జరగకుండా ఓటరు నమోదు శాతం పెంచేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సందర్భంగాఅర్హులైన ఏ ఒక్క ఓటరు తన ఓటు హక్కును కోల్పోకూడదు.ఒకే వ్యక్తికి రెండు చోట్ల ఉన్న ఓట్లను , దొంగ ఓట్లను, మరణించిన వారి ఓట్లను జాబితా నుండి తక్షణమే తొలగించాలి.ఎస్ఐఆర్ ప్రోగ్రామ్‌ను పూర్తి పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించి ప్రజాస్వామ్య విలువలను కాపాడాలి కోరుతూ బీఆర్ఎస్ పార్టీ పక్షాన నియోజకవర్గంలోని అన్ని మండలాల తహసీల్దార్లకు సమగ్ర వివరాలతో కూడిన వినతిపత్రాలను సమర్పించినట్లు ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి గారు స్పష్టం చేశారు.

## ఓటరు జాబితా సవరణ పారదర్శకంగా జరగాలి

మియాపూర్ డివిజన్‌లో ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని పరిశీలించిన బీఆర్ఎస్ నాయకులు

అర్హులంతా ఓటరు జాబితాలో తమ వివరాలు సరిచూసుకోవాలని విజ్ఞప్తి



శేరిలింగంపల్లి, జూలై 29 (లోకల్ గైడ్): కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమం పారదర్శకంగా నిర్వహించి, అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు హక్కు నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ నాయకులు కోరారు. ప్రజలు కూడా ఓటరు జాబితాలో తమ వివరాలను తప్పనిసరిగా సరిచూసుకోవాలని విజ్ఞప్తి చేశారు.శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ఉమ్మడి మియాపూర్ డివిజన్ పరిధిలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని మియాపూర్ డివిజన్ అధ్యక్షుడు బీఎస్ఎన్ కిరణ్ యాదవ్, బీఆర్ఎస్‌వీ నియోజకవర్గ నాయకులు రాజు వడ్డెరాజ్, గంగాధర్ బుధవారం పరిశీలించారు. న్యూ కాలనీ, సెయింట్ రీటా స్కూల్, ప్రగతి ఎన్‌క్లేవ్, పలమూరు ప్రాంతాల్లో పర్యటించి బీఎల్ఓలతో కలిసి ఓటర్ల వివరాల పరిశీలన, ఎన్యుమరేషన్ ఫారాల ప్రక్రియను సమీక్షించారు.అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదయ్యేలా చూడాలని, సవరణ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పారదర్శకంగా నిర్వహించాలని అధికారులను కోరారు. ఓటర్లకు అవసరమైన అవగాహన కల్పిస్తూ, సవరణ కార్యక్రమం సజావుగా సాగేలా సంబంధిత అధికారులతో సమన్వయం చేశారు.ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని నాయకులు పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటు నమోదు చేయించుకోవడంతో పాటు, ఓటరు జాబితాలో పేరు, చిరునామా తదితర వివరాలు సక్రమంగా ఉన్నాయో లేదో ఒకసారి పరిశీలించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## ఎస్ఐఆర్ డిజిటలైజేషన్ వేగవంతం చేయాలి

బీఎల్‌వోలు నమోదు చేసిన వివరాలను ఈఆర్‌వోలు, సూపర్‌వైజర్లు క్రాస్ వెరిఫై చేయాలి

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), జూలై 29 : ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమంలో ముసాయిదా ఓటరు జాబితా ప్రచురణకు మరికొద్ది రోజులే మిగిలి ఉన్నందున ఓటర్ల వివరాల డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని, బీఎల్‌వోలు నమోదు చేసిన వివరాల్లో ఏవైనా లోపాలు ఉంటే వెంటనే సరిదిద్దాలని తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి సూచించారు. బుధవారం హైదరాబాద్ నుంచి ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతి, ఓటర్ల వివరాల డిజిటలైజేషన్, పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ అంశాలపై జిల్లా ఎన్నికల అధికారులతో సీ.ఈ.ఓ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ముసాయిదా ఓటరు జాబితా ప్రచురణకు తుది గడువు సమీపించినందున ఓటర్ల నుంచి సేకరించిన అన్ని ఎన్యూమరేషన్ ఫారాలను వెంటనే డిజిటలైజ్ చేయాలని ఆదేశించారు. బీఎల్‌వోలు వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసే సమయంలో చేసిన పొరపాట్ల కారణంగా అర్హులైన ఓటర్ల పేర్లు జాబితా నుంచి తొలగిపోతున్నాయనే ఫిర్యాదులు వస్తున్నాయని, అలాంటి వాటికి ఆస్కారం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. బీఎల్‌వోలు నమోదు చేసిన ప్రతి వివరాన్ని ఈఆర్‌వోలు, సూపర్‌వైజర్లు తప్పనిసరిగా క్రాస్ వెరిఫై చేయాలని, ఏవైనా లోపాలు ఉంటే రెండు రోజుల్లో వాటిని సరిదిద్దాలని ఆదేశించారు. అనంతరం కూడా తప్పిదాలు గుర్తిస్తే సంబంధిత బీఎల్‌వోలు, సూపర్‌వైజర్లపై చర్యలు తీసుకుంటామని సీఈఓ స్పష్టం చేశారు. పట్టణ ప్రాంతాల్లో డిజిటలైజేషన్ ప్రక్రియ ఇంకా పెండింగ్‌లో ఉందని, సూపర్‌వైజర్లు బీఎల్‌వోలతో సమన్వయం చేసుకుని వేగవంతం చేయాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 8 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 100 శాతం డిజిటలైజేషన్ పూర్తికాగా, 80 నియోజకవర్గాల్లో 90 శాతానికి పైగా డిజిటలైజేషన్ పూర్తైనట్లు తెలిపారు. భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ (రేషనలైజేషన్) ప్రక్రియను కూడా సమాంతరంగా పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే ఎస్ఐఆర్ ప్రక్రియకు ప్రభుత్వ సంక్షేమ పథకాలతో ఎలాంటి సంబంధం లేదని ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలని, ఈ విషయంలో జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని ఖండించాలని జిల్లా ఎన్నికల అధికారులకు సూచించారు. అన్ని స్థాయిలలో రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహించి ఎస్ఐఆర్ పురోగతి గురించి వివరించాలని, పోలింగ్ స్టేషన్‌ల వారీగా ముసాయిదా ఓటరు జాబితాను బూత్ లెవల్ ఏజెంట్లకు (బీఎల్ఏలు) అందజేసి వారి సంతకాలు తప్పనిసరిగా తీసుకోవాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ వి.భుజంగరావు, ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, ఆర్డీఓలు రాజేంద్ర కుమార్, విజయలక్ష్మి, రవీందర్, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు బాలరాజు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## బస్టాండ్‌లోకి ప్రైవేటు వాహనాలు నిషేధం

ఉల్లంఘిస్తే వాహనాలు బిసీజ్ ఆర్టీసీ డీఎం ఆర్. రామ్మోహన్



నారాయణపేట జూలై 29:నారాయణపేట కొత్త ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రయాణికుల భద్రత, ట్రాఫిక్ క్రమబద్ధీ కరణ, బస్సుల రాకపోకల కు ఎలాంటి ఆటంకం కలగ కుండా ఉండేందుకు బస్టాం డ్ ఆవరణలోకి ప్రైవేటు వాహనాల ప్రవేశాన్ని పూర్తిగా నిషేధించినట్లు ఆర్టీసీ డీఎం ఆర్. రామ్మోహన్, ఆర్టీవో గౌతమ్, ట్రాఫిక్ ఎస్ఐ కృష్ణ చైతన్య తెలిపారు.బుధవారం ఆర్టీసీ, ట్రాఫిక్ పోలీసు, రవాణా శాఖల సంయుక్త ఆధ్వర్యంలో నారాయణపేట నూతన బస్టాండ్‌లో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. తనిఖీలలో మొత్తం 50 ప్రైవేటు వాహనాలను గుర్తించి చర్యలు తీసుకోగా, నిబంధనలు తీవ్రంగా ఉల్లం ఘించిన 9 వాహనాలను సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అలాగే మిగిలిన 41 వాహనాలకు మోటారు వాహనాల చట్టం ప్రకారం జరిమానాలు విధించి అవగాహన కల్పించడం జరిగింది.ఈ సందర్భంగాఅధికారులు మాట్లాడుతూ బస్టాండ్‌లోకి అనుమతి లేని ప్రైవేటు వాహనాలు ప్రవేశించడం వల్ల బస్సుల రాకపోకలకు అంతరాయం ఏర్పడటంతో పాటు ప్రయాణికుల ప్రాణా లకు ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా విద్యార్థులు, మహిళలు, వృద్ధులు అధిక సంఖ్యలో బస్టాండ్‌ను వినియోగిస్తున్నందున వారి భద్రతను దృష్టిలో ఉంచుకొ ని ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపారు.బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో వాహనాలను ఇష్టానుసారంగా నిలిపివే యడం, బస్టాండ్‌లోకి ప్రైవేటు వాహనాలను తీసుకురావడం, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించ డం వంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబో మన్నారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై వాహ నాలను సీజ్ చేయడంతో పాటు చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రజలు, వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ అధికారులకు సహకరించా లని, బస్టాండ్‌లోకి అనవ సరంగా ప్రైవేటు వాహనాలుతీసుకురాకుండా ప్రత్యామ్నాయ పార్కిం గ్ స్థలాలను వినియోగిం చాలని సూచించారు. ప్రయాణికుల భద్రత, ట్రాఫిక్ సౌలభ్యం కోసం చేపడుతున్న ఈ చర్యలకు ప్రజలు సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

## వైభవంగా గురుపూర్ణిమ వేడుకలు
## నేటి నుంచి ప్రత్యేక భక్తి కార్యక్రమాలు



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్ .నాగార్జున సాగర్ పరిధిలోని హిల్ కాలనీలో శిరిడి సాయి బాబా దేవాలయంలో గురు పౌర్ణమి వేడుకలు బుధవారం అత్యంత వైభవంగా ఆలయ నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు,ఉదయం నుంచే గురుపౌర్ణమి వేడుకలను,పురస్కరించుకుని 29,30 తేదీలలో ఈ ప్రత్యేక భక్తి కార్యక్రమాలను అమ్ముల,సాంబశివరావు,నిర్వహిస్తున్నట్లు తెలిపారు, బుధవారం ఉదయం బాబావారికి కాకడ హారతి నిర్వహించినంతరం,సుప్రభాత మరియు అభిషేక కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో ఘనంగాచేపట్టారు,అనంతరం సామూహిక సాయి సత్యవ్రతములు,సంక్షేమ సాయి సత్యవ్రత పఠనము అలాగే బాబావారి నిత్య ప్రార్ధన పఠనం భక్తుల సమక్షంలో పవిత్రంగా జరిగాయి.అనంతరం అన్న ప్రసాదవితరణ కార్యక్రమం నిర్వహించారు.మధ్యాహ్నం సాయిబాబా ఊరేగింపు కార్యక్రమం అత్యంత శోభాయమానంగా ప్రారంభమైంది.ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న శ్రీ షిర్డీ సాయిబాబా మందిర ప్రాంగణంలో జరుగుతున్న ఈ వేడుకల్లో చుట్టుపక్కల ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వీరనారుల సంక్షేమానికి
## వీర రత్న ఫౌండేషన్ సేవలు అభినందనీయం

సైనిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళా సాధికారత ఒరియంటేషన్ సదస్సు



లోకల్ గైడ్, రంగారెడ్డి బ్యూరో, జూలై 29:దేశ రక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన భారత సాయుధ దళాలు ( ఆర్మ్డ్ ఫోర్స్), కేంద్ర సాయుధ పోలీసు బలగాలు (సీఏపీఎఫ్) అమర వీర జవాన్ల కుటుంబాల సంక్షేమం, ముఖ్యంగా వీరనారులు మరియు వారి పిల్లల సామాజిక, ఆర్థిక సాధికారత లక్ష్యంగా పనిచేస్తున్న వీర రత్న ఫౌండేషన్ (వి ఆర్ ఎఫ్) ఆధ్వర్యంలో మహిళా సాధికారత ఒరియంటేషన్ సదస్సు బుధవారం హైదరాబాద్‌లోని సోమాజిగూడ సైనిక్ ఆరామ్ ఘర్‌లో ఘనంగా నిర్వహించారు.తెలంగాణ రాష్ట్ర సైనిక సంక్షేమ శాఖ సహకారంతో జరిగిన ఈ కార్యక్రమానికి రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి వీరనారులు, వారి కుటుంబ సభ్యులు హాజరయ్యారు. సుమారు 30 మంది లబ్ధిదారులు పాల్గొని వీర రత్న ఫౌండేషన్ అందిస్తున్న సంక్షేమ పథకాలు, సేవలు, భవిష్యత్ కార్యాచరణ, ప్రభుత్వ పథకాల వినియోగం, ఆర్థిక స్వావలంబన, నైపుణ్యాభివృద్ధి అవకాశాలు తదితర అంశాలపై సమగ్ర అవగాహన పొందారు.వీర రత్న ఫౌండేషన్ ప్రతినిధి శ్రీమతి దీప్తి శర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఒరియంటేషన్ కార్యక్రమంలో సంస్థ లక్ష్యాలు, విలువలు, అమలు చేస్తున్న సేవా కార్యక్రమాలు, వీరనారులు వాటిని సులభంగా పొందే విధానాన్ని వివరించారు. వీరనారులు స్వయం ఉపాధి, విద్య, ఆరోగ్యం, ఉపాధి అవకాశాల విషయంలో మరింత ముందుకు సాగేందుకు అవసరమైన మార్గదర్శకత్వాన్ని అందించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బ్రిగేడియర్ ఎన్.ఆర్. బాబు, డైరెక్టర్, తెలంగాణ రాష్ట్ర సైనిక సంక్షేమ శాఖ మాట్లాడుతూ దేశం కోసం సర్వస్వం అర్పించిన అమర వీర జవాన్ల కుటుంబాలకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. వీరనారుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తూ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్న వీర రత్న ఫౌండేషన్ సేవలను ఆయన అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలు వీరనారులు, వారి కుటుంబాలకు ఎంతో ఉపయోగకరంగా నిలుస్తాయని పేర్కొన్నారు.అలాగే, సైనిక సంక్షేమ శాఖ ఎల్లప్పుడూ వీరనారులు, మాజీ సైనికులు, వారి కుటుంబాల సంక్షేమానికి కట్టుబడి ఉంటుందని, అవసరమైన అన్ని విధాల సహకారం అందిస్తుందని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో శ్రీనేష్ కుమార్ నోరి, ప్రాంతీయ సైనిక సంక్షేమ అధికారి, సైనిక సంక్షేమ శాఖ అధికారులు, వీర రత్న ఫౌండేషన్ ప్రతినిధులు, వీరనారులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో కార్యాలయం ముందు రోడ్డు దుస్థితి.

- వివిధ సమస్యల నిమిత్తం నిత్యం పదుల సంఖ్యలో ప్రజల రాకపోకలు.
- చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న మండల అధికారులు.
- ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లే రోడ్డు దుస్థితిపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్న స్థానికులు.
- రోడ్డు సమస్యను పరిష్కరించాలని వాహనదారులు, స్థానికుల డిమాండ్.



లోకల్ గైడ్/తాండూర్: వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండల ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లే రోడ్డు అద్వానంగా తయారయింది.గత వారం రోజుల నుంచి అడపదడపా కురుస్తున్న వర్షాలకు, ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లే రోడ్డు పూర్తిగా గుంతల మయంగా తయారై రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తుంది. నిత్యం వివిధ సమస్యలతో కార్యాలయాలకు వచ్చే మండల ప్రజలు కార్యాలయాలకు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అంతేకాకుండా ఇదే మార్గం గుండా వందల సంఖ్యలో రైతులు, వాహనదారులు, పాదచారులు రాకపోకలు సాగిస్తుంటారు. అదేవిధంగా అధికారులు సైతం ఈ మార్గం గుండానే వెళ్తుంటారు. సమస్య కళ్ళముందే ఉన్న చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న అధికారుల తీరుపై స్థానికులు, అటుపక్క వెళ్లే వాహనదారులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే రోడ్డుపై ఏర్పడిన గుంతలను పూడ్చి సమస్యను పరిష్కరించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## భక్తిశ్రద్ధలతో మాణిక్యేశ్వరి మాత పుట్టినరోజు వేడుకలు.

నల్లగొండ. గంధంవారిగూడెంలోని ఆశ్రమంలో ఓంకార స్వరూపిణి శ్రీశ్రీశ్రీ జగద్గురు బాలయోగిని మాణిక్యేశ్వరి మాత జన్మదిన వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించగా, నల్లగొండ రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ (ఆర్డీవో) అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆశ్రమ ప్రధాన కార్యదర్శి దేశ గంగాధర్ స్వామి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాతగారి దివ్య పాదుకలకు ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. ఈ వేడుకల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. దత్తాత్రేయ స్వరూపిణిగా భక్తులు ఆరాధించే శ్రీశ్రీశ్రీ జగద్గురు బాలయోగిని మాణిక్యేశ్వరి మాత జీవితం, తపస్సు, ఆధ్యాత్మిక సేవలు భక్తులకు ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని ఆశ్రమ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమలాకర్ రావు, జగ్జీవన్ రెడ్డి, నాగిరెడ్డి, విశాల్, వెంకట్ రాములు, రాజు, విద్యాసాగర్, కంది సూర్యనారాయణ, గోవర్ధన్, చింత ముత్యాలరావు తదితరులు పాల్గొన్నారు. ఆశ్రమ కమిటీ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో హాజరై పూజా కార్యక్రమాలను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా దేశ గంగాధర్ స్వామి మాట్లాడుతూ, మాణిక్యేశ్వరి మాత దివ్య ఆశీస్సులు అందరిపై ఉండాలని, భక్తులకు ఆధ్యాత్మిక మార్గంలో శాంతి, సద్బుద్ధి కలగాలని ఆకాంక్షించారు.

# ప్రశ్నించే గొంతులపై నిర్బంధమా?

విద్యార్థి సంఘాల నాయకులపై బనాయించిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలి



నిజామాబాదు జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), జూలై 29: జిల్లాలోని విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో బుధవారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో ఎన్ ఎస్ యూ ఐ, ఎస్ ఎఫ్ ఐ, ఎ ఐ ఎస్ ఎఫ్, పి డి ఎస్ యూ, ఎ ఐ పి ఎస్ యూ,ఎ ఐ ఎస్ బి విద్యార్థి సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. విద్యార్థి సంఘాల బంద్ పిలుపులో పాల్గొన్న నాయకులపై నమోదు చేసిన అక్రమ కేసులను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని వక్తలు మాట్లాడుతూ డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తున్న చర్యలను నిలిపివేయాలని ఏకగ్రీవంగా డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాసంఘాల ప్రతినిధులు, విద్యార్థి సంఘాలు, యువజన, కార్మిక, దళిత, మహిళా, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, మేధావులు, ప్రజాస్వామ్యవాదులు పాల్గొని తమ అభిప్రాయాలను వెల్లడించారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతులను కేసులతో అణచివేయడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకర సంకేతమని, విద్యార్థి ఉద్యమాల పట్ల పోలీసులు వ్యవహరిస్తున్న తీరు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని తీవ్రంగా ఖండించారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశం ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రఘురాం అధ్యక్షత వయించగా, ఈ సందర్భంగాసిపిఐ జిల్లా కార్యదర్శి సుధాకర్, సిపిఎం జిల్లా కార్యదర్శి రమేష్ బాబు, సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజా పంథా) జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ, న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు వేల్పూర్ భూమన్న లు మాట్లాడుతూ, నీట్ పరీక్షలో జరిగిన అవకతవకలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని దేశవ్యాప్తంగా విద్యార్థి సంఘాలు ఇచ్చిన బంద్ పిలుపులో భాగంగా నిజామాబాద్ జిల్లాలో శాంతియుతంగా బంద్ నిర్వహించామని తెలిపారు. ఈ సందర్భంగా నగరంలోని రేయాన్స్ హోటల్ మేనేజ్‌మెంట్ కళాశాల వద్ద జరిగిన స్వల్ప ఘటనను సాకుగా చూపి విద్యార్థి సంఘాల నాయకుల పై తప్పుడు కేసులు నమోదు చేయడం దుర్మార్గమని అన్నారు.విద్యార్థి నాయకులు యాజమాన్యం వ్యవహరించిన తీరుపై పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ, ఆ ఫిర్యాదును పక్కనపెట్టి యాజమాన్యం ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా మాత్రమే కేసులు నమోదు చేయడం పోలీసుల ఏకపక్ష వైఖరికి నిదర్శనమని విమర్శించారు. ప్రజాస్వామ్య దేశంలో ప్రశ్నించే గొంతులను కేసులతో భయపెట్టే ప్రయత్నాలు రాజ్యాంగం కల్పించిన భావ ప్రకటనా స్వేచ్ఛను హరించే చర్యలని పేర్కొన్నారు.దేశవ్యాప్తంగా నీట్ ఉద్యమాల్లో పాల్గొన్న విద్యార్థులపై నమోదైన కేసులను ఎత్తివేయాలనే నిర్ణయాలు తీసుకుంటున్న సమయంలో, నిజామాబాద్ జిల్లాలో మాత్రం విద్యార్థి నాయకులపై అక్రమ కేసులు నమోదు చేయడం ఆందోళనకరమన్నారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం, ఉద్యమాలను అణచివేయడానికి పోలీసు యంత్రాంగాన్ని ఉపయోగించడం తగదని అన్నారు.పీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డి, షబ్బీర్ అలీ, జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులు వెంటనే జోక్యం చేసుకుని విద్యార్థి సంఘాల నాయకులపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసేలా రాష్ట్ర ప్రభుత్వం, పోలీసు శాఖపై ఒత్తిడి తీసుకురావాలని సమావేశం విజ్ఞప్తి చేసింది.అలాగే పోలీస్ కమిషనర్ నిష్పాక్షికంగా వ్యవహరించి కక్షపూరిత ధోరణిని విడనాడి, విద్యార్థి నాయకులపై నమోదు చేసిన అక్రమ కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు.ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలు, విద్యారంగంలో ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీ, విద్యా వ్యాపారీకరణకు వ్యతిరేకంగా పోరాడుతున్న విద్యార్థి ఉద్యమాలను కేసులతో అణచివేయాలని చూస్తే ప్రజాస్వామ్య శక్తులు మౌనంగా ఉండబోవని హెచ్చరించారు. అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయకపోతే అఖిలపక్షాలు, విద్యార్థి సంఘాలు, ప్రజాసంఘాలు, ఉపాధ్యాయ, కార్మిక, దళిత, మహిళా సంఘాల ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా విస్తృత ఆందోళనలు చేపడతామని స్పష్టం చేశారు.ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో డిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శాంతన్, రిటైర్డ్ పెన్షన్ అసోసియేషన్ రామ్మోహన్ రావు, జమాతే ఇస్లామిక్ హుస్సేన్, మహిళా సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అరుణ, సంధ్యారాణి, సిఐటియు జిల్లా నాయకులు నాగేశ్వరరావు, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి సిర్పలింగం, ఎస్.జి. పద్మారావు, ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేణు రాజు, బివిఎం రాష్ట్ర అధ్యక్షులు బట్టు శ్రీధర్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షురాలు దీపిక, రాజు, పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు కర్క గణేష్,గౌతం కుమార్, జిల్లా సహాయ కార్యదర్శి ప్రిన్స్ ఏఐఎస్ఎఫ్ నాయకులు కిషోర్, నిరాజ్, గణేష్, సాయి పవన్, రైతు సంఘం దేవేందర్ సింగ్, యువజన సంఘం జిల్లా అధ్యక్ష ఉపాధ్యక్షులు సత్యం, సాయిబాబా, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి రంజిత్, ఎన్ సాబ్ జిల్లా కార్యదర్శి అలీ, ఇప్టు జిల్లా అధ్యక్షులు భూమన్న, ఆర్వైఎఫ్ సూర్య పాల్, బిఎస్ఎన్ఎల్ ఈవీఎల్ నారాయణ, డిహెచ్పిఎస్ రాజన్న, బిఎస్ఎన్ఎల్ శ్రీనివాస్, జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకులు నర్సింలు, అమూల్య లతోపాటు విద్యార్థి, యువజన,మహిళ, ఉపాధ్యాయ, కార్మిక, కర్షక, మేధావి వర్గం నాయకులు పాల్గొన్నారు.

# నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలో భారీ వర్షాలు...
# ఎల్లో, ఆరెంజ్ అలర్ట్ ప్రకటించిన వాతావరణ శాఖ



నిజామాబాదు జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), జూలై 29: తెలంగాణలో నైరుతి రుతుపవనాలు చురుగ్గా ఉండడంతో ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. భారత వాతావరణ శాఖ హైదరాబాద్ కేంద్రం బుధవారం విడుదల చేసిన ప్రకటన ప్రకారం గత 24 గంటల్లో కామారెడ్డితో పాటు నిజామాబాద్ జిల్లాలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం నమోదైంది.చత్తీస్‌గఢ్, ఒడిశా సరిహద్దులో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం పశ్చిమంగా కదులుతుండడంతో రాగల 48 గంటల పాటు వర్షాలు కొనసాగనున్నాయి. బుధవారం కామారెడ్డి జిల్లాలో ఎల్లో అలర్ట్, నిజామాబాద్ జిల్లాలో ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. ఈ రెండు జిల్లాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతి భారీ వర్షం కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. గురువారం కామారెడ్డి, నిజామాబాద్ రెండు జిల్లాల్లోనూ ఆరెంజ్ అలర్ట్ కొనసాగనుంది. శుక్రవారం నుంచి వర్షాల తీవ్రత కొంత తగ్గినా రాష్ట్రవ్యాప్తంగా ఈదురు గాలులు 30 నుంచి 40 కి.మీ వేగంతో వీచే అవకాశం ఉంది. రైతులు పొలాల్లోకి వెళ్లే ముందు వాతావరణ సూచనలను పరిగణనలోకి తీసుకోవాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.రాబోయే రోజుల్లో భారీ వర్షాలు, ఈదురుగాలులు, మెరుపులు సంభవించే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆయా జిల్లాల కలెక్టర్లు సూచించారు. ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణే అత్యంత ప్రాధాన్యమని పేర్కొంటూ, ప్రతి ఒక్కరూ అధికార యంత్రాంగం జారీ చేసే సూచనలను తప్పనిసరిగా పాటించాలని కోరారు. వర్షాల సమయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ నదులు, వాగులు, చెరువులు, కాలువలు వంటి నీటి ప్రవాహ ప్రాంతాల్లోకి వెళ్లవద్దని, వరద నీటిని దాటే ప్రయత్నం చేయడం ప్రమాదకరమని హెచ్చరించారు. వర్షాల సమయంలో చెట్ల కింద, విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు, తెగిపోయిన విద్యుత్ తీగల సమీపంలో ఉండరాదని, మెరుపులు పడే అవకాశం ఉన్న సమయంలో బహిరంగ ప్రదేశాల్లో గుంపులుగా నిలబడకుండా సురక్షిత భవనాల్లో ఆశ్రయం పొందాలని సూచించారు. అత్యవసరం అయితే తప్ప బయటకు వెళ్లవద్దని, రహదారులు జారుడు స్వభావం కలిగి ఉండే అవకాశం ఉన్నందున ప్రయాణాల్లో అప్రమత్తంగా వ్యవహరించాలని తెలిపారు.కలుషితమైన ఆహారం, తాగునీటిని ఉపయోగించకుండా ఆరోగ్య పరిరక్షణ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. జిల్లాల యంత్రాంగం పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉందని తెలిపారు. జిల్లాల్లో అత్యవసర నియంత్రణ కేంద్రాన్ని 24 గంటలు పనిచేసేలా ఏర్పాటు చేసినట్లు, అవసరమైన సహాయక చర్యలకు అన్ని శాఖలను సిద్ధంగా ఉంచినట్లు వెల్లడించారు. వరదలు, భారీ వర్షాల వల్ల ఎలాంటి అత్యవసర పరిస్థితులు ఏర్పడినా వెంటనే స్పందించేందుకు ఎస్‌డీఆర్‌ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచామని పేర్కొన్నారు. ప్రజలు భయాందోళనలకు గురికాకుండా అధికారుల సూచనలను పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.ఆర్అండ్‌బీ శాఖ అధికారులు రహదారుల పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని, పోలీసు శాఖ ట్రాఫిక్ నియంత్రణతో పాటు ప్రజల భద్రతకు చర్యలు చేపట్టాలన్నారు. పంచాయతీరాజ్ అధికారులు గ్రామస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. గొర్రెల కాపరులు, పశుపోషకులు తమ పశువులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. అత్యవసర పరిస్థితులు తలెత్తిన వెంటనే గ్రామ, మండల అధికారులకు లేదా జిల్లా నియంత్రణ కేంద్రానికి సమాచారం అందించాలని కలెక్టర్లు కోరారు. అత్యవసర సమయంలో జిల్లా నియంత్రణ కేంద్రం 8468220069, పోలీస్ కంట్రోల్ రూమ్ 100, అగ్నిమాపక శాఖ 101 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

## ఫీజు రియంబర్స్మెంట్ పాత పద్ధతిలోవిడుదల చేయాలి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్.బీసీ సంక్షేమ సంఘం నల్గొండ జిల్లా కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షుడు దుడుకు లక్ష్మీనారాయణ అధ్యక్షతనజరిగిన సమావేశంలోబీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మిర్యాల యాదగిరి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నీల వెంకటేష్, బీసీ సంక్షేమ సంఘం మాట్లాడుతూ ఫీజు రిబర్స్మెంట్ పాత పద్ధతిలో విడుదల చేయాలని పెండింగ్లో ఉన్న 8 వేల కోట్లు రూపాయలు వెంటనే విడుదల చేయాలని లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా 14 లక్షల మంది విద్యార్థులు రాష్ట్రాన్ని అగ్నిగుండం చేస్తారని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు రెవెన్యూ రికవరీ యాక్ట్ అనేది ఒక రౌడీలకు గుండాలకు పెట్టేటువంటి యాక్ట్ విద్యార్థులకు పెట్టడం చాలా దౌర్భాగ్యమైనటువంటి పరిస్థితి ఫీజులు సకాలంలో కాలేజీ యజమాన్యాలకు చెల్లించడం వల్ల విద్యార్థులు ఎడ్యుకేషన్ కంప్లీట్ అయిన తర్వాత సర్టిఫికెట్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పై చదువులకు వెళ్ళగలరు అదేవిధంగా డిగ్రీబ పేజీ ఇంజనీరింగ్ విద్యార్థులు తల్లిదండ్రులు డబ్బులు కట్టలేక రియంబర్స్మెంట్ మీద డిపెండ్ అయి విద్యార్థుల చదువు నేర్పిస్తున్నారు అలాంటిది విద్యార్థుల అకౌంట్లో వేసినట్లయితే యాజమాన్యం విద్యార్థులని లేటు ప్రభుత్వం లేటుగా స్కాలర్షిప్ చేసిన సంబంధం లేదని మొట్టమొదటి ఘటించుకుని చేయడం జరుగుతుంది విద్యార్థులు తల్లిదండ్రులకు చదిపేడానికి చాలా ఇబ్బంది దీన్ని కాలర్ షిప్ ని ఎత్తివేసే ప్లాన్ గా కుట్ర జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిద్దు యాదవ్ జాతీయ బీసీ సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులు రాష్ట్ర కార్యదర్శి అంజి గౌడ్ బీస్ సంక్షేమ సంఘం జిల్లా కోశాధికారి జేరిపోతుల రమేష్ గౌడ్ పట్టణ అధ్యక్షులు పుట్టా ఎంకన్న తదితరులు పాల్గొన్నారు

## మాతృ శ్రీ లలితా పరమేశ్వరి ఆశ్రమమ్ నందు 17వ గురుపౌర్ణమి (వ్యాసపూర్ణిమ) మహోత్సవం వేడుకలు

గురు పౌర్ణమి సందర్భంగా మహా అన్నదానం , పూర్ణ హారతి ,



ఖమ్మం, జూలై 29: లోకల్ గైడ్:ఖమ్మం బల్లేపల్లి జయనగర్ కాలనీ మాతృ శ్రీ లలితా పరమేశ్వరి ఆశ్రమమ్ నందు 17వ గురుపౌర్ణమి (వ్యాసపూర్ణిమ) మహోత్సవం వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు . స్వామివారికి పంచామృత అభిషేకం , పుణ్యాహవచనం , సాయి దత్తాత్రేయ హోమం , మధ్యాహ్నం హారతి , అనంతరం అన్నదానం కార్యక్రమం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఖమ్మం అర్బన్ మండలం ఎక్స్ ఎంపీపీ బండి సత్యం , 2వ డివిజన్ మాజీ కార్పొరేటర్ మాలీదు వెంకటేశ్వర్లు , బిఆర్ఎస్ నాయకులు కొనకంచి వరప్రసాద్ , యువజన కాంగ్రెస్ నాయకులు మాలీదు మహేష్ , టైనీ స్టార్ స్కూల్ ప్రిన్సిపాల్ భాస్కరరావు , గ్రామ పెద్ద గుర్రం రవీందర్ , ఆకుల వెంకటేశ్వర్లు , బాలాజీ రిటైర్డ్ ఆర్టీసీ , ప్రముఖ వ్యాపారస్తులు మర్ల మధుసూదన్ రెడ్డి దంపతులు మరియు బల్లేపల్లి ప్రజలు , బల్లేపల్లి భజన బృందం తదితరులు పాల్గొన్నారు .

## నాందేడ్ గురుద్వార్ ను
## దర్శించుకున్న సిద్దాపూర్ సర్పంచ్ బాసు నాయక్

జీవో నెంబర్ 641 రద్దు కావాలని మొక్కుకున్న సర్పంచ్



( లోకల్ గైడ్ షాద్ నగర్ ) రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండల పరిధిలోని సిద్ధాపూర్ గ్రామానికి చెందిన డంపింగ్ యార్డ్ సంబంధించిన జీవో నెంబర్-641 రద్దు కావాలని నాందేడ్ గురుద్వార్ దేవాలయాని దర్శించుకున్న సిద్దాపూర్ సర్పంచ్ బాసు నాయక్, కొడిచర్ల తాండ కాంగ్రెస్ యువ నాయకుడు జైపాల్ నాయక్, మరియు గ్రామ అధ్యక్షుడు రాము నాయక్, భాస్కర్ నాయక్, అనిల్ నాయక్ తదితరులు

## మీ రేషన్ కార్డును మీ ఆధార్ కార్డుతో అనుసంధానం చేసుకోవాలి

ఈ కే వై సి... అనర్హుల ఏరివేతకు తో పాటు కచ్చితమైన లబ్ధిదారుల గుర్తింపు.. 31 జూలై 2026 నిర్ణీత చివరి గడువు....




లోకల్ గైడ్ న్యూస్ 29 కొందుర్గ్.. అనర్హులను ఏరివేయడం..,ప్రభుత్వ ఉద్యేశ్యం ప్రకారం పారదర్శకత పెంచడం మరియు నిజమైన లబ్ధిదారులకు సబ్సిడీలు అందేలా చూడటం ప్రభుత్వ ప్రధాన ఉద్దేశ్యం.ప్రభుత్వ ప్రధాన తొలగింపు: మరణించిన వారు, శాశ్వతంగా వలస వెళ్లిన వారు లేదా నకిలీ పేర్లతో ఉన్న కార్డులను గుర్తించి తొలగించడం.పారదర్శకత: రేషన్ సరుకులు మరియు ప్రభుత్వ సబ్సిడీలు ఎలాంటి అవినీతికి తావులేకుండా కేవలం నిజమైన పేదలకు మాత్రమే అందేలా చేయడం.ఖచ్చితమైన డేటా: ఆధార్‌తో అనుసంధానం చేయడం ద్వారా లబ్ధిదారుల వివరాలను ఎప్పటికప్పుడు సరికొత్తగా ఉంచడం. వంటి ప్రభుత్వ లక్ష్యాల మేరకు ఈ కే వై సి తప్పని సరి చేసింది ..తెలంగాణలో రేషన్ కార్డు లబ్ధిదారులు తప్పనిసరిగా జూలై 31, 2026 లోపు తమ సమీపంలోని రేషన్ దుకాణంలోకి వెళ్లి వారి వ్యక్తిగత బయోమెట్రిక్ ద్వారా ఈ-కేవైసీ పూర్తి చేసుకోవాలి జిల్లా పౌర సరఫరా శాఖ ఉన్నతాధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. కార్డులో పేరున్న ప్రతి ఒక్కరూ వ్యక్తిగతంగా వెళ్లాలి.ఈ-కేవైసీ ప్రక్రియ వివరాలు గడువు తేదీ: జూలై 31, 2026 చేయవలమనని లబ్ది దారులు మీ సమీప రేషన్ దుకాణంలో మీ రేషన్ కార్డు ను మరియు మీఆధార్ కార్డులను తీసుకుని మీ ప్రాంతంలోని ఫెయిర్ ప్రైస్ షాప్ (రేషన్ డీలర్) వద్దకు వెళ్లాలి. అక్కడ డీలర్ వద్ద ఉన్న ఈ పాస్ మెషిన్ ద్వారా మీ వేలిముద్ర అనగా మీ బయోమెట్రిక్ ఇచ్చి వ-ఖ్జ పూర్తి చేస్తారు ఈ ప్రక్రియ పూర్తిగా ఉచితం .ఫీజు: ఇది పూర్తిగా ఉచితం...

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499\\\